ప్రభాతనవ

SINGIDI
తెలుగు దినపత్రిక

సింగిడి

ప్రతి రంగూ ఓ నిజం

singidinews.com

సోమవారం 28 సెప్టెంబర్ 2026 | సంపుటి: 1 | సంచిక: 102 | పేజీలు 12 | వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

నేటి నుంచి
బ్యాంకులు బంద్

సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు దేశవ్యాప్తంగా బ్యాంకుల సమ్మె

5 రోజుల పని వారం, పెన్షన్ తదితర డిమాండ్లతో సమ్మెకు పిలుపు

ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో నిలిచిపోనున్న నగదు, చెక్ సేవలు



2



2

యూపీలో వర్ష బీభత్సం

మూడు రోజుల్లో 56 మంది మృతి

డిజిటల్ అరెస్టులపై
సీబీఐ ఉక్కుపాదం



10 రాష్ట్రాల్లో సోదాలు.. ఇద్దరు అరెస్ట్

దేశంలో తీవ్ర కలకలం రేపుతున్న డిజిటల్ అరెస్ట్ సైబర్ నేరాలపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉక్కుపాదం మోపుతోంది. ఆపరేషన్ చక్ర-VI లో భాగంగా గుజరాత్‌కు చెందిన రూ.11.42 కోట్ల భారీ డిజిటల్ అరెస్ట్ కేసులో ఇద్దరు కీలక నిందితులను అరెస్ట్ చేసింది.

- న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27 (సింగిడి)

శాంతి ప్రతిపాదనను తిరస్కరించిన ట్రంప్

అమెరికాకు తీవ్ర నష్టం తప్పదంటూ ఇరాన్ ఆర్మీ వార్నింగ్



హార్మూజ్ జలసంధిని తెరవడానికి ఇచ్చిన 7 రోజుల ప్రతిపాదనను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తిరస్కరించారు. ట్రంప్ నిర్ణయంపై తీవ్రంగా స్పందించిన ఇరాన్ ఆర్మీ.. అమెరికాకు ఊహించని నష్టం కలిగించేందుకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించింది. ఖతార్, పాకిస్తాన్ రాయబారాల ద్వారా అమెరికా నుంచి అధికారిక సమాధానం కోసం ఇంకా ఎదురు చూస్తున్నామని ఇరాన్ విదేశాంగ మంత్రి స్పష్టం చేశారు.

- న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27 (సింగిడి)

భారత రైల్వే చరిత్రలో నూతన అధ్యాయం

దేశంలో తొలిసారిగా ఎల్ఎన్‌జీ రైలు పరుగులు

2

సబర్మతిలో ప్రారంభించిన కేంద్ర మంత్రి అమిత్ షా

డీజిల్ వాడకాన్ని 40 శాతం వరకు తగ్గించే టెక్నాలజీ

భారీగా ఆదా కానున్న ఇంధన ఖర్చు, తగ్గనున్న కాలుష్యం

రూ.1542 కోట్లకు పైగా రైల్వే ప్రాజెక్టులకు శ్రీకారం





జనగణనలో ప్రతి పౌరుడు
భాగస్వామి కావాలి

138వ మన్ కీ బాత్ కార్యక్రమంలో మోదీ

ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతాం

2016 సర్జికల్ స్ట్రైక్స్‌ను ప్రస్తావించిన ప్రధాని మోదీ-

భారత్ జీరో టాలరెన్స్ విధానాన్ని పాటిస్తోందని వెల్లడి

దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణన ప్రక్రియను కూడా ప్రధాని మోదీ ప్రస్తావించారు. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మొదటి దశ ప్రక్రియ దాదాపు పూర్తయిందని తెలిపారు. 32 కోట్లకు పైగా కుటుంబాల సమాచారం నమోదు చేసినట్లు పేర్కొన్నారు. జనగణన కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి జాతీయ బాధ్యత అని ప్రధాన మంత్రి మోదీ అన్నారు. ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపుతామని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఉగ్రవాదం విషయంలో భారత్ జీరో టాలరెన్స్ విధానాన్ని పాటిస్తోందని తెలిపారు. ఉగ్రవాదానికి బలమైన, నిర్ణయాత్మక ప్రతిస్పందన ఉంటుందనే విషయాన్ని భారత్ స్పష్టం చేసిందని తెలిపారు. 2016 పాకిస్థాన్‌లో ఉగ్రశిబిరాలపై భారత సైన్యం జరిపిన సర్జికల్ స్ట్రైక్స్ అందుకు నిదర్శనమని అని అన్నారు.

2

- న్యూఢిల్లీ, (సింగిడి)

గతి తప్పిన రాజకీయాలు..
అదుపు తప్పుతున్న మాటలు

గత, ప్రస్తుత పాలకుల గారడీలు | **మౌనంగా గమనిస్తున్న ప్రజలు**

కర్రు కాల్చి వాత పెట్టే దిశగా యువతరం.... సోషల్ మీడియాలో స్ట్రాంగ్ కౌంటర్లు

గత, ప్రస్తుత పాలకుల పిచ్చి చేష్టలు యువతరం గమనిస్తున్నది. ముఖ్యంగా చరిత్రను మలుపు తిప్పగల న్యూట్రల్ పీపుల్ ఈసారి తీవ్రంగా ఆలోచించే అవకాశ మున్నది.జెన్ జీ యుగంలో కూడా తల తోక లేని మాటలతో ప్రభుత్వ, ప్రతిపక్ష పార్టీల నాయకులు చేస్తున్న రాజకీయాలు అందరూ గమనిస్తున్నారు. సమయం వచ్చినప్పుడు కర్రు కాల్చి వాత పెట్టి దిమ్మతిరిగేలా చేయగలరని వాదన వినిపిస్తున్నది.అధికార మత్తుతో ఉన్న నాయకులు రాజకీయ పోకడలతో తెలంగాణ ప్రజానీకం అలసిపోతున్నది. ప్రజల బతుకులలో మాత్రం అంతులేని నిరీక్షణ మిగులుతున్నది. ఈ నిస్సహాయక స్థితి ఎటు దారితీస్తుందో...?

(స్టేట్ బ్యూరో - సింగిడి)



అందరిదీ ఒక దారి.. ఉలిపిక ట్టెది మరో దారి అంటారు.. తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు పరిస్థితి కూడా అలానే కనిపిస్తోంది. ఒకవైపు.. పాలనా పగ్గాలు నిలబెట్టుకోవాలన్న కాంగ్రెస్ లెక్కలు.. మరోవైపు.. తిరిగి అధికారంలోకి రావాలన్న బీఆర్ఎస్ వ్యూహాలు.. ఇంకోవైపు.. కొత్త రాజకీయ ప్రయోగాలు.. ఎవరి దారి వారిదే. కానీ.. ఈ రాజకీయ చదరంగంలో సామాన్యుడి సమస్యలు మాత్రం ఎక్కడో వెనక్కి వెళ్లిపోతున్నాయన్న ఆవేదన. అధికారం కోసం ఎత్తులు.. పైఎత్తులతో సాగుతున్న పోరుతో.. తెలంగాణ ప్రజానీకం నిస్సహాయత లో మునిగిందా అన్న చర్చ మొదలైంది.

...మిగతా 2లో



మేడారం మినీ జాతర
తేదీలు ఖరారు

మేడారం సమ్మక్క-సారలమ్మ మినీ జాతర 2027 తేదీలు ఖరారు అయ్యాయి. ఫిబ్రవరి 17 నుంచి 20 వరకు 4 రోజుల పాటు మినీ జాతర నిర్వహించనున్నట్లు పూజారులు షెడ్యూల్ విడుదల చేశారు. ఫిబ్రవరి 17న సారలమ్మను గద్దెపైకి తీసుకురావడం, 18న సమ్మక్కను గద్దెపైకి తీసుకురావడం, 19న భక్తులు దర్శనాలు, మొక్కులు.. 20న జాతర ముగుస్తుంది. మహాజాతర లేని ఏడాదిలో జరిగే ఈ మినీ జాతరకు భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో అధికారులు దానికి సంబంధించిన ఏర్పాట్లు చేయనున్నారు.

మేడారం, సెప్టెంబర్ 27 (సింగిడి)

2

టూరిజం పెట్టుబడులకు
కొత్త పాలసీ

ప్రపంచ టూరిజం డెస్టినేషన్‌గా తెలంగాణ.. సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన



వరల్డ్ టూరిజం డే సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. తెలంగాణలోని చారిత్రక కట్టడాలు, దేవాలయాలు, కోటలు, జలపాతాలు, అడవులు, వన్యప్రాణి ప్రాంతాలు, జానపద కళలు, పండుగలను ప్రపంచ పర్యాటక పటంలో మరింతగా పరిచయం చేయాలని తమ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పారు. రామప్ప, వరంగల్, యాదాద్రి, భద్రాద్రి, అలంపూర్, మేడారం, హైదరాబాద్ హెరిటేజ్ ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. టూరిజం పాలసీ 2025-30 ద్వారా పెట్టుబడులను ఆకర్షిస్తూ ఎకో, టెంపుల్, మెడికల్, హెరిటేజ్, అడ్వెంచర్ టూరిజాన్ని ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు.

2

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (సింగిడి)

8 వేల ఎకరాల భూమిపై
అసత్య ఆరోపణలు

శ్వేతపత్రం విడుదలకు కేటీఆర్ డిమాండ్

తరువాతే సిరిసిల్లలో అడుగు పెట్టాలని సీఎంకు లేఖ



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దాదాపు మూడేళ్ల తర్వాత తొలిసారిగా సిరిసిల్ల నియోజకవర్గానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నలతో స్వాగతం పలికారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 27 (సింగిడి)

భద్రాచలం వద్ద
గోదావరి ఉద్ధృతి

పరీవాహక ప్రాంతాలకు హెచ్చరిక

భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి ప్రవాహం

8-9 లక్షల క్యూసెక్కులకు చేరనున్న వరద

ప్రభావిత జిల్లాల్లో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు మోహరింపు

2

ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు, కాజ్‌వేలు దాటవద్దని హెచ్చరిక

భద్రాచలం వద్ద గోదావరి నది ఉగ్రరూపం దాల్చుతోంది. ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వస్తున్న వరద ప్రవాహంతో నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద వరద ఉద్ధృతి 8 నుంచి 9 లక్షల క్యూసెక్కులకు చేరే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది.

- భద్రాచలం, సెప్టెంబర్ 27 (సింగిడి)



అక్టోబరు 12 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

అధికమాసం కారణంగా ఈ ఏడాది రెండోసారి బ్రహ్మోత్సవాల నిర్వహణ

అక్టోబరు 16న గరుడ వాహనం, 19న స్వర్ణరథం, 20న చక్రస్నానం

ధ్వజారోహణం, ధ్వజావరోహణం లేకుండా జరగనున్న ఉత్సవాలు

వాహన సేవల పూర్తి షెడ్యూల్ విడుదల చేసిన టీటీడీ

2

కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల క్షేత్రంలో నవరాత్రి బ్రహ్మోత్సవాలకు ముహూర్తం ఖరారైంది. అక్టోబరు 12 నుంచి 20వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు ఈ ఉత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు విడుదల చేశారు. ఇటీవలే టీటీడీ శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు దసరా బ్రహ్మోత్సవాలకు సన్నద్ధమవుతోంది.

తిరుమల, సెప్టెంబర్ 27 (సింగిడి)

దశాబ్దాలుగా పరిష్కారం కాని
భూ వివాదాలపై ప్రత్యేక దృష్టి

యూఎల్ సీ పెండింగ్ దరఖాస్తులకు మోక్షం

22A భూముల సమస్యల పరిష్కారానికి చర్యలు

దశాబ్దాల భూ సమస్యలపై సర్కారు ఫోకస్..

తెలంగాణలో 22ఏ భూములపై హై లెవల్ కమిటీ

2



రాష్ట్రంలో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న భూ సమస్యల పరిష్కారంపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. అర్బన్ ల్యాండ్ సీలింగ్ కింద పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న దరఖాస్తులను పరిశీలించి, అర్హమైన కేసులను నిబంధనల ప్రకారం క్రమబద్ధీకరించాలని నిర్ణయించింది. ఈ మేరకు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కీలక ప్రకటన విడుదల చేశారు. దరఖాస్తుల పరిశీలనలో భూమికి సంబంధించిన పత్రాలు, గతంలో జారీ చేసిన ఉత్తర్వులు, చట్టపరమైన అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది.

- హైదరాబాద్, సెప్టెంబర్ 27 (సింగిడి)

జనరల్ న్యూస్ సింగిడి

గతి తప్పిన రాజకీయాలు.. అదుపు తప్పుతున్న మాటలు

ఎవరి లెక్కలు వారివే

మరోసారి గద్దెనెక్కాలన్న కాంగ్రెస్ వ్యూహాలు.. తిరిగి పగ్గాలు చేపట్టాలన్న బీఆర్ఎస్ ప్రయత్నాలు.. తెలంగాణ రాజకీయాలను నిరంతరం వేడెక్కిస్తున్నాయి. అధికార పక్షం, ప్రతిపక్షం మధ్య మాటల యుద్ధం కొనసాగుతుండగా.. సామాన్యుడి దృష్టిలో మాత్రం పాలన, అభివృద్ధి, సంక్షేమమే అసలు అంశాలుగా నిలుస్తున్నాయి. ఐతే వాటిని పట్టించుకునే దిశగా ప్రభుత్వం లేదు.

కేంద్ర రాజకీయాలే కీలకమా?

ఇక కమలం పార్టీది మరో రాజకీయ వ్యూహం. రాష్ట్రంలో అధికారంపై దృష్టి పెట్టాలా.. లేక కేంద్ర రాజకీయాల్లోనే తన బలాన్ని కొనసాగించాలా అన్న చర్చకు తావిచ్చేలా ఆ పార్టీ రాష్ట్ర రాజకీయాల్లో అడుగులు వేస్తోంది. ఇదే సమయంలో కొత్త రాజకీయ వేదికలు కూడా తెరపైకి వస్తున్నాయి. పాత సమస్యలకు కొత్త నినాదాలు జతవుతున్నాయి.

కొత్త జెండాలు.. బీసీల పై గురి

బీసీల రాజకీయ వాటా, అధికార భాగస్వామ్యమే లక్ష్యంగా తీన్మార్ మల్లన్న పాదయాత్రతో ప్రజల్లోకి వెళ్తున్నారు. మరోవైపు.. పాంచజన్యం పేరుతో కవిత కొత్త రాజకీయ వేదికను ముందుకు తీసుకొస్తున్నారు. తమిళనాడులో 'అమ్మ'గా జయలలితకు ఏర్పడిన రాజకీయ గుర్తింపును ప్రస్తావిస్తూ.. తనకూ అలాంటి ప్రజా అనుబంధం ఉండాలన్న ఆకాంక్షను ఆమె మాటల్లో వ్యక్తం చేస్తున్నారు.

సమస్యలు మాత్రం అవే

పార్టీలు మారుతున్నాయి.. జెండాలు మారుతున్నాయి.. నినాదాలు మారుతున్నాయి. కానీ.. సామాన్యుడి సమస్యలు మాత్రం పెద్దగా మారడం లేదన్న ఆవేదన ఉంది. ఉద్యోగం కావాలి.. ఉపాధి కావాలి.. రైతుకు భరోసా కావాలి.. యువతకు భవిష్యత్తు కావాలి.. కుటుంబానికి ఆర్థిక భద్రత కావాలి. ఇవే తెలంగాణ బిడ్డల అసలు అవసరాలు.

ఉచితాలు.. హామీలు.. ఓట్ల లెక్కలు

ఉచితాలు.. సంక్షేమ పథకాలు.. ఎన్నికల హామీలు.. ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవాల్సినవే. కానీ.. అవే ఎన్నికల వేళ ఓట్ల లెక్కల్లో భాగమవుతున్నాయన్న విమర్శలు ఉన్నాయి. ప్రజల అవసరాలను రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకునే పరిస్థితి పెరిగితే.. పాలన వెనక్కి వెళ్లి రాజకీయమే ముందుకు వస్తుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

ఉద్యోగాల లెక్క చెప్పాల్సిందే..

ఎన్నికల సమయంలో హామీలు ఇవ్వడం.. సంక్షేమ పథకాలు ప్రకటించడం మాత్రమే కాదు.. అవి ఎంత వరకు అమలయ్యాయి? ఉద్యోగాలు ఎంత వచ్చాయి? రైతుకు ఎంత భరోసా దక్కింది? విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో ఏం మారింది? నియోజక వర్గాల్లో మౌలిక వసతులు ఎంత మెరుగయ్యాయి? అన్నదే అసలు లెక్క. జెండా ఏదైనా.. ప్రభుత్వం ఏదైనా.. ఐదేళ్ల పాలన తర్వాత ప్రజల జీవితాల్లో కనిపించే మార్పే అసలు కొలమానం.

ప్రజలే కేంద్రంగా మారేదెప్పుడు?

ఎవరికి వారు అధికారాన్ని లక్ష్యంగా పెట్టుకుని.. తమ రాజకీయ భవిష్యత్తు కోసం వ్యూహాలు రచించుకోవచ్చు. కానీ.. ఆ పోరులో ప్రజలే కేంద్రంగా ఉండాలి. వారి అవసరాలను అడ్డుపెట్టుకుని రాజకీయాలు సాగితే.. తెలంగాణ తల్లి ఎప్పటికీ కన్నీరు పెట్టుకోవాల్సిందే. ప్రజల బతుకులు మారేదెప్పుడు? తెలంగాణ ప్రజానీకం ముఖంలో మళ్లీ చిరునవ్వు వచ్చేదెప్పుడు?

తెలంగాణ కోరుకునేదొక్కటే..

నేతలు మారొచ్చు.. పార్టీలు మారొచ్చు.. జెండాలు మారొచ్చు.. ప్రభుత్వాలు మారొచ్చు.. కానీ.. ప్రజల జీవితాలు మాత్రం మారవన్నది ప్రశ్నార్థకం. ఉద్యోగం కోసం ఎదురుచూసే యువతకు భరోసా రావాలి.. రైతుకు స్థిరమైన అండ దక్కాలి.. కుటుంబాలకు ఆర్థిక భద్రత కలగాలి. జెండాలు మారినా.. ప్రభుత్వాలు మారినా.. రాజకీయ ముఖాలు మారినా.. తెలంగాణ తల్లి కోరుకునేది ఒక్కటే.. తన బిడ్డల జీవితాల్లో మార్పు. ఆ మార్పు కోసం రాజకీయాలు ఎప్పుడు మొదలవుతాయన్నదే అసలు ప్రశ్న.గతంలో అన్నలో, తమ్ముళ్లో కొట్లాడేటోళ్లు ఉన్నప్పుడు రాజకీయ నాయకుల ఆలోచనలు, పరిపాలన వేరేగా ఉండేది. ఇప్పుడు యువతరం తో పాటు ప్రజల సైతం సోషల్ మీడియాలో ప్రశ్నించే స్థాయికి ఎదిగారు.కానీ వారిని ఈ రాజకీయ నాయకులు తొక్కేస్తున్నారనే బలమైన వాదన ఉంది.



యూపీలో వర్ష బీభత్సం.. మూడు రోజుల్లో 56 మంది మృతి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27 (సింగిడి)

ఉత్తర్‌ప్రదేశ్‌ను వర్షాలు వణికిస్తున్నాయి. మూడు రోజుల వ్యవధిలో భారీ వర్షాలు, తుపాను సంబంధిత ఘటనల్లో రాష్ట్రవ్యాప్తంగా 56 మంది మృతి చెందారు. మరో 46 మంది గాయపడ్డారు. సీతాపుర్ జిల్లాలో అత్యధికంగా ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. అనేక జిల్లాలు వరద పరిస్థితులను ఎదుర్కొంటున్నాయి. సాధారణం వర్షపాతం 1.8 మి.మీ.తో పోల్చితే.. గత 24 గంటల వ్యవధిలో రాష్ట్రంలో ఏకంగా 45.1 మి.మీ వర్షపాతం నమోదైందని అధికారులు వెల్లడించారు. యూపీలో మొత్తం 75 జిల్లాలు ఉండగా.. 56 జిల్లాల్లో అధిక వర్షపాతం నమోదైంది. ఫరూఖాబాద్ జిల్లాలో సాధారణం కంటే 7,385 శాతం ఎక్కువ వర్షం కురిసింది. కాన్పూర్, వారణాసి, ప్రయాగ్‌రాజ్, గోరఖ్‌పుర్, బరేలీ తదితర ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు కురిశాయి. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం వెయ్యికిపైగా ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఘాఘ్రా, రాప్తి నదుల్లో నీటిమట్టం క్రమంగా పెరుగుతోందని, దీనివల్ల లోతట్టు ప్రాంతాలకు వరద ముప్పు పొంచి ఉందని సెంట్రల్ వాటర్ కమిషన్ హెచ్చరించింది. ఉన్నావ్‌లోని సోనిక్ టోల్‌ప్లాజా వద్ద గంగా ఎక్స్‌ప్రెస్‌వేపై భారీగా వర్షపు నీరు నిలిచిపోయింది. దీనికి సంబంధించిన వీడియోను షేర్ చేస్తూ.. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ యూపీ ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ఆ రహదారి పేరును 'గంగా ఎక్స్‌ప్రెస్ వాటర్‌వే'గా పేరు మార్చాలని ఎద్దేవా చేశారు.

నేటి నుంచి బ్యాంకులు బంద్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 27 (సింగిడి)

దేశవ్యాప్తంగా బ్యాంకు ఖాతాదారులకు ఇది ముఖ్యమైన సమాచారం. 'యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్' (యూఎఫ్‌బీయూ) పిలుపు మేరకు ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు మూడు రోజుల పాటు సమ్మెకు దిగుతున్నాయి. సెప్టెంబర్ 28 (సోమవారం) నుంచి సెప్టెంబర్ 30 (బుధవారం) వరకు ఈ సమ్మె జరగనుంది. దీంతో బ్యాంకు బ్రాంచులలో అందించే పలు కీలక సేవలకు అంతరాయం కలిగే అవకాశం ఉంది.

సమ్మెకు కారణాలు ఇవే..

వారానికి ఐదు రోజుల పనిదినాలను అమలు చేయాలన్నది బ్యాంకు యూనియన్ల ప్రధాన డిమాండ్‌గా ఉంది. దీంతో పాటు పెన్షన్ ప్రయోజనాల్లో మార్పులు, ఇతర సర్వీస్ సంబంధిత సమస్యలను పరిష్కరించాలని వారు కోరుతున్నారు. ఈ డిమాండ్ల సాధన కోసమే సమ్మెకు పిలుపునిచ్చారు. ఈ సమ్మెలో ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ప్రధానంగా పాల్గొంటున్నందున వాటిపైనే ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ప్రైవేట్ రంగ బ్యాంకులపై ఈ ప్రభావం తక్కువగా ఉండే అవకాశం ఉంది.

నిలిచిపోయే సేవలు ఇవి..

ఈ మూడు రోజుల సమ్మె వల్ల బ్యాంకు బ్రాంచులకు వెళ్లి చేసుకోవాల్సిన పనులకు తీవ్ర ఆటంకం కలుగుతుంది. ముఖ్యంగా కింది సేవలు నిలిచిపోవచ్చు:
బ్రాంచులలో నగదు డిపాజిట్లు, విత్‌డ్రాలు. పాస్‌బుక్ అప్‌డేట్, ప్రింటింగ్.
చెక్ క్లియరింగ్, ఇతర చెక్ సంబంధిత లావాదేవీలలో జాప్యం.
కొత్త డిమాండ్ డ్రాఫ్టుల (డీడీ) జారీ. కేవైసీ, అకౌంట్ వివరాల మార్పులు వంటి పనులు. లోన్ దరఖాస్తులు, డాక్యుమెంటేషన్, వెరిఫికేషన్ ప్రక్రియలు.
బ్యాంక్ లాకర్ సేవలు.

కొనసాగనున్న సేవలు

బ్రాంచులలో ప్రత్యక్ష సేవలు నిలిచిపోయినా, డిజిటల్ సేవలు యథావిధిగా కొనసాగుతాయని యూనియన్లు తెలిపాయి. యూపీఐ చెల్లింపులు, మొబైల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా ఖాతాదారులు తమ లావాదేవీలను యథావిధిగా జరుపుకోవచ్చు. ఏటీఎం సేవలు కూడా అందుబాటులో ఉంటాయి. అయితే, కొన్ని ప్రాంతాల్లో ఏటీఎంలలో నగదు లభ్యతపై ప్రభావం చూపే అవకాశం ఉంది. నగదు డిపాజిట్ మెషీన్లు కూడా పనిచేస్తాయి.

ఆదివారం పనిచేస్తున్న బ్యాంకులు

సమ్మె కారణంగా ప్రజలకు కలిగే ఇబ్బందులను తగ్గించేందుకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక అసాధారణ నిర్ణయం తీసుకుంది. ఆర్‌బీఐ అనుమతితో నేడు (ఆదివారం) కూడా ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను పనిచేయాలని ఆదేశించింది. దీంతో ఖాతాదారులు తమ అత్యవసర బ్యాంకు పనులను ఆదివారమే పూర్తి చేసుకోవచ్చు. సోమవారం నుంచి మూడు రోజుల పాటు బ్రాంచులు మూసి ఉండనున్నందున, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

డిజిటల్ అరెస్టులపై
సీబీఐ ఉక్కుపాదం

ఈ కేసులో సైబర్ నేరగాళ్లు పోలీసు అధికారులు, టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులమంటూ బాధితుడిని నమ్మించి, ఏకంగా మూడు నెలల పాటు 'డిజిటల్ అరెస్ట్' పేరుతో భయభ్రాంతులకు గురిచేశారు. ఆపై తమ ఆధీనంలో ఉన్న వివిధ బ్యాంక్ ఖాతాలకు రూ. 11.42 కోట్లు బదిలీ చేయించుకున్నారు. కేసు నమోదు చేసుకున్న సీబీఐ రంగంలోకి దిగింది. సోదాల అనంతరం ఈ సైబర్ ముఠాలో కీలక పాత్ర పోషించిన హిమాంశు ప్రసాద్, యూనిస్ బిశ్వాస్ అనే ఇద్దరు నిందితులను సీబీఐ అరెస్ట్ చేసింది. వీరు 'M/s Hexaquest Global Pvt. Ltd' కంపెనీ బ్యాంక్ ఖాతాను ఉపయోగించి బాధితుడి నుంచి రూ. 2.5 కోట్లు పొందినట్లు, నిధులను ఇతర ఖాతాలకు మళ్లించినట్లు అధికారులు గుర్తించారు. సోదాల్లో కీలక బ్యాంకింగ్ పత్రాలు, డిజిటల్ పరికరాలు, మోసపూరిత చాటింగ్‌లు, ఎపికె (APK) ఫైళ్లను సీబీఐ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

సీబీఐ ముమ్మర చర్యలు:

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ ఈ సైబర్ నేర ముఠాలపై కఠిన చర్యలు చేపడుతోంది. ఆపరేషన్ చక్ర-VI లో భాగంగా గత 30 రోజుల్లో సీబీఐ 22 రాష్ట్రాల్లో 142 ప్రదేశాల్లో సోదాలు నిర్వహించి 17 మంది నిందితులను అరెస్ట్ చేసింది. ఈ సందర్భంగా సీబీఐ దేశ ప్రజలను అప్రమత్తం చేసింది. పోలీసులు, సీబీఐ లేదా ఇతర ప్రభుత్వ సంస్థలేవీ ఎవరినీ ఫోన్ లేదా వీడియో కాల్స్ ద్వారా డిజిటల్ అరెస్ట్ చేయవని, డబ్బులు డిమాండ్ చేయవని స్పష్టం చేసింది. ఇలాంటి నకిలీ కాల్స్ వస్తే వెంటనే కట్ చేసి 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్‌కు లేదా www.cybercrime.gov.in లో ఫిర్యాదు చేయాలని సీబీఐ కోరింది.

శాంతి ప్రతిపాదనను తిరస్కరించిన ట్రంప్

యెమెన్‌కు చెందిన హౌతీలు సౌదీ అరేబియా రాజధాని రియాద్‌పై దాడులు చేయడంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరింత తీవ్రరూపం దాల్చాయి. పశ్చిమాసియాలో అమెరికా-ఇరాన్ మధ్య యుద్ధ మేఘాలు మళ్లీ కమ్ముకుంటున్నాయి. అంతర్జాతీయ వాణిజ్యానికి అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధిని తిరిగి తెరిచేందుకు వచ్చిన వారం రోజుల ప్రతిపాదనను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తిరస్కరించినట్లు వార్తలు వెలువడటంతో ఒక్కసారిగా ఉద్రిక్తతలు రాజుకున్నాయి. దీనిపై తీవ్రస్థాయిలో స్పందించిన టెహ్రాన్.. తాము పూర్తిస్థాయి ఘర్షణకు సిద్ధంగా ఉన్నామని, అమెరికాపై ఈసారి తీవ్రమైన స్థాయిలో ఎదురుదాడి చేస్తామని గట్టి హెచ్చరికలు జారీ చేసింది. ప్రపంచ చమురు రవాణాలో కీలక పాత్ర పోషించే హార్ముజ్ జలసంధిపై నెలకొన్న ప్రతిష్టంభనను తొలగించేందుకు ఇరు దేశాల ప్రతినిధులు ఒక పరిష్కారాన్ని పరిశీలించారు. ఇరాన్ జలసంధిని తెరవడం, దానికి బదులుగా ఇరాన్ నౌకాశ్రయాలపై విధించిన దిగ్బంధాన్ని అమెరికా ఎత్తివేయడం ఈ డీల్ ముఖ్య ఉద్దేశం. అయితే, ట్రంప్ మాట్లాడుతూ.. "వారు ఒక ప్రపోజల్ తెచ్చారు, కానీ నేను దాన్ని రిజెక్ట్ చేశాను. యుద్ధంలో తీవ్రంగా నష్టపోతుండటం వల్లే వారు వెంటనే సంధిని తెరవాలనుకుంటున్నారు" అని పేర్కొన్నారు.

జనగణనలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలి

గాంధీ జయంతి వేళ స్వచ్ఛతకు సంబంధించి ఆయన ఇచ్చిన నినాదాన్ని ముందుకు తీసుకెళ్లాలని మోదీ, ప్రజలను కోరారు. 138వ 'మన్ కీ బాత్'లో భాగంగా దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ మేరకు మాట్లాడారు. భారత సైనికులు నియంత్రణ రేఖ దాటి ఉగ్రవాద స్థావరాలపై చర్యలు చేపట్టడం ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశమైందని మోదీ అన్నారు. దేశం చాలా కాలంగా ఉగ్రదాడుల వల్ల ఎదుర్కొన్న బాధకు ఈ చర్య నిర్ణయాత్మక ప్రతిస్పందనగా నిలిచిందని పేర్కొన్నారు. పదేళ్ల క్రితం 2016లో చేపట్టిన సర్జికల్ స్ట్రైక్స్ ప్రపంచం ముందు భారత్ ఉగ్రవాద వ్యతిరేక విధానానికి ఒక కొత్త ఉదాహరణగా నిలిచాయని ఆయన పేర్కొన్నారు. 2016 సెప్టెంబర్ 18న జమ్మూకశ్మీర్‌లోని ఉరీలో ఆర్మీ శిబిరంపై ఉగ్రదాడి జరిగింది. ఈ దాడికి ప్రతిస్పందనగా సెప్టెంబర్ 28-29 రాత్రి నియంత్రణ రేఖ వెంబడి ఉగ్రవాదుల లాంచ్ ప్యాడ్‌లపై భారత సైన్యం సర్జికల్ స్ట్రైక్స్ నిర్వహించింది.

జనగణనపై ప్రజలకు పిలుపు

'మన్ కీ బాత్'లో దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణన ప్రక్రియను కూడా ప్రధాని ప్రస్తావించారు. జనగణనను జాతీయ బాధ్యతగా అభివర్ణించారు. ప్రతి పౌరుడు ఇందులో భాగస్వామి కావాలని కోరారు. జనగణన సమయంలో అందుబాటులో ఉన్న ఆన్‌లైన్ విధానాన్ని కూడా ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. దేశ జనాభా, సామాజిక-ఆర్థిక పరిస్థితులకు సంబంధించిన సమాచార సేకరణలో పౌరుల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు.

డ్రగ్స్‌కు వ్యతిరేకంగా యువత

దేశంలో మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు యువత ముందుకు రావడాన్ని ప్రధాని ప్రశంసించారు. 'నషా ముక్త్ యువ అభియాన్' ద్వారా యువత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ డ్రగ్స్‌కు దూరంగా ఉండాలనే సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తోందన్నారు. యువత తమంతట తామే మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయడంతో పాటు, ఇతరులను కూడా ఆ దిశగా ప్రోత్సహిస్తున్నారని మోదీ చెప్పారు. 'నషా ముక్త్ యువా ఫర్ వికసిత్ భారత్' కార్యక్రమంలో దేశవ్యాప్తంగా యువత భాగస్వామ్యం పెరుగుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం ఇటీవల వెల్లడించింది.

మోధేరా గ్రామం ప్రస్తావన

గుజరాత్‌లోని చారిత్రాత్మక మోధేరా సూర్య దేవాలయం వెయ్యేళ్ల ప్రస్థానాన్ని ప్రధాని మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. విదేశీ దండయాత్రల సమయంలో ఈ ఆలయం ఎదుర్కొన్న విధ్వంసాన్ని, ఆ తర్వాత జరిగిన పునర్నిర్మాణాన్ని గుర్తుచేసుకున్నారు. అదే సమయంలో, ఈ గ్రామం దేశంలోనే మొట్టమొదటి 24x7 సోలార్ విలేజ్‌గా మారడాన్ని ఆయన అభినందించారు. అలాగే మోధేరాలో పర్యాటకుల కోసం అనేక వసతులను పెంచినట్లు ప్రధాని తెలిపారు. ఏటా జనవరిలో మకర సంక్రాంతి తర్వాత ఇక్కడ జరిగే 'మోధేరా నృత్య ఉత్సవం'లో భారతీయ శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్నారు. భారతీయులందరూ జీవితంలో ఒక్కసారైనా మోధేరాను సందర్శించాలని ఆయన కోరారు. మధ్యప్రదేశ్‌లో ఓ యువకుడు నది పరిశుభ్రత చేపడితే సమాజం మొత్తం అండగా నిలిచిందని ప్రధాని మోదీ చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా పురాతన బావులు, కోనేరులకు పునర్ వైభవం తీసుకొచ్చే దిశగా పరిశుభ్రత కార్యక్రమాలు జరుగుతున్నాయని వెల్లడించారు. దిల్లీలో యువత పౌడి, తడి చెత్తను వేర్వేరుగా సేకరించే కార్యక్రమాలు చేపట్టారని వివరించారు. జనగణన కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకొని ప్రతి పౌరుడు అందులో పాల్గొనాలని మోదీ పిలుపునిచ్చారు.

అశోక్ సింఘాల్‌కు నివాళి

విశ్వ హిందూ పరిషత్ మాజీ నేత అశోక్ సింఘాల్ జయంతి సందర్భంగా ప్రధాని మోదీ ఆయనను స్మరించుకున్నారు. సమాజంలో ఉంటూనే సన్యాసిలా జీవితం గడిపారని పేర్కొన్నారు. రామజన్మభూమి ఉద్యమానికి సింఘాల్ అందించిన దిశ, అందులో ఆయన నింపిన శక్తిని మోదీ ప్రస్తావించారు. అయోధ్యలో నిర్మితమైన రామ మందిరాన్ని ఆయన కృషికి సంబంధించిన ఫలితంగా అభివర్ణించారు.



టూరిజం పెట్టుబడులకు కొత్త పాలసీ

ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు, రాష్ట్రాన్ని సందర్శిస్తున్న దేశ, విదేశీ పర్యాటకులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలోని సహజ, సాంస్కృతిక, చారిత్రక, ఆధ్యాత్మిక ప్రత్యేకతలను ప్రపంచానికి మరింతగా పరిచయం చేయడంతో పాటు రాష్ట్రాన్ని అంతర్జాతీయ స్థాయి పర్యాటక గమ్యస్థానంగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణకు అనేక రకాల పర్యాటక ఆకర్షణలు ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. చారిత్రక కట్టడాలు, పురాతన దేవాలయాలు, కోటలు, జల పాతాలు, అడవులు, వన్యప్రాణి అభయారణ్యాలు, చెరువులు, జానపద కళలు, సంప్రదాయ పండుగలు తెలంగాణ రాష్ట్ర ప్రత్యేకతను చాటుతున్నాయని తెలిపారు. ఈ ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేసి మరింత మంది దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. తెలంగాణలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

దశాబ్దాలుగా పరిష్కారం కాని భూ వివాదాలపై ప్రత్యేక దృష్టి

అర్హులైన భూ యజమానులకు నిబంధనల ప్రకారం పరిష్కారం లభించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.

22A భూముల సమస్యలపైనా ప్రత్యేక దృష్టి

రాష్ట్రంలో భూములు 22A నిషేధిత జాబితాలో ఉండటంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయిన సమస్యల పరిష్కారానికి కూడా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన హామీల మేరకు ఈ అంశాన్ని దశలవారీగా పరిష్కరిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే 22A సమస్యలకు సంబంధించి మూడు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. జీవో నెం.118, జీవో నెం.76కు అనుగుణంగా ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొంది. భూములు 22A జాబితాలో ఉన్నప్పటికీ చట్టబద్ధమైన అనుమతులు కలిగిన కొన్ని ఇళ్లు, ప్లాట్లు, ఫ్లాట్ల రిజిస్ట్రేషన్లకు ఉన్న అడ్డంకులను తొలగించే చర్యలు చేపట్టినట్లు తెలిపింది. అయితే 22A జాబితాలో ఉన్న ప్రతి భూమికి ఒకే విధమైన పరిష్కారం వర్తించదు. భూమి స్వభావం, యాజమాన్య పత్రాలు, ప్రభుత్వ ఉత్తర్వులు, చట్టపరమైన అర్హతలను పరిశీలించిన తర్వాతే సంబంధిత అధికారులు నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ప్రభుత్వ భూముల పరిరక్షణతో పాటు అర్హులైన వ్యక్తుల సమస్యలను పరిష్కరించడం ఈ ప్రక్రియలో కీలకమని ప్రభుత్వం పేర్కొంటోంది.
ఇప్పటికే తీసుకున్న నిర్ణయాలకు అదనంగా.. మిగిలిన 22A భూ సమస్యలను కూడా వేగంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించింది. దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ఒక్కో కేసును పరిశీలించి నిబంధనల ప్రకారం నిర్ణయాలు తీసుకోవాలని అధికారులకు సూచించింది. ULC, 22A సమస్యల పరిష్కారంతో భూ యజమానులకు ఎదురవుతున్న ఇబ్బందులు తగ్గడంతో పాటు, అర్హత ఉన్న ఆస్తుల రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమం కానుంది. అయితే.. తాజా మెమో అమలు, దరఖాస్తుల పరిశీలన, సంబంధిత ఉత్తర్వుల ఆధారంగా కేసుల పరిష్కారం ఎలా సాగుతుందన్నది కీలకంగా మారింది.

భద్రాచలం వద్ద గోదావరి ఉద్ధృతి

ఈ నేపథ్యంలో గోదావరి పరీవాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపిన వివరాల ప్రకారం.. ప్రస్తుతం భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 40 అడుగులకు చేరింది. కూనవరం వద్ద 14.8 మీటర్లు, పోలవరం వద్ద 9.98 మీటర్ల నీటిమట్టం నమోదైంది. ధవళేశ్వరం సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 5.61 లక్షల క్యూసెక్కులుగా కొనసాగుతోంది. వరద గరిష్ఠ స్థాయికి చేరిన అనంతరం క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు. వరద ప్రభావిత జిల్లాల్లో అత్యవసర సహాయక చర్యల నిమిత్తం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు ప్రఖర్ జైన్ వెల్లడించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించారు. ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు, కల్వర్టులు, కాజ్‌వేల వద్ద ప్రమాదకర ప్రయాణాలు చేయవద్దని ఆయన ప్రజలను హెచ్చరించారు.

8 వేల ఎకరాల భూమిపై
అసత్య ఆరోపణలు

కేవలం రాజకీయ విమర్శలు, వ్యక్తిగత దూషణలకు పరిమితం కాకుండా, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు, ప్రభుత్వం ఇచ్చిన హామీలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తూ సుదీర్ఘమైన బహిరంగ లేఖను విడుదల చేశారు.

8 వేల ఎకరాల భూమిపై శ్వేతపత్రం ఏది?

అసెంబ్లీలో సీఎం చేసిన ఆరోపణలను ప్రస్తావిస్తూ, సిరిసిల్లలో బీఆర్ఎస్ నేతలు 8 వేల ఎకరాల భూమిని దోచుకున్నారని, అందులో 2,400 ఎకరాలు స్వాధీనం చేసుకున్నామని చెప్పడం నిరాధారమని కేటీఆర్ అన్నారు. 2014 నుంచి 2023 వరకు జిల్లాలో కేవలం 1,272 ఎకరాల భూ పంపిణీ జరిగిందని, అందులో సిరిసిల్ల నియోజకవర్గంలో 204 ఎకరాలు మాత్రమేనని స్పష్టం చేశారు.
"ఆ 8 వేల ఎకరాల భూమి ఎక్కడుంది? స్వాధీనం చేసుకున్న 2,400 ఎకరాలు ఏ మండలం, ఏ గ్రామం, ఏ సర్వే నంబర్‌లో ఉన్నాయి? ఆ వివరాలతో తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలి. రుజువు చేయలేకపోతే సిరిసిల్ల ప్రజలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో బతుకమ్మ చీరలు, స్కూల్ యూనిఫాంలు, ఇతర ప్రభుత్వ ఆర్డర్లతో నేతన్నలకు రూ.3,313 కోట్ల విలువైన పని కల్పించి, వారి ఆదాయాన్ని రూ.20 వేలకు పెంచామని కేటీఆర్ గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పథకాన్ని నిలిపివేసి, ఇతర ఆర్డర్లను దళారులకు కట్టబెట్టి నేతన్నల ఉపాధిని దెబ్బతీసిందని ఆరోపించారు.



అక్టోబరు 12 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

చాంద్రమానం ప్రకారం ప్రతి మూడేళ్లకోసారి వచ్చే అధికమాసం కారణంగా ఈ ఏడాది స్వామివారికి రెండోసారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు ఇప్పటికే కన్యామాసంలో సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరగగా, దసరా నవరాత్రులను పురస్కరించుకుని ఆశ్వయుజ మాసంలో నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. ఈ నవరాత్రి బ్రహ్మోత్సవాలకు ధ్వజారోహణం, పెద్ద రథం, ధ్వజావరోహణం ఉండవని టీటీడీ స్పష్టం చేసింది. ఉత్సవాల్లో భాగంగా స్వామివారు ప్రతిరోజూ ఉదయం, రాత్రి వేళల్లో వివిధ వాహనాలపై మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. అక్టోబరు 16న అత్యంత కీలకమైన గరుడ వాహన సేవ, అక్టోబరు 19న స్వర్ణరథం, అక్టోబరు 20న చక్రస్నానంతో ఉత్సవాలు ముగుస్తాయి. సాధారణంగా ఉదయం వాహన సేవలు 8 నుంచి 10 గంటల వరకు, రాత్రి సేవలు 7 నుంచి 9 గంటల వరకు జరుగుతాయి. అయితే, గరుడ వాహన సేవ మాత్రం అక్టోబరు 16న సాయంత్రం 6:30 గంటల నుంచి రాత్రి 11:30 గంటల వరకు కన్నుల పండువగా జరగనుంది.

నవరాత్రి బ్రహ్మోత్సవాల వాహన సేవల పూర్తి షెడ్యూల్:

అక్టోబరు 11: అంకుర

ఘనంగా వినాయక నిమజ్జనం సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపిన ఉత్సవ కమిటీ



వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 27 (సింగిడి): జిల్లా వ్యాప్తంగా శుక్రవారం మొదలైన వినాయక నిమజ్జనం శోభయాత్ర కొనసాగింది. ఈ నేపథ్యంలో శోభయాత్ర కన్నుల పండగగా జరిగింది. చిన్నా పెద్దలతో పాటు యువతి, యువకులు, మహిళలు పెద్దఎత్తున నిమజ్జనం శోభయాత్రలో పాల్గొని భక్తిని చాటుకున్నారు. ఈ నేపథ్యంలో వికారాబాద్ నిమజ్జనం ప్రశాంతంగా కొనసాగడానికి అధికారులతో పాటు వారు అమితంగా కృషి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికారాబాద్ పట్టణంలో గత 12 రోజులుగా భక్తుల పూజలందుకున్న గణనాథుల నిమజ్జనం కార్యక్రమం నిన్న రాత్రి ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా పూర్తయ్యిందని అన్నారు. ఈ వేడుకలు ఘనంగా ముగియడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ వికారాబాద్ వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షులు మాధవరెడ్డి, గౌరవ అధ్యక్షులు చిగుళ్లపల్లి రమేష్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ, అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసిన తెలంగాణ శాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ గారికి ఉత్సవ కమిటీ ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు డాక్టర్ సత్యనారాయణ గౌడ్, ప్రశాంత్, శ్రీధర్ రెడ్డి, నర్సోత్తం రెడ్డి, కృష్ణ పంతులు మాట్లాడుతూ... నిమజ్జనోత్సవం సజావుగా సాగేలా చర్యలు తీసుకున్న జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రో, వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య, వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్, వైస్ చైర్మన్ మల్లేశంలతో పాటు డైరెక్టర్లకు ధన్యవాదాలు తెలిపారు. పోలీస్, మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించిన డిఎస్పి అంజయ్య, సీఐ రఘు కుమార్, ఎస్సైలు మరియు కానిస్టేబుళ్లకు కమిటీ అభినందనలు తెలిపింది. మున్సిపల్ కమిషనర్ విక్రమసింహా రెడ్డి ఆధ్వర్యంలో పనిచేసిన మున్సిపల్ సిబ్బందికి, పారిశుధ్య కార్మికులకు, అలాగే విద్యుత్, వైద్య, అగ్నిమాపక, ఆర్ అండ్ బి, రెవెన్యూ శాఖల అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన మీడియా మిత్రులకు, పట్టణ ప్రముఖులకు, గణేష్ మండపాల నిర్వాహకులకు, భక్తులకు మరియు వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన ప్రజలకు ఉత్సవ కమిటీ పేరుపేరునా ధన్యవాదాలు సమర్పించింది.

మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ షఫీ



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 27 (సింగిడి): మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ షఫీ నియమితులయ్యారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని సయ్యద్ షఫీ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం హన్మంతరెడ్డి సయ్యద్ షఫీని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతల్లో విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు బయ్యని శివ, కుత్బుల్లాపూర్ మైనారిటీ చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ ఖైమ్ పాషా, డివిజన్ అధ్యక్షులు మైసిగారి శ్రీనివాస్, సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, జలీల్ ఖాన్, డివిజన్ మైనారిటీ అధ్యక్షులు ఎం.డి. షకీల్, ఎం.డి. ఫెరోజ్, షేక్ షరీఫ్, ఎం.డి. జబ్బర్, ఎం.డి. యాసీమ్, ఖయామ్, అఫాన్, గౌస్ భాయ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్యామ్, హన్మి రెడ్డి తదితర మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కారమే మా లక్ష్యం

ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్

శ్రీవాణి నగర్‌లో రూ. 48 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



అమీన్‌పూర్, సెప్టెంబర్ 27 (సింగిడి): సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని శ్రీవాణి నగర్ కాలనీలో రూ. 48 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ కలిసి ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ మాట్లాడుతూ... ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించడంలో ఎల్లప్పుడూ ముందుంటామని స్పష్టం చేశారు. ప్రజా సంక్షేమం, కాలనీల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తామని పేర్కొన్నారు. డ్రైనేజీ వ్యవస్థ, అంతర్గత సీసీ రోడ్లు తదితర సమస్యలు ఏవైనా ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని, వాటిని సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు చేపడతామని వారు కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, తలారి రాములు, మైపాల్ రెడ్డి, కొల్లూరు యాదగిరి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్ లతో పాటు శ్రీవాణి నగర్ కాలనీవాసులు దేవేందర్ రెడ్డి, తిరుపతి రాథోడ్, వెంకటేశ్వరరావు, తిరుపతయ్య, శంకర్ రెడ్డి, సతీష్ రెడ్డి, సంతోష్, నందమూరి ప్రసాద్, కాలనీ పెద్దలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ ఎత్తివేతే ప్రధాన ధ్యేయం

కాలుష్య మరణాల కారకులు డంపింగ్ యాజమాన్యమే

అసహజ మరణాలపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



జవహర్ నగర్, సెప్టెంబర్ 27 (సింగిడి): సకల జీవరాసుల కాలచక్రాన్ని ధ్వంసం చేస్తున్న డంపింగ్ యార్డ్ ఎత్తితే ప్రధాన ధ్యేయమని, కాలుష్య మరణాల కారకులు డంపింగ్ యాజమాన్యమేనని జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ఎత్తివేత పోరాట కమిటీ పేర్కొంది. ఇటీవల జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ ప్రభావిత ప్రాంతాల్లో వరసగా జరుగుతున్న అసహజ మరణాలపై ప్రభుత్వం పోలీసులు తగిన చట్టబద్ధమైన చర్యలు చేపట్టాలని, బొల్లం కృష్ణ బాధిత కుటుంబ సభ్యులచే శనివారం జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో డంపింగ్ యార్డ్ ఎత్తివేత పోరాట కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతం సభ్యులు మాట్లాడుతూ కంటికి కనిపించని వైరస్ లాగా డంపింగ్ నుండి వెలబడే విషపు గాలుల వలన రకరకాల వ్యాధులకు గురై అర్ధాంతరంగా మృత్యువాత పడుతున్న అకాల మరణాలకు కారణమవుతున్న రాంకీ యాజమాన్యం సిబ్బందిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. చట్టపరంగా తమ పరిధిలో వచ్చే వాటిపై సాక్షాధారాలు ఉంటే తప్పకుండా చర్యలు ఉంటాయని విషయాన్ని ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ తెలియజేశారని తెలిపారు. సానుకూలంగా స్పందించినందుకు సీఐకి జేఏసీ కమిటీ ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికైనా రాజకీయాలకు అతీతంగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్, అధికార పార్టీ డిసిసి అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ డంపింగ్ యార్డ్ ఎత్తివేత కొరకై కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇప్ప షేక్షావలి, ఉమా మహేష్, శివ బాబు, గడ్డం సదానందం, సుబ్రహ్మణ్యం, మల్లేష్, జయ, జాన్, గడిపే సునీల్, ప్రవీణ్, అంబాల ఎల్లయ్య, బొల్లం కృష్ణ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

తిరుగుబాటు తత్వానికి, ప్రతిఘటన పోరాటానికి స్ఫూర్తి ఐలమ్మ

- బహుజనుల కోసం బంధుకులు పట్టి
- సమానత్వం కోసం పోరాడిన వీరనారి
- ఆ మహనీయుల స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం

నీలం మధు ముదిరాజ్

- చిట్కుల్‌లో ఘనంగా ఐలమ్మ జయంతి





పటాన్‌చెరు, సెప్టెంబర్ 27 (సింగిడి): పెత్తందారుల చేతిలో అణిచివేయబడ్డ వర్గాలకు తిరుగుబాటు తత్వాన్ని నేర్పించి ప్రతిఘటించే పోరాటానికి స్ఫూర్తిగా నిలిచిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని చిట్కుల్ లోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర మొత్తం త్యాగదనుల అమరత్వమేనని ఆ మహనీయుల ఉద్యమ స్ఫూర్తితోనే తెలంగాణలో ప్రశ్నించే తత్వం అలవడిందన్నారు. నిజాం నిరంకుశ పాలనలో శిథిలమైపోయిన బతుకులను బాగు చేయడానికి వెట్టి చాకిరికి వ్యతిరేకంగా దొరలు జమీందారుల చేతుల్లో బానిసలుగా మగ్గుతున్న బహుజనులకు స్ఫూర్తినిస్తూ నిజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. ఆనాడు బహుజనుల కోసం పోరాటం చేసిన ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు పంచాలనే సంకల్పంతో వీరనారి సబ్బండ వర్గాల ప్రతినిధి చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని చిట్కుల్ లో ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఆ మహనీయుల త్యాగఫలంతో వారు ఇచ్చిన స్ఫూర్తితో సిద్ధించిన తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ మహనీయుల ఆశయాల కనుగుణంగా పరిపాలన కొనసాగిస్తుంద న్నారు. ఆ మహనీయుల స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించాలని సంకల్పంతో హైదరాబాద్ లోని మహిళా యూనివర్సిటీ కి చాకలి ఐలమ్మ పేరుని పెట్టి ఆ వీరనారికి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం గుర్తింపు ఇచ్చిందన్నారు. రేవంతన్న స్ఫూర్తితో సబ్బండ, బడుగు బలహీన వర్గాల హక్కులకే పోరాడుతూ వారి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మున్సిపల్ చైర్మన్ మోతె సుమలత, కౌన్సిలర్స్ సంగన్నగారి గోపాల్, దస్తగిరి, వెంకటేష్, ఆంజనేయులు, మాజీ సర్పంచ్ సుంకరి రవీందర్, మాజీఎంపీటీసీ చైర్మన్ పొట్టి నారాయణ రెడ్డి, నర్సింగ్ యాదవ్, రజక సంఘం సభ్యులు చాకలి సత్యనారాయణ, చాకలి బాబు, చాకలి అర్జున్,చాకలి యాదయ్య, చాకలి రవి, చాకలి కిషోర్, చాకలి చందు, రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్ ఇన్స్పెక్టర్ పనితీరుపై ఆరోపణల వెల్లువ

సిద్దిపేట బ్యూరో, సెప్టెంబర్ 27 (సింగిడి): ప్రజల ఆరోగ్యంతో ముడిపడిన ఔషధాల నాణ్యత, మెడికల్ షాపుల తనిఖీలు, నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు వంటి కీలక బాధ్యతలు నిర్వహించాల్సిన డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ప్రజలకు ఎంతవరకు అందుబాటులో ఉంటున్నారనే ఆరోపణలు వెలువడుతున్నాయి. డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారిక సమాచారం ప్రకారం ఈ విభాగం ఔషధాలపై చట్టపరమైన నియంత్రణ, అక్రమంగా మందుల విక్రయం, నాణ్యత లేని/నకిలీ మందుల గుర్తింపు, లైసెన్సింగ్ తదితర అంశాలపై చర్యలు తీసుకునే బాధ్యత కలిగిన అధికారి కార్యాలయంలో ఎప్పుడూ ఉంటారో ఏ సమయానికి విధులకు హాజరు అవుతారో అంతా దైవాదీనం అన్నట్లుగా ఉందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ తప్ప అన్నీ ఖాళీ కుర్చీలే దర్శనమిస్తాయనే విమర్శలు వెలువడుతున్నాయి.డ్రగ్ ఇన్స్పెక్టర్ లేరా రాలేదా అంటూ కార్యాలయానికి వెళ్లిన వారు కంప్యూటర్ ఆపరేటర్ ను ప్రశ్నిస్తే ఆయన ఏదో ఒక సమాధానం చెప్పి పంపించడం అనవాయితీగా వస్తుంది.డ్రగ్స్‌కు సంబంధించిన కొన్ని వ్యవహారాల్లో అధికారులు--మెడికల్ షాపుల యజమానుల మధ్య మధ్యవర్తుల ద్వారా మామూళ్ల వ్యవహారం జరుగుతోందనే ఆరోపణలు/సమాచారం వినిపిస్తున్నాయి. ఆరోపణలకు సంబంధించి అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉంది. నిజంగా మధ్యవర్తుల ప్రమేయం ఉందా? ఉంటే వారి ద్వారా ఎలాంటి లావాదేవీలు జరుగుతున్నాయి? అనే అంశాలపై డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ ఉన్నతాధికారులు విచారణ చేయాల్సిన అవసరం ఉందనే చర్చలు సాగుతున్నాయి.డ్రగ్ ఇన్స్పెక్టర్ రోజువారీగా కార్యాలయంలో ఉండే సమయాలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ప్రజలు, మెడికల్ షాపుల యజమానులు అధికారిని నేరుగా కలవలేక అనేక ఇబ్బందులు ఎదురవుతున్నట్లు సమాచారం.గత ఆరు నెలలుగా జిల్లాలో ఎన్ని మెడికల్ షాపులు తనిఖీ చేశారు,ఎన్ని ఉల్లంఘనలు గుర్తించారు,ఎన్ని కేసులు నమోదు చేశారు,ఎన్ని షాపులకు నోటీసులు ఇచ్చారు , ఔషద నమూనాలు ఎన్ని సేకరించారు,ఎన్ని నాణ్యతా ప్రమాణాలకు విరుద్ధంగా తేలాయి అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. డ్రగ్ లైసెన్స్ మంజూరు,రెన్యువల్ ప్రక్రియలో మధ్యవర్తుల పాత్ర కీలకంగా ఉందంటూ విమర్శలు ఉన్నాయి.అధికారి కార్యాలయంలో అందుబాటులో లేక పోవడం పై ఉన్నతాధికారుల పర్యవేక్షణ తప్పనిసరి అంటూ చర్చ జరుగుతోంది.ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన కీలక శాఖలో అధికారి ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు మధ్యవర్తుల వ్యవహారాలపై వాస్తవాలు వెలుగులోకి తేవాలని పలువురు కోరుతున్నారు.

చాకలి ఐలమ్మ స్ఫూర్తి ప్రధాత

జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 27 (సింగిడి): తెలంగాణ సాయుధ పోరాటంలో సాహసోపేత దీరత్వాన్ని తెగువను చూపిన తెలంగాణ మట్టి పరిమళం చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తి దాయకమని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. కలెక్టరేట్ కార్యాలయ సమావేశం హాలులో బీసీ వెల్ఫేర్ అధికారి ఆధ్వర్యంలో ఆయా పట్టణాలల్లో, మండల కేంద్రాల్లో, గ్రామాల్లో దీరవనీత చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ నేపథ్యంలో నే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఏర్పాటు చేసిన వీరనారి చాకలి కూడా ఐలమ్మ జయంతి సందర్భంగా జిల్లా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన పోరాటం సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం చాకలి ఐలమ్మ చేసిన కృషిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆమె ఆశయాలు, పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైని కలెక్టర్ సచిన్ బస్వరాజ్ గుటూరు, బిసి వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి, విద్యా శాఖ ఆదికారి అబ్దుల్ ఘని, డిపిఆర్ఓ చెన్నమ్మ, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీసు సిబ్బందిపై దాడులను ఏమాత్రం ఉపేక్షించేది లేదు

- జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రో



వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 27 (సింగిడి): పోలీసులు విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందిపై దాడులకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటామని, పోలీసులపై చేయి చేసుకోవడం, విధులకు ఆటంకం కలిగించడం లాంటి విషయాలపై తీవ్రంగా పరిగణించబడుతుందని ఇలాంటి ఘటనలను ఏమాత్రం ఉపేక్షించేది లేదని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐ పీ ఎస్ అన్నారు. జిల్లా పరిధిలోని పరిగి పట్టణంలో వినాయక నిమజ్జనం సందర్భంగా రెండు వర్గాల మధ్య గొడవ జరుగుతు ండగా, పరిగి పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ నర్సింలు గొడవను అదుపు చేసేందుకు మధ్యలోకి వెళ్లారు. ఈ సమయంలో గొడవలో పాల్గొన్న తరుణ్ అనే వ్యక్తి కత్తితో కానిస్టేబుల్ నర్సింలుపై దాడి చేసి కడుపులో గాయపరిచాడు. ఈ సంఘటన జరిగిన వెంటనే పరిగి ఎస్ఐ, సీఐ, డీఎస్పీ అధికారులు స్పందించి గాయపడిన కానిస్టేబుల్ నర్సింలును పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని గచ్చిబౌలి కాంటినెంట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం కానిస్టేబుల్ నర్సింలు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటన విషయం తెలుసుకున్న వెంటనే వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్ హైదరాబాద్‌కు చేరుకుని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ నర్సిం లును పరామర్శించారు. ఆయన కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆసుపత్రి యాజమాన్యం మరియు వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ ఘటనపై పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఘటనకు సంబంధించిన ఆధారాలను సేకరించి, నిందితులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకునేలా దర్యాప్తు వేగవంతం చేయాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. పోలీసు సిబ్బంది ప్రజల భద్రత కోసం విధులు నిర్వహిస్తున్నారని, విధుల్లో ఉన్న పోలీసు సిబ్బందిపై దాడి చేయడం, బెదిరించడం లేదా విధులకు ఆటంకం కలిగించడం ఎంతమాత్రం సహించేది లేదని ఆమె అన్నారు. పోలీసులపై దాడులకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

నిందితులపై రౌడీ షీట్ ప్రారంభించడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. కేసును త్వరితగతిన దర్యాప్తు చేసి, నిందితులకు చట్టపరంగా శిక్ష పడేలా చర్యలు చేపడతామని చెప్పారు.

ఎమ్మెల్యే ఆదేశించినా మారని తాండూర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ అధికారుల తీరు



వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 27 (సింగిడి): జిల్లా పరిధిలోని తాండూర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అధికారుల నిర్లక్ష్యం, గైర్హాజరు కారణంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిలిచిపోయి సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
సబ్‌రిజిస్ట్రార్ తప్ప పలువురు కీలక అధికారులు, సిబ్బంది విధులకు హాజరుకాకపోవడంతో కార్యాల యంలో ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి. ముందుగానే స్లాట్ బుక్ చేసుకుని, నిర్ణీత చలానా రుసుము చెల్లించి సకాలంలో కార్యాల యానికి చేరుకున్న ప్రజలకు తీవ్ర నిరాశే ఎదు రైంది. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, సిబ్బంది వేళకు విధులకు హాజరుకావాలని స్థానిక ఎమ్మెల్యే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, అధికారుల ప్రవర్తనలో మార్పు రాకపోవ డంపై స్థానికులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. స్లాట్ బుక్ చేసుకున్నా రిజిస్ట్రేషన్ పూర్తి కాకపోవడంతో, మళ్లీ ప్రత్యేకంగా సమయం కేటాయించుకుని రావడం తమకు భారంగా మారుతోందని వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

గ్రంథాలయాలు విజ్ఞానానికి హేతువులు

- రెండు డివిజన్లలో గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలి
- చంద్రపురి కాలనీ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్



జవహర్‌నగర్, సెప్టెంబర్ 27 (సింగిడి): గ్రంథాలయాలు విజ్ఞానానికి హేతువులని, అభ్యసనం... కూసువిద్య అని (ప్రాక్టీస్ మేడ్ ఫర్ఫెక్ట్) చంద్రపురి కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ పేర్కొన్నారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ చంద్రపురి కాలనీ డివిజన్, జవహర్ నగర్ డివిజన్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని కోరుతూ చంద్రపురి కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, గ్రంధాలయాల చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిలను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన వజ్రేష్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డిలు వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి గ్రంథాలయ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కోరారు. ఈ సందర్భంగా మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విద్యాభివృద్ధికి హేతువులని, సమాజ ప్రగతికి దీపికలన్నారు. యువత ముఖ్యంగా గ్రంధాలయాలను ఉపయోగించుకుని ఉన్నత స్థానంలోకి పయనించినప్పుడే సమ సమాజ స్థాపన కు చేరువవుతామన్నారు. జవహర్ నగర్ లో గ్రంథాలయాలు లేక యువత, చదువరులు, పెద్దలు తదితరులు ఇబ్బందులు పడుతున్నారని దీన్ని దృష్టిలో ఉంచుకొని రెండు డివిజన్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేసి చదువరుల అభిమానాన్ని చురగొనాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా, మాజీ కార్పొరేటర్లు గొడుగు వేణు, ఎడ్ల శ్రీనివాసరెడ్డి, బల్లి శ్రీనివాస్ గుప్తా, బింగి సతీష్ గౌడ్, మనోధర్ రెడ్డి, నాయకులు మాట్ల వినయ్, మాధవరెడ్డి, నాయకులు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు, బుజ్జి, నాయకం భాస్కర్, నర్రా మహేష్, బబ్లూ ముదిరాజ్, గజ్వేల్ శంకర్, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు



సిద్దిపేట ప్రతినిధి, సెప్టెంబర్ 27 (సింగిడి): తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శమని రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్ గణేష్ స్పష్టం చేశారు.. వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతిని సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సుడా పార్కు (వేములవాడ కామన్) వద్ద చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళు లర్పించి వారు మాట్లాడుతూ...భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివి అని అన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకొని, ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఆమె ధీర చరిత్ర ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రజక సంఘాల చైర్మన్ బస్వరాజ్ శంకర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దీటీ రాజు, చిన్న కోదూరు మండల అధ్యక్షుడు జంగపల్లి రాజమల్లు, జిల్లా సంయుక్త కార్యదర్శి జలిగామ గంగాధర్, సిద్దిపేట పట్టణ రజకులు పాల్గొన్నారు

ఫోన్ కాల్‌తోనే బస్సు వేళలు తెలుసుకునే వెసులుబాటు

సిద్దిపేట డిపో మేనేజర్ శ్రీనివాస్



సిద్దిపేట ప్రతినిధి, సెప్టెంబర్ 27 (సింగిడి): ప్రయాణికుల సౌకర్యార్థం సిద్దిపేట ఆర్టీసీ బస్టాండ్‌లో ఎంక్వయిరీ నంబర్ 9491510

Editorial

ఎడిటోరియల్

భారత విప్లవోద్యమ నిర్మాత భగత్ సింగ్
.....
సెప్టెంబర్ 28... భగత్ సింగ్ జయంతి
.....

ఆయన భారత స్వాతంత్ర్య సమర యోధుడు. కరుడుకట్టిన ఉద్యమ కారుడు. ఢిల్లీ వీధిలో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలలో స్వాతంత్ర్య పిపాసను జాగృతం చేసిన చైతన్యశీలి. విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చి, ప్రజల గుండెల్లో ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకంగా విప్లవ జ్వాలల ను రగిలించిన విప్లవ మూర్తి. భారత స్వాతంత్ర్యో ద్యమములో పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవ కారులలో ఆయన ఒకడు. ఆయనే భరతమాత ముద్దుబిడ్డ, షహీద్ భగత్ సింగ్.

భగత్ సింగ్ భగత్ సింగ్ (1907 సెప్టెంబరు 28 -- 1931 మార్చి 23) పూర్వపు పంజాబ్‌లో, ప్రస్తుత పాకిస్తాన్‌లో ఉన్న లాయల్ జిల్లా బంగా సమీపంలోని ఖత్కర్ కలాన్ గ్రామంలోని సంధు ఝాట్ కుటుంబంలో సర్దార్ కిషన్ సింగ్ , విద్యావతి దంపతులకు జన్మించాడు. భగత్ అనే పదానికి "భక్తుడు" అని అర్థం. భగత్ సింగ్ మూడేళ్ళ పిల్లాడిగా ఉన్నప్పుడు తండ్రి కిషన్ సింగ్, భగత్ సింగ్‌ను చంకనెత్తుకొని, కొత్తగా వేస్తున్న తోటను చూడ్డానికి పొలాల్లోకి వెళ్ళాడు. వెంటనే కిందికి దిగిన భగత్ సింగ్ ఆ మట్టిలో ఆడు కుంటూనే చిన్న చిన్న గడ్డిపరకలను నాటడం మొదలు పెట్టాడు. తండ్రి "ఏం చేస్తున్నావ్ నాన్నా" అని ప్రశ్నిస్తే, భగత్ సింగ్ "తుపాకులు నాటుతున్నా" అని బదులిచ్చాడు. భవిష్యత్తుకు బాల్యం మొలకలు వేసే వయస్సులో తుపాకులను మొలకెత్తించాలని యోచించడం ఆయన వ్యక్తిత్వానికి మచ్చుతునక.

ప్రాథమిక విద్యను స్వగ్రామంలోనే పూర్తిచేసిన భగత్, ఉన్నత విద్యాభ్యాసం కొరకు లాహోర్ చేరాడు. అక్కడ లాలాలజపతి రాయ్, భాయ్ ప్రేమానంద్ వంటి అగ్రశ్రేణి స్వాతంత్ర్య సమరయోధులు బోధన చేస్తున్న 'నేషనల్ కాలేజ్' లో చదవడం భగత్ ను విప్లవకారుడిగా తీర్చి దిద్దాయి.

13 ఏళ్ల ప్రాయంలోనే మహాత్మా గాంధీ సహాయ నిరాకరణో ద్యమానికి సింగ్ ప్రభావితు డయ్యాడు. ఆ సమయంలో బ్రిటీష్ ప్రభుత్వానికి ఎదురు తిరిగిన భగత్ ప్రభుత్వ పాఠశాల పుస్తకాలు, బ్రిటీషు దిగుమతి దుస్తులను తగుల బెట్టడం ద్వారా గాంధీ సిద్ధాంతాలను అనుసరించాడు.

భారత దేశానికి వచ్చిన సైమన్ కమిషన్లో ఒక్క భారతీయుడైనా లేనందుకు నిరసనగా, ఉద్యమంలో
లాల్‌జీ కీలక పాత్ర వహించి, సైమన్ కమిషన్‌ను బహిష్కరించాలి అంటూ పంజాబ్ అసెంబ్లీలో ఆయన తీర్మానం పెట్టి గెలిపించారు. ఇది ప్రభుత్వానికి కంటగింపుగా మారింది. అక్టోబర్ 30, 1928న ఆ కమిషన్ లాహోర్ రాగా, లాల్‌జీ కూడా అహింసతో, మౌనంగా సైమన్ వ్యతిరేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మౌనంగా ఉద్యమిస్తున్న వారిపైన కూడా లాఠీ చార్జికి ఆదేశించాడు పోలీసు సూపరింటెండెంట్ జేమ్స్ ఏ స్కాట్. తను స్వయంగా లాల్‌జీ మీద దాడి చేసి, లాల్‌జీ ఛాతీ మీద లాఠీతో స్కాట్ తీవ్రంగా కొట్టాడు. ఆ దెబ్బలతోనే లాల్‌జీ నవంబర్ 17న చనిపోయారు.

ఈ సంఘటనను కళ్లారా చూసిన భగత్ సింగ్ ప్రతీకారం తీర్చు కోవాలని నిర్ణయించు కున్నాడు. పోలీసు అధికారి స్కాట్‌ను హత మార్చడానికి విప్లవ కారులు శివరామ్ రాజ్‌గురు, జై గోపాల్, సుఖ్‌దేవ్ థాపర్‌లతో ఆయన చేతులు కలిపాడు. డీఎస్పీ జే. పీ. సాండర్స్ కనిపించినప్పుడు పొరపాటుగా స్కాట్ అనుకుని, జైగోపాల్ ఆయన్ను కాల్చమంటూ సింగ్‌కు సంకేతా లిచ్చాడు. ఫలితంగా స్కాట్‌కు బదులు సాండర్స్ హతమయ్యాడు.

లాలా లజ్‌పత్ రాయ్ మరణం, సాండర్స్ హత్యల తరువాత 1928లో భారత్ లోని వర్తమాన రాజకీయ పరిస్థితిపై నివేదికను కోరుతూ సర్ జాన్ సైమన్ నేతృత్వంలో బ్రిటీష్ ప్రభుత్వం ఒక కమిషన్‌ను ఏర్పాటు చేసింది.

ఫిరోజ్ పూర్లో బ్రిటిష్ పోలీసు అధికారి జె.పి.సాండర్స్ ను హత మార్చినందుకు గాను వారికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు.

భగత్ సింగ్ మరణం భారత స్వాతంత్ర్యోద్యమ కొనసాగింపుకు సాయపడేలా వేలాది మంది యువకుల్లో స్ఫూర్తిని నింపింది. ఆయన ఉరి అనంతరం ఉత్తర భారతాన పలు ప్రాంతాల్లో బ్రిటీష్ ప్రభుత్వమునకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు వెల్లువెత్తాయి.

రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

సాంస్కృతిక పునరుజ్జీవానిక

అంకితమైన ఆదిరాజు

సెప్టెంబర్ 28... ఆదిరాజు వీరభద్రరావు వర్ధంతి

తెలంగాణలో విద్యావైజ్ఞానిక రంగాల అభివృద్ధికీ, సాంస్కృతిక పునరుజ్జీవనానికీ నిరంతరం కృషి చేసిన వైతాళికుడు, ప్రసిద్ధ రచయిత, చరిత్రకారుడు ఆదిరాజు వీరభద్రరావు. తెలంగాణ ప్రాంతపు చరిత్ర, సంస్కృతిపై విశేష పరిశోధన చేసిన గొప్ప బాషా శాస్త్రవేత్త. ఆయన సంగ్రహాంధ్ర విజ్ఞానకోశ నిర్మాతగా, శాసన పరిశీలకునిగా, బాలవాఙ్మయ కర్తగా, ఉత్తమ అధ్యాపకునిగా, తెలంగాణ సాంస్కృతిక వికాస చరిత్రలో సుస్థిర స్థానం సంపాదించు కున్నారు. శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయంలో గ్రంథాలయ అధికారిగా, కార్యదర్శిగా, అధ్యక్షులుగా పనిచేశారు. విజ్ఞాన చంద్రిగా గ్రంథమాల కార్యాలయ ప్రముఖులుగా, ఆంధ్ర జనసంఘ కార్యవర్గ సభ్యులుగా, లక్ష్మణరాయ పరిశోధకమండలి కార్యదర్శిగా, ఆంధ్ర సారస్వతపరిషత్తు స్థాపక సభ్యులుగా, ఆంధ్ర చంద్రికా



గ్రంథమాల ప్రధాన సంపాదకులుగా, విజ్ఞానవర్ధినీ పరిషత్తు సభ్యులుగా, సంగ్రహాంధ్ర విజ్ఞానకోశ ప్రధాన సంగ్రాహకులుగా, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ విశిష్ట సభ్యులుగా. బహుముఖ సేవలను అందించారు.

ఆదిరాజు వీరభద్రరావు (16. 11. 1892 – 28. 9. 1973) 1892 నవంబర్ 16న ఖమ్మం జిల్లా దెందుకూరులో వెంకమ్మ, లింగయ్య పంతులకు జన్మించారు. తల్లి దండ్రులు చిరుప్రాయం లోనే మరణించగా, శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం వ్యవ స్థాపకులైన రావిచెట్టు రంగారావు ఆదిరాజును చేరదీశారు. దాంతో హైదరా బాదులోని చాదర్‌ఘాట్ హైస్కూలులో మెట్రిక్ చదివారు. 1901లో కొత్తగా స్థాపించిన శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయం నిర్వహణలో భాగస్వామ్యం వహించే అవకాశం వీరభద్రరావు లభించింది. శ్రీ కృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయం గ్రంథాలయానికి తొలి గ్రంథపాలకులుగా ఆదిరాజు వీరభద్రరావు నియమితులైనారు. విఖ్యాత పరిశోధకులు కొమర్రాజు వెంకటలక్ష్మణ రావు హైదరా బాదులో 1905లో విజ్ఞాన చంద్రికా గ్రంథమాలను స్థాపించారు. ఆదిరాజు దానిలో సహాయకునిగా చేరారు. స్థానిక అననుకూల పరిస్థితుల వల్ల కొమర్రాజు విజ్ఞాన చంద్రికా గ్రంథమాలను 1908లో బ్రిటీషాంధ్ర రాజధాని మద్రాసు (నేటిచెన్నై)లు తరలించిన తరుణంలో, లక్ష్మణరావు విజ్ఞప్తి మేరకు వీరభద్రరావు కూడా మండలిలో పనిచేయటానికి మద్రాసు వెళ్ళారు. 1914 లో విజ్ఞాన చంద్రికా గ్రంథమాల హైదరాబాదుకు మారడంతో ఆదిరాజు వారు తిరిగి హైదరాబాదుకు చేరుకున్నారు. 1914లో హైదరాబాదుకు తిరిగివచ్చి మహబూబ్ కళాశాలలో తెలుగు ఆచార్యునిగా నియమితుడయ్యారు. ఆ తరువాత ఛాదర్‌ఘాట్ ఉన్నత పాఠశాలలోనూ, నారాయణ గూడలోని బాలికోన్నత పాఠశాలలోనూ తెలుగు పండితులుగా పనిచేశారు. మఠ్రి చెన్నారెడ్డి ఇతని శిష్యులలో ప్రముఖుడు. 1914 నుండి 1921 దాకా చాదర్‌ఘాట్ హైస్కూలులో ఆతర్వాత 1949 నుండి 1953 దాక నారాయణ గూడా బాలికోన్నత పాఠశాలలో పనిచేశారు. ఆ తర్వాత సంగ్రహాంధ్ర విజ్ఞాన కోశానికి ప్రధాన సంగ్రాహకులుగా వ్యవహరించారు.

1921లో తెలంగాణ సాహితీ సాంస్కృతిక వికాసానికై ఆంధ్ర పరిశోధక మండలి స్థాపించి నప్పుడు దానికి కార్యదర్శిగా ఆదిరాజు పనిచేశారు. ఆ సంస్థ తెలంగాణ లోని పలు చారిత్రక ప్రదేశాలు, శిలా శాసనాలు, తాళపత్ర గ్రంథాలు సేకరించి "తెలంగాణ శాసనాలు" పేరిట పెద్ద గ్రంథాన్ని ప్రచురించుటలో ఆదిరాజు కృషి అసమానమైనది.

ఆదిరాజుకు బాగా పేరు తెచ్చిన గ్రంథాల్లో ప్రాచీనాంధ్ర నగరములు , మన తెలంగాణా అనేవి ప్రధానమైనవి. అలంపురం, ఆనెగొంది, కళ్యాణి, కొండాపురం, కొలనుపాక, గోలకొండ,పానుగల్లు, ప్రతిష్ఠానం, బోనగిరి, రాచకొండ, వరంగల్లు, వేల్పుగొండ అనే ప్రసిద్ధ నగరాలకు సంబంధించిన పూర్వరాజుల, రాణుల, మంత్రుల, శిల్పుల, గాయకుల, కవుల జీవిత చారిత్రక విశేషాలతో పాటు భౌగోళిక, సాంఘిక ఆర్థిక మత విషయాలను, ఆ పట్టణాల పతన హేతువులను నిష్పక్షపాతంగా వివేచించి ఎన్నో అపూర్వ విషయాలను వెలుగులోనికి తెచ్చారు.

నాణెములను గురించి, చరిత్ర పునర్నిర్మాణంలో వాటి పాత్ర గురించి వివరిస్తూ భారతదేశంలో అతి ప్రాచీన నాణేలు తొలిసారిగా తెలంగాణ ప్రాంతమైన కరీంనగర్ లో దొరికాయని, నాణేలు ముద్రించే టంకసాలలు సైతం తెలంగాణలో ఉండేవని ఒకటి కొండాపూర్‌లో, రెండవది కోయిలకొండలో ఉండేదని చారిత్రకాధారాలతో నిరూపించారు.

ఆదిరాజు ఆనాడు పేర్కొన్న కొన్ని తాళపత్రగ్రంథాలు – శ్రీకృష్ణ శతానందీయం, తాలాంక నందినీ పరిణయం, దశరథరాజ నందినీ పరిణయం లాంటి కావ్యాలు పండిత పరిష్కృతాలయి వెలుగులోకి వచ్చాయి.

తెలంగాణకు సంబంధించిన విభిన్న అంశాలను సత్య దృష్టితో పరిశీలిస్తూ వెలువరించిన గ్రంథం "మన తెలంగాణం". ఆదిరాజు వారికి బాగా పేరు తెచ్చిన మరో గ్రంథం "షితాబుఖాన్ లేక సీతాపతిరాజు" చరిత్ర. 68 గ్రీకు పురాణ దేవతలకు సంబంధించిన కథలను, హిందూ దేవతలతో పోల్చి బాలురకీ అర్థమయ్యే రీతిలో సులభ వ్యావహారిక శైలిలో "గ్రీకు పురాణ కథలు" పేరుతో ప్రచురించారు.

విద్యార్థుల కోసం రఘునాథ నాయకుడు, మార్కోపోలో, మీరాబాయి, శ్రీహర్షుల సంక్షిప్త జీవిత చరిత్రలు ప్రచురించారు. జానపద సాహిత్యం, గ్రామనామాలు, వ్యక్తి చరిత్రలు, శాసనాలు, చరిత్రలు, దర్శనీయ స్థలాలు, సంస్కృతి సంబంధాలు, ఆచార వ్యవహారాలు, సామెతల జాతీయాల వివరణ, మహబూబునగర్, మెదక్, నల్లగొండ లాంటి వివిధ జిల్లాల స్వరూప స్వభావాల గురించిన వ్యాసాలు, వంటి ఎన్నో పరిశోధనాత్మక విశ్లేషణలు చేసారు.

దక్కన్ రేడియోలో మొదటి సారి తెలుగులో ప్రసంగించిన వ్యక్తి ఆదిరాజు కావడం విశేషం. దాదాపు నూట యాభై రేడియో ప్రసంగాలు చేశారు. హైదరా బాదులో ఆ కాలంలో వెలసిన ప్రతీ సాహిత్య సాంస్కృతిక సంస్థకు వెన్నుదన్నుగా నిలిచిన ఆదిరాజు 1973 సెప్టెంబర్ 28న ఈ లోకాన్ని వదిలి వట్టటళ్ళారూ

రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

ప్రాణాంతకం జలభీతి వ్యాధి

సెప్టెంబర్ 28... ప్రపంచ ర్యాబీస్ దినోత్సవం



ర్యాబీస్ అనేది ఒక వైరస్ వల్ల సంభవించే ఒక వ్యాధి, ఇది వ్యాధి సోకిన జంతువు యొక్కలాలాజలశీ ద్వారా వ్యాపి స్తుంది. ర్యాబీస్ వ్యాధిని వ్యాపింపజేయు అనేక వాహకాలు ఉన్నాయి. ఎక్కువ గా కుక్కలు మరియు గబ్బిలా లు. వైరస్ ఒక కాటు ద్వారా లేదా వ్యాధి సోకిన జంతువు యొక్కలాలాజలం ఒక గాయం కలిగిన చోట తాకినా సంక్రమిం చ వచ్చు. ఒకసారి సంక్రమించి నప్పుడు, వైరస్ శరీరంలో ప్రవేశిస్తుంది మరియు నాడీ వ్యవస్థపై దాడి చేసి కోమాకు దారి తీస్తుంది మరియు సరియైన చికిత్స చేయకపోతే చివరకు మరణానికి దారి తీస్తుంది. ర్యాబీస్‌లో రెండు రకాల ఉన్నాయి -- అధిక కోపం మరియు పక్షవాతం. ర్యాబీస్ యొక్కప్రధాన లక్షణాలు కాంతి కి తట్టుకోలేక పోవడం, నొప్పి, కండరాల స్పందనలు, చొంగ కార్చడం (అధిక – లాలాజలం, నీటిని చూసి భయపడటం. వ్యాధి యొక్కతదుపరి దశలలో, పక్షవాతం, కోమా సాధారణంగా సంభవిస్తాయి. ప్రపంచంలోని అనేక దేశాలలో రాబిస్ ఒక ముఖ్యమైన ఆరోగ్య సమస్యగా మిగిలి పోయింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ 18 నిర్లక్ష్యం చేసిన ఉష్ణమండల వ్యాధులలో ఇది ఒకటిగా జాబితా చేయబడింది.

రాబిస్ దాదాపు ఎల్లప్పుడూ ప్రాణాంత కం. ఇది ఏదైనా వ్యాధి యొక్క అత్యధిక మరణాల రేటులో ఒకటి. ఏదేమైనా, రాబిస్ 100% నివారించ దగినది. క్రూరమైన కుక్కకాటు వలన సంభవించే మానవ మరణాల లో 99% పైగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో జరుగు తున్నాయి. రాబిస్ గురించి ప్రపంచ అవగాహన పెంచడా నికి, ప్రమాదంలో ఉన్న వర్గాలలో వ్యాధిని ఎలా నివారించాలో సమాచారం అందించడానికి మరియు రాబిస్ నియంత్రణలో పెరిగిన ప్రయత్నాలకు మద్దతు ఇవ్వడానికి 2007 లో ప్రపంచ రాబిస్ దినోత్సవం ఏర్పాటు చేయబడింది. ఇది ఏటా సెప్టెంబర్ 28 న జరుగుతుంది. అంతర్జాతీయ ప్రభుత్వ సంస్థలు, విద్యావేత్తలు, ఎన్జిఓలు మరియు వ్యాక్సిన్ తయారీదారుల నెట్‌వర్క్ 2011 లో చేసిన సమీక్షలో రాబిస్ నివారణకు సహాయ పడటా నికి, ప్రమాదకర వర్గాలను లక్ష్యంగా చేసుకుని, జంతు ఆరోగ్య కార్యకర్తలు, ప్రజారోగ్య అభ్యాసకులు, ప్రభుత్వాలు, ముఖ్య అభిప్రాయ నాయకులు ప్రపంచ రాబిస్ దినోత్సవాన్ని ఉపయోగకరమైన సాధనంగా గుర్తించారు. మొదటి రాబిస్ వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసిన ఫ్రెంచ్ రసాయన శాస్త్రవేత్త మరియు మైక్రోబయాలజిస్ట్ లూయిస్ పాశ్చర్ మరణించిన సందర్భాన్ని సెప్టెంబర్ 28 కూడా సూచిస్తుంది. 59,000 మంది ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా వ్యాధి మరణి స్తున్నారు. సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ , యునై టెడ్ స్టేట్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ (యుఎస్డిఎ)తో సహా ప్రధాన ఆరోగ్య సంస్థలు, ప్రపం చ ఆరోగ్య సంస్థ (ఔనూ), వరల్డ్ ఆర్గనైజేషన్ ఫర్ యాని మల్ హెల్త్ (ూ×ఙు), ఐక్యరాజ్య సమితి యొక్క ఆహార మరియు వ్యవసాయ సంస్థ (ఖీూూ), 2030 నాటికి కుక్కల ద్వారా వ్యాపించే రాబిస్ నుండి మానవ మరణాలను తొలగిస్తా మని ప్రతిజ్ఞ చేశారు. రేబీస్ ను పిచ్చికుక్కవ్యాధి, జలభీతి వ్యాధి (ఎఎతీశీజూష్ణశీఎఱు) అని కూడా అంటారు. ఇది క్షీరదాలకు చెందిన జంతువుల నుండి జంతువులకు వ్యాపించే ఒక వైరల్ వ్యాధి. ఉదాహర ణకు కుక్కలు, నక్కలు, తోడేళ్లు, పిల్లులు, ఎలుగు బంట్లు, కోతులు, తదితర కార్నివరస్ (ఎ్ఱతీఅఱజుతీశీబం) తదితర జబ్బుతో ఉన్న జంతువు మనిషికి కరిచినచో ఈ వ్యాధి మనుషులలో వ్యాప్తి చెందును. జంతువులలో నైనా, మనుషులలో నైనా ఈ వ్యాధి కనిపిస్తే చని పోవడము తప్ప మందులేదు. పిచ్చికుక్క కరిచిన వెంటనే టీకాలు (వ్యాక్సిన్) వేసుకుంటే ప్రమాదమేమీ ఉండదు. నూటికి నూరుపాళ్లు సురక్షితము.

రేబీస్ నరాలకు, మెదడుకు సంబంధించిన వ్యాధి. మెదడులో 'ఎన్–సెఫలైటిస్' అనే ఇన్ఫమేషన్ లక్షణాలను కలుగజే యును. మిగతా ఏ వైరస్ వ్యాధి వలనైనా ఈ ఎన్–సెఫలైటిస్ లక్షణాలు కనిపించ వచ్చును. హెర్పీస్ వైరస్, ఎంటిరో వైరస్, ఆర్బో వైరస్, ముఖ్యముగా హెర్పెస్ సింప్లెక్స్టైప్ 1, వేరిసెల్లా జోస్టర్, మొదలగునవి. కొన్ని లేబొరేటరీ పరీక్షల వలన తేడాను కనిపెట్టాలి. ఏ క్షీరదమైనా, మానవులతో కలిపి ఈ వ్యాధికి గురి కావచ్చును. ఈ వైరస్ ఉన్న జంతువు ఇతర జంతువులను, మనుషులను కరడం వలన ఒకరి నుండి ఇంకొకరికి ఈ వ్యాధి వ్యాపిం చును. కొన్ని సమయాలలో గాలిలో (ూవతీశీంశీశ్రీ) ఈ వైరస్ ఎగిరి వ్యాపించే అవకాశమూ ఉంది. గబ్బిలాలు కరడం ద్వారానే ఈ జబ్బు సోకే అవకాశము చాలా ఎక్కువ. మనుషుల నుండి మనుషులకు కరుచుట వలన, కొంతమేరకు చర్మం లేదా కార్నియా ట్రాన్స్ – ప్లాంటేషన్, ముద్దుల వలన వ్యాపించే అవకాశమూ ఉంది.

జబ్బుతో బాధ పడుతున్న ఏ జంతువైనా మనుషులకు కరిస్తే రేబీస్–వైరస్ బాహ్య నాడీ మండలము ద్వారా కేంద్రనాడీ మండలం చేరి వ్యాధి లక్షణాలు కలుగ జేయును. ఇలా జరుగ డానికి పట్టే కాలము 9 రోజుల నుండి 90 రోజులలో జరుగును, దీనినే ఇంకుబేషన్ కాలము అంటాము. మన శరీరము పై మెదడుకు ఎంత దగ్గరగా కరిస్తే అంత తొందరగా వ్యాధి మెదడుకు చేరే అవకాశ ముంది. గాభరాగా ఉండడం, తికమక పడడం (ఖీశీఅటఅంఅశీఅ) మితిమీరిన భయము, భయంకర మైన చూపు, తనదైన లోకములో విహరించ డం, నోటి వెంబడి లాలాజలం కారడం, గొంతు నొప్పి, ఏమీ మింగలేక పోవడం, నీటిని, ద్రావకాలను చూస్తే భయ పడడం (ణబవ్ శీ ష్ణతీశీఖ్ ఎబంఎశ్రీవంూజుంఎ). ఈ లక్షణాలు ముదిరి, గొంతు కండరాలు పెరాలసిస్ కి గురియై మనిషి ఏమీ తినలేక కోమాలోకి పోయి చని పోవును. జబ్బు లక్షణాలు కనిపించిన 2 నుండి 10 రోజులలో చని పోవును. ఒక వేళ అరుదుగా బ్రతికినా మెదడు దెబ్బతిని పిచ్చి వాడుగా బ్రతుకును.

మనుషుల లోను, జంతువుల లోను ఈ వ్యాధి రాకుండా టీకా మందు వేసుకొని కాపాడు కోవచ్చు. 1885 లో లూయిస్ పాశ్చర్, ఇమిలె రౌక్స్ ఈ వాక్సిన్ ని కనుగొన్నారు. దీనినిూా=ఎ (ూూత్అ ూుఎఅం ఱుఎఎఅఅవ) అంటాము. దీనిని మొదట 9 సంవత్సరాల బాలుని (జోసెఫ్ మైస్టర్) పై 1885 జూలై 06 లో ఉపయోగించారు. రేబీస్ వైరస్ క్రిములను జంతువుల (గొర్రె) మెదడు కణాలలో ప్రయోగ శాలలో పెంచి వాటిని నిర్జీవము చేసి శుద్ధిచేసి తగినటువంటి ద్రావకములో నిలువచేసి సుబ్కుటేనియస్ గా ఇంజక్షన్ చేస్తారు. ఈ పాత వాక్సిన్ వల్ల పోస్టు వాక్సినేషన్ ఎన్సెఫలైటిస్ అనే సీడు ఎఫక్ట్ ఊన్నందున రాను రాను హూమన్ డిప్లోయిడ్ సెల్ వాక్సిన్ 1967 లో తయారవడం మొదలైనది. తరువాత చిక్ ఎంబ్రియో, డక్ ఎంబ్రియో, ఆ తరువాత వెరో సెల్ కల్చర్ ద్వారా కోతి మూత్రపిండాల కణాల కల్చర్ ద్వార, పూరిఫైడ్ వెరోసెల్ రేబీస్ – వాక్సిన్ తయారవు తుంది.

ఎక్కువగా పెంపుడు జంతువులతో గడిపే వారు, పశు వైద్యులకు, పశువైద్య సిబ్బందికి, జంతు ప్రదర్శన శాలలో పనిచేసే వారికి రేబీస్ ఎక్కువగా వున్న ప్రదేశాలలో తిరిగేవారికి ఇవ్వాలి. వీరోసెల్ కల్చర్ వాక్సిన్ 1వ,7వ,14వ రోజులలో 3 వాక్సిన్లు తీసుకొని, ప్రతి సంవత్సరము 1 డోసు బూస్టర్ డొసుగా తీసుకోవాలి. ఇలా చేయడం వలన ఎటు వంటి ప్రమాదము ఉండదు. ఈ కుక్క కాటు (ఏ జంతువైనా సరే) మూడు రకాలు మైల్డ్, మోడరేట్, సివియర్. ఏది ఏమైనా కరిచిన చోట సబ్బుతో బాగా కడగాలి, యాంటిసెప్టిక్ లోషన్ రాయాలి. గాయము బాగా ఎక్కువైనా కుట్లు వేయ కూడదు, వేసితే వైరస్ క్రిములు కుట్లు లోపల ఉండిపోయి జబ్బు ఎక్కువ అవడానికి ఆస్కార ముంటుంది. రోజూ క్లీనింగ్ చేసుకోవడం మంచిది. సివియర్ కాటు అయితే గాయము చుట్టూ పాసివ్ వాక్సిన్ ఇంజక్షన్ చేయాలి. నొప్పి తగ్గడానికి డాక్టర్ సలహా మేరకు నొప్పిని తగ్గించే మాత్రలు వాడాలి. గాయము చీము పట్టకుండా యాంటి బయోటిక్సు వాడాలి. వాక్సిన్ ఇచ్చే ముందు అయా జంతువులు 10 రోజులు నిజముగా రేబీస్ అయినదో కాదో పరిశీలనలో వుంచాలి. ప్రస్తుతం మార్కెట్ లో 5 నుండి 6 రకాల వాక్సిన్లు దొరుకు తున్నాయి. కుక్కపిచ్చి ప్రవర్తన చూడాలి. సొంగ కార్చు చున్నదేమో చూడాలి. గజ్జి వగైరా వున్నాయేమో చూడాలి. పెంచిన కుక్కా, వూర కుక్కా అడిగి తెలుసుకోవాలి. తెలిసి ప్రతి పిచ్చి కుక్క కాటుకి పూర్తి కోర్సు ఇంజక్షన్లు వేసుకోవాలి.

వాక్సిన్ తీసికోని కేసులలో రేబీస్ వ్యాధి పూర్తిస్థాయిలో వచ్చి మనిషి చనిపోవును. ఈ వ్యాధికి చికిత్స లేదు.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

నిస్వార్థ సేవకుడికి దక్కిన అరుదైన గౌరవం



- డాక్టరేట్ పొందిన ఇమ్మడి సతీష్
- ఊపిరి ఉన్నంతవరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తా
- తెలంగాణ యువత రాష్ట్ర అధ్యక్షులు ఇమ్మడి సతీష్



జమ్మికుంట, సెప్టెంబర్ 27 (సింగిడి) : జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ కాలనీకి చెందిన తెలంగాణ యువత రాష్ట్ర అధ్యక్షులు ఇమ్మడి సతీష్ కు అరుదైన గౌరవం దక్కింది. నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తూ కష్టాలలో ఉన్న వారికి అండగా నిలిచిన యువ నాయకుడికి ఆదివారం బెంగళూర్ లో సతీష్ చేసిన సేవలను గుర్తించి డాక్టరేట్ ప్రధానం చేశారు. ఆసియా ఇంటర్నేషనల్ రీసెర్చ్ కల్చరల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఇమ్మడి సతీష్ కు డాక్టరేట్ ప్రధానం చేశారు. ఆదివారం బెంగళూరులో జరిగిన ఒక కార్యక్రమంలో సతీష్ అందించిన సేవలను దృష్టిలో పెట్టుకొని ఆయనకు డాక్టరేట్ అందించి సత్కరించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలబడుతూ వారికి బాసటగా నిలబడి వారికి అందించిన సేవలను గుర్తించి తనకు డాక్టరేట్ ప్రధానం చేయడం తనపై మరింత బాధ్యత పెరిగిందని భవిష్యత్తులో ఇదే ఉత్సాహంతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని సతీష్ పేర్కొన్నారు. సాధారణ కుటుంబంలో పుట్టిన నాకు కష్టాల విలువ తెలుసునని కరోనా లాంటి కష్ట కాలంలో కూడా ఎంతోమందికి చేయూతను అందించి ఎన్నో కుటుంబాలకు అండగా నిలిచానని పేర్కొన్నారు. గతంలో జమ్మికుంట మున్సిపాలిటీలో కురిసిన భారీ వర్షాల సమయంలో లోతట్టు ప్రాంతాలలో పర్యటించి వరద నీటిలో నష్టపోయిన కుటుంబాలకు నిత్యవసర సరుకులను అందించడం జరిగిందని తెలిపారు. ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని చేసిన సహాయం చెప్పడం తనకు అలవాటు లేదని తాను చేసిన సేవలను గుర్తించి ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ వారు అందించిన ఈ డాక్టరేట్ తో నా బాధ్యత మరింత పెరిగిందని తనకు ఈ అవకాశం కల్పించిన యూనివర్సిటీ వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని సతీష్ తెలిపారు.

ఘనంగా రెండవ సర్వసభ్య సమావేశం

నూతన అధ్యక్షుడిని శాలువాతో సత్కరించిన సర్పంచ్ పెంచల కిషన్‌రావు



మానకొండూర్, సెప్టెంబర్27(సింగిడి): రంగపేట గ్రామంలో రెండవ సర్వసభ్య సమావేశాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన ముద్దసాని శ్రీనివాస్ రెడ్డిని వెల్లి సర్పంచ్ పెంచల కిషన్ రావు శాలువాతో సత్కరించి, ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సంఘ అధ్యక్షుడు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత పాలకవర్గం అవలంబించిన విధానాల వల్ల సహకార సంఘం తీవ్ర నష్టాల ఊబిలో కూరుకుపోయిందని ఆరోపించారు. ఈ నష్టాల నుంచి సంఘాన్ని గట్టెక్కించి, లాభాల బాటలో నడిపించడమే తమ నూతన పాలకవర్గం యొక్క ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. సంఘం అభివృద్ధి సాధించాలంటే రైతులందరి సహకారం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ నూతన కమిటీకి, సమావేశానికి పూర్తిస్థాయిలో సహకరించిన పాలకవర్గ సభ్యులందరికీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సర్వసభ్య సమావేశానికి సంఘ సభ్యులతో పాటు, గ్రామ ప్రజలందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సమావేశం ముగిసిన అనంతరం విచ్చేసిన గ్రామ ప్రజలకు, సభ్యులకు భోజన వసతి ఏర్పాటు చేశారు.

బండెల మహేందర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



మానకొండూర్, సెప్టెంబర్27(సింగిడి): ఇటీవల మాతృవియోగానికి గురైన అన్నారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండెల మహేందర్‌ను మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. మహేందర్ తల్లి బంజారా లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆదివారం అన్నారం గ్రామానికి వెళ్లారు. ఈ సందర్భంగా మహేందర్‌ను పరామర్శించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. లక్ష్మి మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట మానకొండూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, పార్టీ నాయకులు, అన్నారం సర్పంచ్ బోట్ల కిషన్, మర్రి ఓదెల యాదవ్, రామిడి తిరుమల్‌రెడ్డి,లలితపూర్ ఉప సర్పంచ్ మర్రి కుమారస్వామి,గుడాల మహేందర్, రామి లక్ష్మయ్య,రామస్వామి, సంతు తదితరులు పాల్గొన్నారు.

విలువల పరిరక్షణకు ప్రవక్త జీవితం ఆదర్శం

సీరత్ ప్రదర్శనలో 50 స్టాల్లను సందర్శించిన సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి



కరీంనగర్, సెప్టెంబర్ 27 (సింగిడి) : ఆధునిక సమాజంలో పెరుగుతున్న నేరాలు, మాదకద్రవ్యాల వ్యసనం, సైబర్ మోసాలు, మహిళలపై అఘాయిత్యాలను అరికట్టి మానవీయ, నైతిక విలువలను పెంపొందించేందుకు నిర్వహిస్తున్న సీరత్ ప్రచారం దోహదపడుతుందని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. జమాత్-ఎ-ఇస్లామీ హింద్ కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "సీరత్ ప్రచారం 2026 లో భాగంగా ఏర్పాటు చేసిన ప్రదర్శనను ఆయన సందర్శించారు. ప్రదర్శనలో ఏర్పాటు చేసిన 50 స్టాల్లను పరిశీలించారు. ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రవక్త ముహమ్మద్ ఆదర్శ జీవితంలోని శాంతి, నైతికత, సమానత్వం, సామాజిక న్యాయం వంటి విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జమాత్-ఎ-ఇస్లామీ హింద్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. సమాజంలో మానవీయ విలువలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. అనంతరం జమాత్-ఎ-ఇస్లామీ హింద్ ప్రతినిధులు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు.

చారిత్రక ప్రదేశాల సందర్శనతో అవగాహన పెరుగుతుంది

- ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లో 2కే పరుగు
- తెలంగాణ దర్శిని కార్యక్రమాలు
- అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి



కరీంనగర్, సెప్టెంబర్28(సింగిడి): చారిత్రక ప్రదేశాలను ప్రత్యక్షంగా సందర్శించినప్పుడే వాటి చరిత్ర, సంస్కృతి, ప్రత్యేకతలను మరింత లోతుగా అర్థం చేసుకోగలమని అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం కరీంనగర్‌లో నిర్వహించిన 2కే పరుగు, తెలంగాణ దర్శిని కార్యక్రమాలను అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, అటవీశాఖ అధికారి సత్యనారాయణ ప్రారంభించారు. తెలంగాణ దర్శినిలో భాగంగా క్రీడా పాఠశాల విద్యార్థులు డీర్ పార్క్, పురావస్తు మ్యూజియాన్ని సందర్శించారు. సుమారు 100 మంది విద్యార్థులు, కోచ్‌లు, అధ్యాపకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, పుస్తకాల్లో చదివిన చరిత్రను ప్రత్యక్షంగా ప్రదేశాలను సందర్శించడం ద్వారా మరింత స్పష్టంగా తెలుసుకోవచ్చన్నారు. కట్టడాలు, మ్యూజియాల్లోని వస్తువులను చూడటంతో పాటు వాటి వెనుక ఉన్న చరిత్ర, అప్పటి ప్రజల జీవన విధానాన్ని తెలుసుకోవాలని విద్యార్థులకు సూచించారు. సమీపంలోని పర్యాటక ప్రదేశాలను సందర్శించి, అక్కడ తెలుసుకున్న విషయాలను కుటుంబ సభ్యులు, స్నేహితులతో పంచుకోవాలని కోరారు. అటవీశాఖ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ, అటవీ సంపద, వన్యప్రాణులు పర్యావరణ సమతుల్యతకు ఎంతో కీలకమన్నారు. డీర్ పార్క్ వంటి ప్రదేశాల సందర్శనతో విద్యార్థులకు ప్రకృతి, వన్యప్రాణుల సంరక్షణపై అవగాహన పెరుగుతుందని తెలిపారు. అటవీ సంపదను కాపాడుకుంటూనే పర్యావరణ పర్యాటకాన్ని అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. పర్యాటక అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతి ప్రాంతానికి ప్రత్యేకమైన చరిత్ర, సంస్కృతి ఉంటాయని, దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగా ఉన్న పర్యాటక, వారసత్వ ప్రదేశాలను సందర్శించడం ద్వారా ఎన్నో విషయాలు తెలుసుకోవచ్చన్నారు. అనంతరం విద్యార్థులు ఉత్సాహంగా 2కే పరుగులో పాల్గొని, డీర్ పార్క్, పురావస్తు మ్యూజియాన్ని సందర్శించారు. కార్యక్రమంలో స్కైలైన్ గోపి, శ్రీవాస్తవ, క్రీడా సహాయ నిర్వాహకుడు రమేష్, కోచ్‌లు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రధానిమోదీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా రక్తదాన శిబిరం

భారీగా తరలివచ్చిన బిజెపి శ్రేణులు..



జమ్మికుంట, సెప్టెంబర్ 27 (సింగిడి) : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా జమ్మికుంట పట్టణ, జమ్మికుంట రూరల్, ఇల్లందకుంట, వీణవంక ప్రాంతాల బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రజా సేవలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, యువకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రక్తదానం అత్యంత గొప్ప సామాజిక సేవ అని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఎంతోమంది ఇబ్బందులు పడుతున్నసేపథ్యంలో రక్తదాన శిబిరాలను నిర్వహించడం ద్వారా రక్త నిల్వలను పెంచేందుకు, అవసరమైన వారికి సకాలంలో రక్తం అందించేందుకు సహకారం అందించినట్లవుతుందని తెలిపారు. ఒక వ్యక్తి చేసే రక్తదానం మరొకరి ప్రాణాలను కాపాడే అవకాశం కల్పిస్తుందని పేర్కొన్నారు. సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా ప్రజలకు ఉపయోగపడే అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. యువత పెద్ద సంఖ్యలో రక్తదాన కార్యక్రమంలో పాల్గొని సామాజిక బాధ్యతను చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సంగ నరేష్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొల్కని రాజు పాల్గొన్నారు. అలాగే సీనియర్ నాయకులు శీలం శ్రీనివాస్, టంగుటూరి రాజ్‌కుమార్, బచ్చు శివకుమార్, సీహెచ్. నరసింహరాజు, రాచపల్లి ప్రశాంత్, కైలాకోటి గణేష్, మహేష్, సురేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు. ఇల్లందకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి వెంకటరమణ రెడ్డి, గుత్తికొండ రాంబాబు, ప్రభాకర్, పవన్, జమ్మికుంట రూరల్ మండల అధ్యక్షుడు దొంతరవేన రమేష్, సంపెల్లి సంపత్ రావు, ఆకుషాపూర్ గ్రామ సర్పంచ్ కవిడే కుమార్, ఈశ్వర్, బాలచందర్, హరీష్, కొమ్ము అశోక్, శ్రీధర్, పల్లపు రవి, స్వరూప తదితరులు పాల్గొన్నారు. బీజేవైఎం నాయకులు పంజాల అనిల్, ఆవుల తిరుపతి, తూర్పాటి శంకర్, గండు హరికృష్ణ, సురేందర్ రెడ్డి, గోపి, సాయి, మణి, ఆదిత్య తదితరులతో పాటు ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేశారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరినీ నిర్వాహకులు అభినందించారు. భవిష్యత్‌లోనూ ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని నాయకులు తెలిపారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం

మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్

ఘనంగా లక్ష్మణ్ జయంతి వేడుకలు



జమ్మికుంట, సెప్టెంబర్ 27 (సింగిడి) : స్వాతంత్ర్య సమరయోధుడిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు తెలంగాణ సాధన కోసం పదవులను సైతం త్యాగం చేసిన గొప్ప నాయకుడు కొండ లక్ష్మణ్ బాపూజీ అని మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ అన్నారు. ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, మలిదశ తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శిగా నిలిచిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన సేవలు, పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ దివ్య స్మృతికి ఘన నివాళులు తెలపడం జరిగిందని పేర్కొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని త్వరలోనే కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని పద్మశాలి కుల బంధువులు ఐకమత్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చుంచు రమాదేవి, దిడ్డి రాము,మాజీ జడ్పీటీసీ అరుకాల వీరేశలింగం, బొద్దుల రవీందర్,ఉడుత రమేష్ పద్మశాలి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మృత్యువుతో పోరాడుతున్న మూడేళ్ల పసికందు

- కన్నీటిసంద్రంలో కుటుంబసభ్యులు
- అపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న తల్లిదండ్రులు
- దాతలు సహకరించి ఆదుకోవాలని విజ్ఞప్తి



జమ్మికుంట, సెప్టెంబర్ 27 (సింగిడి) : పలక, బలపం పట్టి బడిబాట పట్టాల్సిన వయసు అది. ఆడుతూ పాడుతూ కళ్లముందు తిరగాల్సిన పసికందు, నేడు ఆస్పత్రి గదిలో వెంటి లేటర్లు, సూదులు, మందుల నడుమ జీవన్మరణ పోరాటం చేస్తున్నాడు. పుట్టుకతోనే వెన్నంటి వచ్చిన కాలేయ సమస్య ఆ పసివాడి భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే స్తుండగా, కళ్లెదుటే ప్రాణాలు గాల్లో కలిసిపోతున్న బిడ్డను చూసి ఆ కన్నపేగు రోదిస్తున్న తీరు చూపరుల చేత కన్నీరు పెట్టిస్తోంది. జూరాబాద్ మండలం శాలపల్లి గ్రామానికి చెందిన జడల సుధాకర్, మౌనిక దంపతుల కుమారుడు దేవా న్ష్ (3). రెండు నెలల క్రితం దేవాన్ష్‌కు తీవ్ర జ్వరం రావడంతో స్థానిక ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరీక్షలు నిర్వహించిన వైద్యులు, ఆ చిన్నారికి పుట్టుకతోనే కాలేయ సంబంధిత (లివర్) తీవ్ర వ్యాధి ఉందని నిర్ధారించారు. ఇప్పటికే రూ. 5 లక్షల వరకు ఖర్చు పెట్టారు. పలు ప్రైవేట్ ఆసుపత్రుల్లో తిప్పినా ఫలితం లేకపోగా, బాలుడి ఆరోగ్యం మరింత క్షీణించింది. పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేర కు బాధితులు హైదరాబాద్‌లోని రెయిన్బో ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన నిపుణులైన వైద్యులు బాలుడు ప్రాణాలతో నిలవాలంటే అత్యవసరంగా 'లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్' (కాలేయ మార్పిడి శస్త్రచికిత్స) ఒక్కటే మార్గమని తేల్చిచె ప్పారు. ఇందుకు దాదాపు రూ. 30 లక్షల వరకు భారీ మొత్తం ఖర్చవుతుందని స్పష్టం చేశారు. యచేసి మా బిడ్డను కాపాడండి.. మీరే మాకు దేవుళ్లు అంటూ ఆ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతూ దాతలను వేడుకుంటున్నారు. దాతలు ముం దుకు వచ్చి ఫోన్ పే, గూగుల్ పే నంబర్: 9949946640 సాయం చేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఏకగ్రీవ నిర్ణయంతో అర్బన్ బ్యాంక్ ఎజెండా ఆమోదం

ముగిసిన సహకార అర్బన్ బ్యాంక్ సర్వసభ్య సమావేశం

సభ్యుల ఏకగ్రీవ ఆమోదంతో బ్యాంకు నిర్వహణకు సంబంధించిన ఎజెండా ఆమోదం

పీఏసీ చైర్మన్ గడ్డం విలాస్‌రెడ్డి



కరీంనగర్, సెప్టెంబర్ 27(సింగిడి): కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ సర్వసభ్య సమావేశం ఆదివారం రెవెన్యూ గార్డెన్స్‌లో పీఏసీ చైర్మన్ గడ్డం విలాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. బ్యాంకు నిర్వహణకు సంబంధించిన ఎజెండాపై చర్చించి, సభ్యుల ఏకగ్రీవ ఆమోదం పొందారు. ఈ నెల 13న నిర్వహించాల్సిన సమావేశానికి అవసరమైన కోరం లేకపోవడంతో సమావేశం వాయిదా పడింది. ముందుగా ప్రకటించిన ప్రకారం తాజాగా నిర్వహించిన సమావేశంలో బ్యాంకు కార్యకలాపాలకు సంబంధించిన అంశాలను ఆమోదించారు. సమావేశంలో మడుపు మోహన్, ముక్కభాస్కర్, ముద్దసాని క్రాంతి, మూల లక్ష్మి, ఈ.లక్ష్మణరాజు, ఏ.విద్యాసాగర్, రేగొండ సందీప్, ఎం.డి. షాముద్దీన్, మంగి రవీందర్, నాగుల సతీష్, మార్కా రాజుతో పాటు బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణ అధికారి నునుగొండ శ్రీనివాస్, పలువురు బ్యాంకు సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళలు స్వయంకృషితో ఆర్థిక స్వావలంబన సాధించాలి

మహిళలకు వృత్తి నైపుణ్య శిక్షణ అందించడం అభినందనీయం

డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు



కరీంనగర్, సెప్టెంబర్27(సింగిడి): మహిళలు ఆత్మవిశ్వాసంతో, స్వయంకృషితో ముందుకు సాగి ఆర్థిక స్వావలంబన సాధించాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. నగరంలో ఆదివారం సక్సెస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యూటీ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన వృత్తి నైపుణ్య శిక్షణ ధ్రువపత్రాల ప్రదానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సునీల్‌రావు మాట్లాడుతూ, సంస్థ నిర్వాహకురాలు స్వప్న గత పదేళ్లుగా సుమారు 2,500 మందికి అందం, అలంకరణ రంగంలో శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి పొందేలా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. తాము ఎంచుకున్న రంగం పై నమ్మకంతో, పట్టుదలతో పనిచేస్తే విజయాన్ని సాధించవచ్చని పేర్కొన్నారు. ఏ రంగంలోనైనా తక్షణ విజయాలు సాధ్యం కావని, నిరంతర శ్రమ, ఓర్పుతో పాటు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకోవాలన్నారు. పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల మహిళలకు సైతం శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించేలా కార్యక్రమాలను విస్తరించడం అభినందనీయమన్నారు. మహిళా సాధికారత కుటుంబ, సమాజ అభివృద్ధికి ఎంతో కీలకమని పేర్కొన్న ఆయన, శిక్షణ పొందిన మహిళలు తమ నైపుణ్యాలను సద్వినియోగం చేసుకుని సొంతంగా వ్యాపారాలు ప్రారంభించడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సంస్థ నిర్వాహకురాలు స్వప్నరావు, కార్పొరేటర్ చొప్పరి జయశ్రీ, డాక్టర్ పద్మజ, సంస్థ ప్రతినిధులు, సభ్యులు, పెద్ద సంఖ్యలో శిక్షణ పొందిన మహిళలు పాల్గొన్నారు.

కొత్త ప్రేమలత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



మానకొండూర్, సెప్టెంబర్27(సింగిడి): రంగపేట గ్రామం లో కొత్త ప్రేమలత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదివారం రంగపేట గ్రామానికి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రేమలత అకాల మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, ఈ కష్టసమయంలో కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పరామర్శలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, గ్రామ సర్పంచ్ కొత్త రాంరెడ్డి, ఉప సర్పంచ్ వేల్పుల కొమురయ్య యాదవ్, రామిడి తిరుమల్ రెడ్డి,మందల బక్క రెడ్డి, గుడాల మహేందర్,తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక సర్క్యూట్‌గా పాండవుల గుట్ట

- రూ.10 కోట్లతో రహదారి పనులు..
- రూ.4 కోట్లతో కాలినడక మార్గం
- ప్రపంచ పర్యాటక దినోత్సవంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, సెప్టెంబర్ 27 (సింగిడి): జిల్లాలోని పాండవుల గుట్ట, బుగులోని వేంకటేశ్వరస్వామి ఆలయం తదితర ప్రముఖ పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలను అభివృద్ధి చేసి సమగ్ర పర్యాటక సర్క్యూట్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పాండవుల గుట్టలో పర్యాటక, అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాండవుల గుట్టపై ఉన్న ప్రాచీన వర్ణచిత్రాలు, పాండవ--కౌరవుల యుద్ధ ఘట్టాలు, కోనేరు ప్రత్యేక ఆకర్షణలుగా ఉన్నాయని తెలిపారు. పాండవుల గుట్ట అభివృద్ధికి అటవీశాఖ పరిధిలో పర్యాటక శాఖ ద్వారా రూ.కోటి నిధులు కేటాయించినట్లు చెప్పారు. కొండపై నుంచి కింది వరకు భక్తులు, వృద్ధులు, పిల్లలకు అనుకూలంగా తిరుమల తరహాలో కాలినడక మార్గానికి షెడ్ నిర్మాణానికి రూ. 4 కోట్లు మంజూరైనట్లు వెల్లడించారు. రహదారి పనులకు సుమారు రూ. 10 కోట్లు కేటాయించి టెండర్లు పూర్తయ్యాయని తెలిపారు. పాండవుల గుట్టతో పాటు కొడవటంచ నరసింహస్వామి ఆలయం, మైలారం గుహలు, నవాబుపేట కోటగుళ్లు, ఘన్‌పూర్, లక్నవరం, రామప్ప, సమ్మక్క--సారలమ్మ, మల్లూరు నరసింహ స్వామి, కాళేశ్వరం ప్రాంతాలను అనుసంధానిస్తూ పర్యాటక సర్క్యూట్ అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. పర్యాటకులకు గెస్ట్‌హౌస్‌లు, ట్రెక్కింగ్ తదితర మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పారు.

పర్యాటక ప్రాంతాలను పరిరక్షించాలి: - కలెక్టర్ రాహుల్ శర్మ

జిల్లాలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించి వాటి విశిష్టతను ప్రచారం చేయడంతో పాటు పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. పాండవుల గుట్టలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పాండవుల గుట్ట, ఘన్‌పూర్ దేవాలయాలు, కాళేశ్వరం, ప్రతాపగిరి గుట్ట, మల్లూరం గుహలు వంటి ప్రకృతి, చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాంతాలు జిల్లాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయని తెలిపారు. పర్యాటక అభివృద్ధితో స్థానికులకు ఉపాధి, ఆదాయ అవకాశాలు పెరుగుతా యని పేర్కొన్నారు.

పరిశుభ్రత కాపాడాలి: ఎస్పీ సంకీర్త్

పర్యాటక ప్రాంతాల్లో ప్లాస్టిక్ సీసాలు, వ్యర్థాలు పడవేయకుండా పరిశుభ్రతను కాపాడాలని ఎస్పీ సంకీర్త్ సూచించారు. పర్యాటక రంగం అభివృద్ధితో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు, వ్యాపార కార్యకలా పాలు పెరుగుతాయని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్‌కుమార్, విజయలక్ష్మి, ఎఫ్‌డీఓ అప్పలకొండ, పర్యాటక అధికారి రఘు, తహసీల్దార్ శ్వేత, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, సర్పంచ్ సుదర్శ, కొడవటంచ దేవాలయ చైర్మన్ సంపత్‌రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పర్యాటకంపై నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

రంగపేట యువకుడికి మారథాన్‌లో ఘన విజయం



ఘనకొండూర్,సెప్టెంబర్ 27(సింగిడి): కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో, 'తేజస్ పార్టనర్స్' స్పాన్సర్‌షిప్‌తో నిర్వహించిన జిల్లా స్థాయి 10 కిలోమీటర్ల మారథాన్ రన్నింగ్ పోటీలలో రంగపేట గ్రామానికి చెందిన యువకుడు కాల్వ నవీన్ అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో నవీన్ కేవలం 40 నిమిషాల వ్యవధిలోనే 10 కిలోమీటర్ల లక్ష్యాన్ని చేరుకుని ప్రథమ స్థానంలో నిలిచారు. పరుగు పందెంలో విజయం సాధించిన కాల్వ నవీన్‌ను గ్రామస్థులు,క్రీడాభిమానులు ప్రత్యేకంగా అభినందించారు.

టాలెంట్ ఐకాన్ అవార్డు అందుకున్న పల్లవి రెడ్డి

కూచిపూడి నృత్య రంగంలో విశేషసేవలు



జమ్మికుంట, సెప్టెంబర్ 27 (సింగిడి) : ఉన్నత విద్యను అభ్యసించి కూచిపూడి నృత్య రంగంలో విశేష ప్రతిభ కనబరిచిన గుజ్జా పల్లవి రెడ్డి టాలెంట్ ఐకాన్ అవార్డు అందుకున్నారు. హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన గుజ్జా పల్లవి రెడ్డి కూచిపూడి నృత్య రంగంలో గత పది సంవత్సరాలుగా విశేష ప్రతిభను కనబరుస్తూ కళాకారిణి గా నృత్య ఉపాధ్యాయురాలిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. పల్లవి రెడ్డి ఇప్పటికే రెండుసార్లు గిన్నిస్ బుక్ లో స్థానం సంపాదించడం తోపాటు కూచిపూడి నృత్యంలో నంది అవార్డును కూడా అందుకున్నారు. అంతేకాకుండా ఆల్ ఇండియా స్థాయి కూచిపూడి పోటీల్లో మూడవ స్థానం సాధించి నాట్య మయూరి అవార్డును కూడా ఆమె కైవసం చేసుకున్నారు. విద్యాపరంగా బీటెక్ పూర్తి చేసిన పల్లవి రెడ్డి కూచిపూడి నరసింహులు కూడా అకాడమీకు విద్యను పూర్తి చేసి స్వయంగా హయగ్రీవ నాటి అకాడమీ స్థాపించి నృత్యం పై ఆసక్తి ఉన్న విద్యార్థులకు శిక్షణ అందిస్తున్నారు. నృత్యం పై మక్కువ ఉన్న 30 మంది అనాధ పిల్లలకు ఉచితంగా కూచిపూడి నృత్యాన్ని బోధిస్తూ కలతో పాటు సేవాభావాన్ని కూడా చాటుకుంటున్న గొప్ప మానవతావాది పల్లవి రెడ్డి. పల్లవి రెడ్డి అందిస్తున్న సేవలను గుర్తిస్తూ బెస్ట్ క్లాసికల్ డాన్సర్ టాలెంట్ ఐకాన్ అవార్డు కు ఎంపిక కావడం పట్ల కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు కళాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో పల్లవి రెడ్డి మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించి కూచిపూడి కళకు మరింత గుర్తింపు తీసుకురావాలని పలువురు కళా అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

ఉద్యోగ సేవ రంగంలో జాతీయ పురస్కారం అందుకున్న మహేందర్



జమ్మికుంట, సెప్టెంబర్ 27 (సింగిడి) : ఉద్యోగ సేవ రంగంలో విశిష్టమైన సేవలు అందిస్తూ ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతర కృషి చేస్తున్న హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన ఊకంటి మహేందర్. పోస్టల్ శాఖలో పోస్ట్‌మాస్టర్ విధులు నిర్వహిస్తున్న మహేందర్ అఖిలభారత తపాల ఉద్యోగుల సంఘం గ్రూప్ సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా తన విధులను నిర్వహిస్తున్న మహేందర్ కు జాతీయ స్థాయి పురస్కారం 2026 లభించడం పట్ల పలువురు తపాలా ఉద్యోగులు సంఘం ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగుల హక్కులు సంక్షేమం సేవ ప్రయోజనాల పరిరక్షణతో పాటు తపాల శాఖ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని గుర్తించి జాతీయ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలుగు వెలుగు సాహితి వేదిక నిర్వాహకులు తెలిపారు. శ్రీ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం తెలుగు వెలుగు సాహితీ వేదిక వారు నిర్వహించిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందజేసినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ, ఈ అవార్డు రావడంతో తనపై మరింత బాధ్యత పెరిగిందని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని పేర్కొన్నారు.

సీఎం పర్యటనతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

కార్యకర్తలలో నూతన ఉత్తేజం నింపుతున్న సీఎం పర్యటన

రూ.60 కోట్లతో నిర్మించిన నూతన కలెక్టరేట్ ప్రారంభం

బీజేపీ, బీఆర్ఎస్‌పై సూడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి విమర్శలు



కరీంనగర్, సెప్టెంబర్ 27(సింగిడి): ఈ నెల 30న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల్లో పర్యటించనున్న నేపథ్యంలో కార్యకర్తలు, ప్రజల్లో నూతనోత్సాహం నెలకొంటుందని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు.సిటీ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ, రూ. 60 కోట్లతో నిర్మించిన నూతన కలెక్టరేట్ భవనాన్ని సీఎం ప్రారంభించడంతో పాటు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.కలెక్టరేట్ పరిసరాల్లో సుడా నిధులతో సుమారు రూ. 3 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు నరేందర్‌రెడ్డి వివరించారు. ప్రధాన రహదారి నిర్మాణానికి రూ.కోటి, హెలిప్యాడ్‌కు రూ. 65 లక్షలు, ఉద్యానవనాలు, కృత్రిమ నడక మార్గానికి రూ.కోటి, పాత భవనం రూపురేఖల మెరుగుదలకు రూ. 30 లక్షలు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. బీజేపీ నాయకులు నీటి విడుదల అంశంలో నాటకాలు ఆడుతున్నారని, చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో దాడికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. దాడుల సంస్కృతిని ప్రోత్సహించడం సరికాదని, తమ సహనాన్ని పరీక్షించవద్దని హెచ్చరించారు.కేబుల్ వంతెనపై విద్యుత్ దీపాలు వెలగకపోవడానికి గతంలో లోపభూయిష్టంగా చేపట్టిన టెండర్ ప్రక్రియే కారణమని, రహదారి పైవంతెన నిర్మాణం ఆలస్యానికి ప్రధాన స్తంభాల రూపకల్పన అందించడంలో మూడేళ్ల జాప్యమే కారణమని తెలిపారు.బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఉన్న చీకటి ఒప్పందం కారణంగానే ఇరు పార్టీలు పరస్పరం విమర్శించుకోవడం లేదని నరేందర్‌రెడ్డి ఆరోపించారు. శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ నేతల భూవ్యవహారాలను బయటపెట్టిన నేపథ్యంలోనే సిరిసిల్లలో సీఎం పర్యటనపై ఆ పార్టీ నేతలు ఉలిక్కిపడుతున్నారని అన్నారు. "ఇన్నిరోజులు ఒక లెక్క, ఇక నుంచి మరో లెక్క కేటీఆర్ ఇక కాస్కో" అంటూ వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు వరాల నర్సింగం, పర్వతం మల్లేశం, జగన్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

పురాతన శివాలయానికి పూర్వ వైభవం తీసుకురావాలి

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జి.వి. రామకృష్ణారావు



మానకొండూర్,సెప్టెంబర్ 27(సింగిడి): మానకొండూర్ పోచమ్మవాడలో ఉన్న పురాతన శివాలయ పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి న్యాయమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జి. వి. రామకృష్ణారావు మాట్లాడుతూ,మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలైన పురాతన ఆలయాలను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. పోచమ్మవాడలోని చారిత్రక శివాలయాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించి పూర్వ వైభవాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. పునర్నిర్మాణ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు చురుగ్గా పాల్గొనడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వరి విత్తనోత్పత్తిలో మెళకువలు పాటించాలి



ఆలేరు, సెప్టెంబర్ 27 (సింగిడి): నాణ్యమైన విత్తనోత్పత్తికి రైతులు శాస్త్రీయ పద్ధతులు పాటించాలని శాస్త్రవేత్తలు సూచించారు. కొలనుపాక గ్రామంలోని రైతు వేదికలో రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. నాబార్డ్ ప్రాజెక్టు--2026లో భాగంగా ప్రాథమిక సహకార సంఘం, సోమేశ్వర రైతు సంఘం సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతు విజ్ఞాన కేంద్రం--భువనగిరి కోఆర్డినేటర్, శాస్త్రవేత్త శ్రీలత, కంపసాగర్ పరిశోధన స్థానం శాస్త్రవేత్త శ్రీధర్ వరి విత్తనోత్పత్తిలో పాటించాల్సిన మెళకువలను వివరించారు. విత్తనోత్పత్తికి అనువైన రకాల ఎంపిక, నాణ్యమైన విత్తన వినియోగం, కల్తీ నివారణ, విత్తన ధ్రువీకరణ ప్రక్రియ, నాణ్యమైన విత్తనోత్పత్తితో కలిగే ప్రయోజనాలను వివరించారు. రైతులు అడిగిన సందేహాలను శాస్త్రవేత్తలు నివృత్తి చేశారు. కార్యక్రమంలో ఏడీఏ నిర్మల, ఏవో శ్రీనివాస్, ఏఈవోలు భార్గవి, శివకుమార్, సర్పంచ్ యాకమ్మ వెంకటేష్, ఉపసర్పంచ్ విజయేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మైసయ్య, సింగిల్ విండో డైరెక్టర్ వీరమల్లయ్య, పీఏసీఎస్ సీఈవో వెంకటరెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు రమేష్, రైతులు, రైతు సంఘం ప్రతినిధులు, పీఏసీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఐలమ్మ పోరాట స్ఫూర్తితో సమానత్వ సమాజం నిర్మిద్దాం



ఆలేరు, సెప్టెంబర్ 27 (సింగిడి): తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ధైర్యసాహసాలతో పోరాడిన చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఆలేరు మండలంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుల ఆధ్వర్యంలో చిట్యాల ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. మలిదశ తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు రాచకొండ జనార్ధన్, చెక్క వెంకటేష్, రచ్చ రామనర్సయ్య, పిక్క శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలకు స్ఫూర్తినిచ్చిందన్నారు. మండల కమిటీ కో-కన్వీనర్ ఇక్కిరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కల్లెపు అడివయ్య, ఆడెపు బాలస్వామి, కర్రె అశోక్, జినుకల రామకృష్ణ, తునికి రామారావు, ఎర్ర జాన్సన్, కూళ్ల నర్సింహులు, పూల నాగయ్య, కళ్లెం రాజు, తునికి దశరథ, సిద్ధులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకం

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్



సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 27 (సింగిడి): చాకలి ఐలమ్మ జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు. జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఐలమ్మ 131 వ వేడుకలను జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ పోషించిన పాత్ర చిరస్మరణీయమని భూమి ఆత్మగౌరవం కోసం ఆమె చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని సామాజిక న్యాయం సమానత్వం ధైర్య సాహసాలకు ప్రతీకగా నిలిచిన వీరనారి అని కొనియాడారు. డిఆర్ఓ ప్రేమ్, రాజు జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి డి విశాల్ డి ఎం హెచ్ ఓ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. జిల్లాలోని చారిత్రక ఆధ్యాత్మిక పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించారు.

వివాదంగా మారిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

- కాంగ్రెస్, బీజేపీ రాజకీయ వివాదంగా మారిందని రజక సంఘం నేతల ఆరోపణలు
- ఇరువర్గాలు పోలీసులకు ఫిర్యాదు, రజకులపై కేసులు, దాడులు
- జిల్లా రజక సంఘం అధ్యక్షుడు రాచకొండ నరేష్



కరీంనగర్, సెప్టెంబర్27(సింగిడి): నగరంలోని చిట్టెల ఐలమ్మ చౌరస్తాలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు ఉద్రిక్తతకు దారితీశాయి. కార్యక్రమంలో చోటుచేసుకున్న వివాదం కుల వివాదంగా మొదలై కాంగ్రెస్, బీజేపీ మధ్య రాజకీయ వివాదంగా మారిందని జిల్లా రజక సంఘం నేతలు ఆరోపించారు. ఘటనపై ఇరు వర్గాల నుంచి ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. జయంతి వేడుకలకు మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు, అధికారులు ఆలస్యంగా హాజరుకావడం, తగిన ఏర్పాట్లు లేకపోవడం, మంత్రి ఐలమ్మ గురించి మాట్లాడకపోవడం రజకుల్లో అసంతృప్తికి కారణమైందని సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నిరసన వ్యక్తం చేస్తున్న సమయంలో ఓ వ్యక్తి జోక్యం చేసుకోవడంతో వివాదం ముదిరిందని తెలిపారు.రజక యువనేత మహేష్‌పై కొందరు వ్యక్తులు దాడి చేయడంతో పాటు చాకలి ఐలమ్మను, రజక సమాజాన్ని దూషించారని ఆరోపిస్తూ జిల్లా రజక సంఘం అధ్యక్షుడు రాచకొండ నరేష్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం ఐలమ్మ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాచకొండ నరేష్ మాట్లాడుతూ, జయంతి వేడుకలను రాజకీయ వివాదంగా చిత్రీకరించడం సరికాదన్నారు. కార్యక్రమంలో జోక్యం చేసుకుని వివాదానికి కారణమయ్యారని ఆరోపించిన కాంగ్రెస్ నాయకుడు జెర్రిపోతుల వాసుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రజక నేతలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేయడాన్ని ఆయన ఖండించారు. కేసులను ఉపసంహరించుకోకపోతే ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర రజక సంఘం అధ్యక్షులు పూసాల సంపత్, పూసాల శ్రీకాంత్,కొత్తకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మసకబారుతున్న జీవితాలకు నాణ్యమైన చూపునందిస్తున్న కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి దంపతులు

- 16 ఉచిత కంటి వైద్య శిబిరాలు,12306 మందికి కంటి పరీక్షలు. 2673 మందికి కంటి ఆపరేషన్లు. 5522 మందికి కండ్లజోళ్ల పంపిణీ
- ఉచిత కంటి వైద్య శిబిరాల ద్వారా నిరుపేద వృద్ధుల కండ్లలో వెలుగులు నింపుతున్నకోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్



మునుగోడు, సెప్టెంబర్ 27 (సింగిడి): మునుగోడు నియోజకవర్గంలో, కంటి విప్లవం,కొనసాగుతోంది. నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్కరు కూడా కంటి సమస్యలతో బాధపడొద్దని, ప్రతి ఒక్కరికి కంటి సమస్య లేకుండా చేయించి నాణ్యమైన చూపును అందించాలనే ముందుచూపుతో తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద మునుగోడు నియోజకవర్గ ఉచిత కంటి వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టారు..ఇప్పటివరకు 16 ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి 12306 మందికి కంటి పరీక్షలు చేయించి 2673 మందికి కంటి ఆపరేషన్లు పూర్తిచేసి,,5522 మందికి కండ్లజోళ్ల పంపిణీ చేశారు. మునుగోడు మండల ప్రజలకు మునుగోడు లో నిర్వహించిన మొదటి విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 216 మందికి, 2వ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 108 మందికి, చండూరు మున్సిపాలిటీ ప్రజలకు మునుగోడు లో నిర్వహించిన 3వ విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 129 మందికి, నాంపల్లి మండలప్రజలకు నాంపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన 4వ, విడత ఉచిత కంటి వైద్య శిబిరంలో 229 మందికి, మర్రిగూడ మండల కేంద్రంలో నిర్వహించిన 5వ, విడత కంటి వైద్య శిబిరంలో 171 మందికి, చూండురు మండల ప్రజలకు చండూరు మండలం, బంగారి గడ్డలో నిర్వహించిన 6వ, విడత వైద్యశిబిరంలో 198 మందికి, ఘట్టుప్పల్ మండల కేంద్రంలో ఘట్టుప్పల్ మండల ప్రజలకు నిర్వహించిన 7వ విడత వైద్య శిబిరంలో 65 మందికి, నారాయణ్ పూర్ మండలంలో నిర్వహించిన 8 వ, విడత వైద్య శిబిరంలో 132 మందికి, చౌటుప్పల్ మున్సిపాలిటీలో నిర్వహించిన 9వ, విడత వైద్య శిబిరంలో 82 మందికి, చౌటుప్పల్ మండలంలో నిర్వహించిన 10వ, విడత వైద్య శిబిరంలో 160 మందికి, మునుగోడు లో మునుగోడు, ఘట్టుప్పల్ మండలాల ప్రజలకు నిర్వహించిన 11వ, విడత వైద్య శిబిరంలో 257 మందికి, మునుగోడు క్యాంపు కార్యాలయం ఆవరణలో చఃడూరు మున్సిపాలిటీ చండూరు మండల ప్రజలకు నిర్వహించిన 12 వ, విడత వైద్య శిబిరంలో 223 మందికి, మునుగోడు క్యాంపు కార్యాలయ ఆవరణలో నాంపల్లి మండల ప్రజలకు నిర్వహించిన 13 వ, వైద్య శిబిరంలో 228 మందికి, మరి గూడ మండల కేంద్రంలో మర్రిగూడ మండల ప్రజలకు నిర్వహించిన 14వ విడత వైద్య శిబిరంలో 127 మందికి, చౌటుప్పల్ లో చౌటుప్పల్ మండల, పట్టణ ప్రజలకు నిర్వహించిన 15 విడత వైద్య శిబిరంలో 165 మందికి, మునుగోడు లో నిర్వహించిన 16 వ, విడత వైద్య శిబిరంలో 183 మందికి కంటి ఆపరేషన్లను పూర్తి చేశారు.మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి తల్లి, ప్రతి తండ్రి కి పెద్దకొడుకుగా మారి కంటి శస్త్ర చికిత్సలు చేయిస్తున్నారు... రాబోయే రోజుల్లో నియోజకవర్గ వ్యాప్తంగా ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతోఏ ఒక్కరు బాధపడకుండా ఉండాలని ప్రణాళిక రూపొందించారు.. ఆ ప్రణాళికలో భాగంగానే 10 పదివేల మందికి కంటి శస్త్ర చికిత్సలు చేయించేలా టార్గెట్ పెట్టుకున్నారు..తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు.

గ్రామాభివృద్ధికి పక్కాప్రణాళికలు

- అక్టోబర్ 2న ప్రత్యేక గ్రామసభల్లో అభివృద్ధి పనులపై తీర్మానాలు
- ఉపాధిహామీ పనులను విస్తృతం చేయాలి
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, సెప్టెంబర్ 27 (సింగిడి): గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఐడీఓసీ కార్యాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎంపీడీవోలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందికి నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను ఎంపిక చేసి, ఉపాధి హామీ పనులను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. గ్రామసభల ద్వారా అభివృద్ధి ప్రణాళికలు రూపొందించాలని, జనాభా ప్రాతిపదికన నిధులు మంజూరయ్యే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని తెలిపారు. డీఎంఎఫ్‌టీ, సీఎస్ఆర్ నిధులను స్థానిక అవసరాలకు వినియోగించేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో నీరు, విద్యుత్ కొరతను ఎదుర్కొనేందుకు ముందస్తు కార్యాచరణ రూపొందించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ జాబ్ కార్డులు జారీ చేసి ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ, వీఓ భవనాలు, పాఠశాలలకు ప్రహరీలు, అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. భూగర్భ జలాల పెంపునకు ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్స్ నిర్మించాలని సూచించారు.

గ్రామాల అవసరాలపై ముందస్తు ప్రణాళిక

కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ గ్రామాల అవసరాలను గుర్తించి ప్రాధాన్యతక్రమంలో కార్యాచరణ రూపొందించాలని సూచించారు. అక్టోబర్ 2న నిర్వహించే ప్రత్యేక గ్రామసభల్లో ప్రజలతో అభివృద్ధి పనులపై చర్చించి తీర్మానాలు ఆమోదించాలన్నారు. ప్రతి గ్రామానికి అవసరమైన పనులపై ముందుగానే ఇన్వెంటరీ సిద్ధం చేసుకోవాలని ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులకు సూచించారు. వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలను పక్కాగా రూపొందించి గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఆర్‌డీఓ బాలకృష్ణ, డీఎంఓ కౌసల్యదేవి, డీపీఓ శ్రీలత, ఎంపీడీవోలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామీణాభివృద్ధి శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

బలం కావాలి అంటే తినాల్సింది

బయట ఫుడ్స్ కాదు

బలం కావాలి అంటే తినాల్సింది బయట ఫుడ్స్ కాదు, ఆరోగ్యకరమైన ఫుడ్ తీసుకోవాలి. అప్పుడే ఆరోగ్యంగా ఉంటారు. కొందరు దీని కోసం మెడిసిన్స్ కూడా వాడుతుంటారు. అయితే, అలాంటి వాళ్ళు అవన్నీ పక్కన పెట్టేసి, ఇవి రోజూ గుప్పెడు తీసుకుంటే చాలు. ఎముకలు బలంగా మారతాయి. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..



నువ్వులను ఇలా తీసుకోవాలి : మీ రోజువారీ డైట్ లో గుప్పెడు నువ్వులు తింటే ఎంతో బలం. ఎందుకంటే, దీనిలో కాల్షియం, మెగ్నీషియం, విటమిన్లు ఇలా శరీరానికి కావల్సిన పోషకాలు ఉన్నాయి. వీటిని తినడం వలన ఎముకలకు అవసరమైన పోషకాలు అందుతాయి. కాబట్టి, వీటిని మీ ఫుడ్ లో చేర్చుకోండి.

రాగి జావ లేదా రాగులు : నిజం చెప్పాలంటే ఈ రాగులలో పాల కంటే కూడా కాల్షియం అధికంగా ఉంటుంది. కాబట్టి, వీటిని కూడా రోజూ గుప్పెడు తీసుకుంటే చాలు. ఇంకా వీటిని ప్రతిరోజూ తీసుకోవడం వలన ఎముకలు బలంగా అవుతాయి. కాబట్టి, ఉదయం పూట ఆఫీసుకు వెళ్ళేవాళ్ళు వీటిని తప్పక తీసుకోవాలి.

బాదం పప్పులు: విరిగిన ఎముకలు మళ్ళీ బలంగా మారాలంటే వీటిని కూడా రోజూ తినాల్సిందే. ఎందుకంటే, ఇవి ఎముకలను బలంగా మార్చి కీళ్ల నొప్పులను కూడా తగ్గిస్తాయి. ఇంకా దీనిలో కాల్షియంతో పాటు కొవ్వులు, మెగ్నీషియం వంటి పోషకాలు కూడా ఉన్నాయి. ఇది మాత్రమే కాకుండా యవ్వనంగా ఉండేలా ఇవి చేస్తాయి.

అవకాడతో బరువు నియంత్రణ



అవకాడోలో కరిగే, కరగని ఫైబర్ రెండూ ఉంటాయి. ఇది పేగుల కదలికను సులభతరం చేసి కడుపును క్లీన్ చేస్తుంది. కేవలం 14 రోజుల్లోనే మీరు గ్యాస్, బ్లోటింగ్ (కడుపు ఉబ్బరం) నుండి ఉపశమనం పొందుతారని డాక్టర్ సేథి పేర్కొన్నారు. ఇది ఒక ప్రీబయోటిక్ ఆహారంగా పనిచేసి మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మెదడు పనితీరు పేగు ఆరోగ్యానికి, మెదడుకు దగ్గరి సంబంధం ఉంటుంది. అవకాడోలో ఉండే ఒలేయిక్ యాసిడ్ మెదడు కణాలను రక్షించడమే కాకుండా, ఏకాగ్రతను మానసిక ప్రశాంతతను పెంచుతుంది. జ్ఞాపకశక్తి తగ్గుతున్న వారు దీనిని తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది.

గుండె ఆరోగ్యానికి..
14 రోజుల పాటు అవకాడోలు తినడం వల్ల మీ గుండెకు నేరుగా మేలు జరుగుతుందని డాక్టర్ సౌరభ్ సేథి వివరిస్తున్నారు. అవకాడోలలో మోనోఅన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇది గుండెకు నేరుగా మేలు చేసే ఒక రకమైన ఆహార కొవ్వు. ఇది బరువు తగ్గడానికి, కొలెస్ట్రాల్‌ను తగ్గించడానికి, రక్తనాళాలను విస్తరించడానికి సహాయపడుతుంది.

కొలెస్ట్రాల్, రక్తపోటు:
అవకాడోలో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. అలాగే, ఇది శరీరంలోని చెడు కొలెస్ట్రాల్‌ను (ఎల్‌డీఎల్) తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది. అల్పాహారంగా అవకాడో తినడం వల్ల రోజంతా కడుపు నిండుగా ఉంటుంది.

ఎనర్జీ, బరువు నియంత్రణ..

ఇందులోని ఆరోగ్యకరమైన కొవ్వులు మీకు ఎక్కువ సేపు ఆకలి వేయకుండా చూస్తాయి. దీనివల్ల మీరు అనవసరమైన చిరుతిళ్లు తినకుండా ఉండి, బరువు తగ్గడానికి సులభమవుతుంది. 14 రోజుల తర్వాత మీ ఎనర్జీ లెవల్స్ మునుపటి కంటే మెరుగ్గా ఉంటాయని డాక్టర్ వివరించారు.

అవకాడోను కేవలం ఒక పండుగా కాకుండా, ఒక సూపర్ ఫుడ్‌గా పరిగణించవచ్చు. డాక్టర్ సౌరభ్ సేథి సూచించినట్లుగా 14 రోజుల పాటు దీనిని క్రమం తప్పకుండా తీసుకుంటే మీ ఆరోగ్యంలో స్పష్టమైన మార్పును గమనించవచ్చు. అవకాడోను సరిగ్గా తినకపోతే, దాని ప్రయోజనాలు చాలా తక్కువగా ఉంటాయని డాక్టర్ సౌరభ్ సేథి అంటున్నారు. స్నాక్‌గా తినే అవకాడోలో నెయ్యి, వెన్న లేదా నూనె ఎప్పుడూ కలపవద్దని ఆయన సలహా ఇస్తున్నారు. దీని కోసం, ఒక అవకాడో తీసుకుని, అందులో అర కప్పు పనీర్, 2 టేబుల్ స్పూన్ల పెరుగు, ఒకటి లేదా రెండు పచ్చిమిర్చి, అల్లం-వెల్లుల్లి, కొత్తిమీర, ఉప్పు, మిరియాల పొడి, మీ ఇష్టానుసారం ఒరేగానో వేసుకుని, మీకు నచ్చినట్లుగా కలుపుకోండి. అదే మీ స్నాక్, దీనిని ఉదయాన్నే అల్పాహారంగా తీసుకోండి. ఒకవేళ మీకు పచ్చిగా తినడం ఇష్టం లేకపోతే, పెరుగు తప్ప మిగిలిన పదార్థాలను తక్కువ మంట మీద వేడి చేసుకుని తినమని చెబుతున్నారు.

స్టాక్ మార్కెట్ Stock Market

ఇన్వెస్టర్లకు పండగే.. 100 షేర్లు కొంటే

మరో 100 షేర్లు ఉచితం!



మెడికల్ ఎక్విప్మెంట్ సెక్టార్‌లోని స్మాల్ క్యాప్ కేటగిరి కంపెనీ మాస్ట్రోస్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్స్ సిస్టమ్స్ బంపర్ ఆఫర్ తెచ్చింది. ఈ కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ 1:1 రేషియోలో బోనస్ షేర్లు జారీ చేయాలని నిర్ణయించింది. రికార్డు డేట్ అక్టోబర్ 01గా నిర్ణయించినట్లు కంపెనీ తెలిపింది. ఆలోపు 1 షేరు కొంటే మరో షేరు, అదే 100 షేర్లు కొంటే మరో 100 షేర్లు ఉచితంగా లభిస్తాయి. మరి ఈ స్టాక్ గురించిన వివరాలు తెలుసుకుందాం.

తమ షేర్ హోల్డర్లకు బంపర్ ఆఫర్ తెచ్చింది. ఈ కంపెనీ బోర్డు డైరెక్టర్స్ ఇటీవలే సమావేశమై తమ షేర్ హోల్డర్లకు 1:1 రేషియోలో బోనస్ షేర్లు జారీ చేయాలని నిర్ణయించారు. ఈ బోనస్ షేర్ల అందుకునేందుకు అర్హులైన షేర్ హోల్డర్లను నిర్ణయించే రికార్డు డేట్ అక్టోబర్ 1, 2026 నిర్ణయించినట్లు కంపెనీ తెలిపింది. అక్టోబర్ 1వ తేదీకి ఇంకా 4 రోజులు మాత్రమే సమయం ఉంది. ఆ రోజున ఈ కంపెనీ షేర్లు ఎక్స్-బోనస్ ట్రేడింగ్ చేయనున్నట్లు కంపెనీ తెలిపింది. ఈ బోనస్ ఇష్యూ ప్రకారం ఎవరైతే కంపెనీకి చెందిన 1 ఈక్విటీ షేరు కొనుగోలు చేసినట్లయితే వారికి అదనంగా మరో ఈక్విటీ షేర్ ఉచితంగా బోనస్ రూపంలో ఇస్తారు. ఒకవేళ మీ వద్ద 100 షేర్స్ ఉన్నట్లయితే మరో 100 షేర్లు ఉచితంగా పొందే అవకాశం ఉంది. మరోవైపు ఈ కంపెనీ షేర్ గత ఏడాదిలో 27 శాతం లాభాన్ని అందించింది. కంపెనీ ఎక్స్ట్రేంజ్ ఫైలింగ్ ప్రకారం.. ఇటీవలే కంపెనీ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ భేటీ అయ్యి 1:1 రేషియోలో బోనస్ షేర్ల జారీ చేయాలనే ప్రతిపాదనకు ఆమోదం తెలుపారు. దీని అర్హం రికార్డు డేట్ నాటికి రూ. 10 ఫేస్ వ్యాల్యూ ఉన్న 1 ఈక్విటీ షేరు డీమ్యాట్ అకౌంట్లో కలిగి ఉన్నవారికి అదనంగా రూ. 10 ఫేస్ వ్యాల్యూ ఉన్న 1 ఈక్విటీ షేర్ బోనస్ రూపంలో ఉచితంగా లభిస్తుంది. ఈ బోనస్ షేర్ల జారీ రికార్డు డేట్ అక్టోబర్ 1, 2026గా డైరెక్టర్స్ బోర్డు నిర్ణయించింది. స్టాక్ మార్కెట్ చివరి ట్రేడింగ్ సెషన్లో మాస్ట్రోస్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్స్ సిస్టమ్స్ షేరు 4.8 శాతం లాభంతో రూ. 175.60 వద్ద ముగిసింది. ఇక ఈ షేరు 52 వారాల గరిష్ఠ ధర రూ. 187.60 వద్ద ఉండగా, 52 వారాల కనిష్ఠ ధర రూ. 106.50 వద్ద ఉంది. గత వారం రోజుల్లో ఈ షేరు 8 శాతం లాభాన్ని ఇచ్చింది. గత నెల రోజుల్లో 12 శాతం పెరిగింది. గత ఆరు నెలల్లో 36 శాతం లాభాన్ని అందించింది. గత ఏడాది కాలంలో 27 శాతం లాభాన్ని ఇచ్చింది. గత ఐదేళ్లలో 197 శాతం లాభాన్ని అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 97 కోట్ల వద్ద ఉంది.

రాస్తాలి డాండియా రాస్ 2026

తేదీల ప్రకటన.. పోస్టర్ ఆవిష్కరణ





హైదరాబాద్, (సింగిడి):
నగరంలో నవరాత్రి వేడుకలకు సిద్ధమవుతున్న 'రాస్తాలి డాండియా రాస్ 2026' తేదీలను నిర్వాహకులు ప్రకటించారు. శుక్రవారం అబిడ్స్‌లో నిర్వహించిన డేట్ అనౌన్స్‌మెంట్ కార్యక్రమంలో అధికారిక పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ వేడుకలు అక్టోబర్ 11 నుంచి 19 వరకు శంషాబాద్‌లోని వైస్టా కన్వెన్షన్ & రిసార్ట్స్‌లో తొమ్మిది రోజుల పాటు జరగనున్నాయి. గత నాలుగేళ్లుగా డాండియా వేడుకలను విజయవంతంగా నిర్వహించిన అనుభవంతో ఈ ఏడాది 'రాస్తాలి' పేరుతో వేడుకలను మరింత విభిన్నంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. డాండియా, గర్బాతో పాటు లైవ్ మ్యూజిక్, ఫుడ్, సంస్కృతి, వినోదంతో నవరాత్రి ఉత్సవాల ప్రత్యేక అనుభూతిని అందించనున్నట్లు పేర్కొన్నారు. బీట్‌మేకర్స్ తొమ్మిది రోజుల పాటు లైవ్ మ్యూజిక్‌తో సందడి చేయనున్నారు. కార్యక్రమానికి FFIN--SevenHills Fintech Pvt. Ltd. టైటిల్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తుండగా, వింటేజ్ కాఫీ, అంబ్రోసియా హెర్బల్ ఎలిక్సిర్, దీఖ టెక్స్‌టైల్స్ & ఫ్లవర్, ది రివల్యూషన్ తదితర సంస్థలు సహకరిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు దేవేందర్ ఝావర్, మురళి, సురేంద్ర, అంజని అగర్వాల్, మనోజ్ ఇనాని, ప్రదీప్, ఈవెంట్‌కు మద్దతుదారులు ఆశిష్ శర్మ, రూపేష్ మల్వాని, రాజేష్ కర్వా, యాంకర్ కోమల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఈ 2026లోనే అత్యంత బిజీ వారం

20 కొత్త ఓపిలొస్తున్నాయ్, లిస్ట్ ఇదే!

స్టాక్ మార్కెట్ ఇన్వెస్టర్లకు మంచి అవకాశం. ఈ వారం మార్కెట్లోకి ఏకంగా 20 ఐపీఓలు వస్తున్నాయి. ఈ 2026లోనే అత్యంత బిజీ వారంగా మారనుంది. మొత్తంగా మార్కెట్ల నుంచి రూ.1292 కోట్లు సమీకరించనున్నాయి. ఇందులో నాలుగు మెయిన్ బోర్డు ఐపీఓలు ఉండగా మిగితావి ఎస్ఎంఈ విభాగం నుంచి వస్తున్నాయి. మరి ఆ వివరాలు ఇప్పుడే మనం తెలుసుకుందాం.

భారత ప్రైమరీ మార్కెట్ ఇన్వెస్టర్లకు ఈ వారం సరికొత్త ఉత్సాహాన్ని నింపుతోంది. సెప్టెంబర్ చివరి వారంలో ఏకంగా 20 కంపెనీలు తమ తొలి పబ్లిక్ ఆఫరింగ్‌ల ద్వారా దలాల్ స్ట్రీట్ నుంచి నిధులు సమీకరించేందుకు సిద్ధమయ్యాయి. ఈ సంవత్సరంలోనే ఒకే వారంలో ఇన్ని ఐపీఓలు తెరచుకోవడం ఇదే తొలిసారి. దీంతో ఈ 2026లోనే అత్యంత బిజీ వారంగా ఈ వారం నిలవనుంది. ఈ భారీ వేలంలో 4 మెయిన్ బోర్డు ఐపీఓలతో పాటు 16 ఎస్ఎంఈ ఐపీఓలు కూడా అందుబాటులోకి వస్తున్నాయి.

ప్రధాన మెయిన్ బోర్డ్ ఐపీఓలు

రిటైల్ ఇన్వెస్టర్లు ఎక్కువగా ఆసక్తి చూపే మెయిన్ బోర్డ్ కేటగిరీలో ఈ వారం 4 ఐపీఓలు ప్రారంభమవుతున్నాయి. అందులో ఇండియా ఐపీఓ వస్తోంది. రూ.218.440 కోట్లు విలువైన బుక్ వాల్యూతో వస్తోంది. ఇది పూర్తి స్థాయి ఫ్రెష్ ఇష్యూగా రానుంది. ధరల శ్రేణి రూ.123 నుంచి రూ.130 గా నిర్ణయించారు. 115 షేర్లు కనీస పెట్టుబడి రూ.14,950గా నిర్ణయించారు.

రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్‌షిప్‌లో

సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై అవగాహన





శంకర్‌పల్లి బ్యూరో, (సింగిడి):
సిటిజన్ ప్యాలెస్‌లో జరిగిన 14వ రాష్ట్రస్థాయి కరాటే ఛాంపియన్‌షిప్ సందర్భంగా శంకర్‌పల్లి పోలీసులు విద్యార్థులు, తల్లిదండ్రులకు సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, మాదకద్రవ్యాల నివారణ, డయల్-112పై అవగాహన కల్పించారు. ఎస్‌హెచ్ఓ జి. రుద్వీర్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అనుమానాస్పద లింకులు, నకిలీ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను తెలియని వ్యక్తులతో పంచుకోవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్-112 సేవలను వినియోగించుకోవాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు.

గుడ్‌న్యూస్.. మళ్లీ తగ్గిన

బంగారం ధర, స్థిరంగా వెండి

సెప్టెంబర్ 27న హైదరాబాద్, వైజాగ్‌లో రేట్లు ఇవే!

బంగారం కొనుగోలు చేయాలనుకుంటున్న వారికి శుభవార్త. దేశీయ మార్కెట్లో పసిడి రేట్లు ఈరోజు తగ్గాయి. క్రితం రోజు కాస్త పెరిగి ఆందోళన కలిగించినా ఇవాళ పసిడి రేట్లు దిగిరావడం ఊరట కల్పిస్తోంది. వెండి ధర గత మూడు రోజుల నుంచి స్థిరంగానే కొనసాగుతోంది. ఈ క్రమంలో సెప్టెంబర్ 27వ తేదీ ఆదివారం రోజు బంగారం, వెండి ధరలు హైదరాబాద్, వైజాగ్, విజయవాడ నగరాల్లో ఎలా ఉన్నాయో తెలుసుకుందాం. భారత్‌లో పండగల సీజన్ మొదలైంది. ప్రజలు దసరా షాపింగ్ చేస్తున్నారు. సాధారణంగానే దసరా, దీపావళి, దంతేరాస్ వంటి పర్వదినాల్లో బంగారం కొనుగోళ్లు ఎక్కువగా జరుగుతుంటాయి. ఇలాంటి సమయంలో దేశీయంగా బంగారం ధరల్లో అనిశ్చితి నెలకొంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల పెంపు, డాలర్ విలువ, బాండ్ ఈల్డ్స్ వంటి అంశాలు బంగారం ధరలపై ప్రభావం చూపిస్తున్నాయి. క్రితం రోజు ఒక్కసారిగా పెరిగిన పసిడి రేట్లు ఇవాళ కాస్త ఊరట కల్పించాయి. స్వల్పంగా దిగివచ్చాయి. వెండి రేటు మాత్రం స్థిరంగానే కొనసాగుతోంది. ఈ క్రమంలో సెప్టెంబర్ 27వ తేదీన



హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి బులియన్ మార్కెట్లలో బంగారం, వెండి రేట్లు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.

హైదరాబాద్‌లో బంగారం ధరలు

హైదరాబాద్ బులియన్ మార్కెట్లో పసిడి ధరలు ఈరోజు స్వల్పంగా దిగివచ్చాయి. 24 క్యారెట్ల మేలిమి బంగారం రేటు ఈరోజు రూ. 160 మేర తగ్గడంతో రూ. 1,52,680 వద్దకు దిగివచ్చింది. ఇక 22 క్యారెట్ల బంగారం ధర రూ. 150 మేర తగ్గడంతో 10 గ్రాములకు రూ. 1,39,950 వద్దకు దిగివచ్చింది. ఇక కిలో వెండి రేటు చూసుకుంటే మూడు రోజులగా స్థిరంగా కొనసాగుతోంది. ప్రస్తుతం కిలో వెండి ధర రూ. 2,50,000 మార్క్ వద్ద ట్రేడవుతోంది.

ప్రభాతనవ సింగిడి SINGIDI తెలుగు దినపత్రిక ప్రతి రంగూ ఓ నిజం

సింగిడి

ఇందూర్‌లో రాష్ట్రస్థాయి అస్మిత రోడ్ సైక్లింగ్ పోటీలు

ప్రారంభించిన ఎంపీ అర్వింద్ ధర్మపురి



నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి): ఖేలో ఇండియా పోటీలకు నిజామాబాద్ నుండి అత్యధికంగా రిజిస్ట్రేషన్లు కావడం పట్ల ఎంపీ ధర్మపురి అరవింద్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఇందూరు బైపాస్ రోడ్డులో ఖేలో ఇండియా ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి అస్మిత రోడ్ సైక్లింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ అర్వింద్ ముఖ్య అతిథిగా పాల్గొని, జెండా ఊపి పోటీలను ప్రారంభించారు. నిజామాబాద్ నుంచి దేశ, అంతర్జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు ఎన్నో పథకాలను సాధించారు అని గుర్తు చేశారు. క్రీడలను, క్రీడాకారులను కేంద్రప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని, పోటీదారులు ఓలంపిక్ పోటీలకు ఎదుగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సైక్లింగ్ క్రీడాకారులతో సెల్ఫీ తీసుకున్నారు. కార్యక్రమంలో నిజామాబా ద్ అర్బన్ శాసనసభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ, మేయర్ ఉమారాణి, రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మల్లారెడ్డి, భూలోకం విజయ కాంత్ రావు జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కృపాకర్ రెడ్డి, జిల్లా ఒలంపిక్ సంఘం మాజీ అధ్యక్ష కార్యదర్శులు ఈగ సంజీవరెడ్డి, బొబ్బిలి నర్సయ్య, సీనియర్ న్యాయవాది రాజేందర్ రెడ్డి, ఎస్ ఆర్ విద్యాసంస్థల డీజీఏమ్ గోవర్ధన్ రెడ్డి, కార్పొరేటర్లు, 33 జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి కొండా లక్ష్మణ్ బాపూజీ



గద్వాల బ్యూరో (సింగిడి): నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకించిన తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి అక్బర్ పాషా అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి పురస్కరించుకొని ఆదివారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పలువురు అధికారులతో పాటు పద్మశాలి, పలు ప్రజా సంఘాల నేతలు హాజరై కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్రోద్య మంలో, నిజాం నిరంకుశ పాలన వ్యతిరేక ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. రాజకీయ రంగంలో వివిధ పదవులలో ఉండి ప్రజా శ్రేయస్సుకు ఎనలేని సేవలు అందించారన్నారు. తెలంగాణ కోసం 1969లో మంత్రి పదవిని తృణప్రాయంగా వదిలిలేసిన నిబద్ధత కలిగిన రాజకీయవేత్త అని, తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలలో తన వంతు పాత్ర పోషించారని తెలిపారు. మహనీయుల జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారి కంగా నిర్వహించడం సంతోషంగా ఉందని, వారు చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరూ కొనసాగుతూ రాష్ట్ర అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రామలింగేశ్వర కామ్లే, పద్మశాలి సంఘం, ఇతర ప్రజా సంఘాల నాయకులు, కలెక్టర్ కార్యాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ జాగృతి రాష్ట్ర మహిళ కార్యదర్శిగా దొండి స్వర్ణలత



నిజామాబాద్ (సింగిడి): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు కల్వకుం ట్ల కవిత బతుకమ్మ సంబరాలు అన్ని జిల్లా లలో విస్తృతంగా నిర్వహించేం దుకు ప్రత్యేకంగా తెలంగాణ జాగృతి సమక్షంలో సూతన కమి టీలను ఏర్పాటు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రసిద్ధి గాంచిన బతుకమ్మ పండుగను వేడుకలను రంగ రంగ వైభవంగా నిర్వహించా లని కమిటీని నియమించింది. అందులో భాగంగానే తెలంగాణ జాగృతి రాష్ట్ర మహిళ కార్యదర్శిగా దొండి స్వర్ణలత ప్రకటించారు. తెలంగాణ జాగృతి రాష్ట్రమహిళా కార్య దర్శి దోండి స్వర్ణలత మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో ఈ పదవి బాధ్యతులు అప్ప చెప్పినందుకు తెలంగాణ జాగృతి కమిటీకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అదే విధంగా అప్పచెప్పిన బాధ్యతలను పూర్తి బాధ్యతగా నెరవేరుస్తానన్నారు. అదేవిధంగా మన తెలంగాణ రాష్ట్ర తెలంగాణ ప్రాంత ప్రజల సాంప్రదాయబద్ధమైన బతుకమ్మ పండగను తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలను తెలంగాణ జాగృతి నిర్వహించే కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని, తెలంగాణ సాంస్కృతిక వికాసం కోసం తోడ్పడతానని అన్నారు.

టీ తాగుతూ.... ప్రజల కష్టాలు వింటూ..

ప్రజలతో ఆప్యాయ పలకరింపులు.. సమస్యలపై అక్కడికక్కడే భరోసా..





ఖమ్మం ప్రతినిధి,ముదిగొండ (సింగిడి): మధిర నియోజకవర్గ పర్యటనలో భాగంగా ముదిగొం డకు వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమా ర్క ప్రజలతో ఆప్యాయంగా మమేకమ య్యారు. ముది గొండ సెంటర్‌లోని నీల్ కమల్ టీ స్టాల్ వద్ద తన కాన్వా య్‌ను ఆపి, అక్కడి బల్లపై సామాన్య డిలా కూర్చొని టీ తాగారు. స్థానికులు, ప్రయాణికులతో ముచ్చటిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకు న్నారు. యువత ఆయనతో సెల్ఫీలు దిగేందుకు ఉత్సాహం చూపగా, భట్టి విక్రమార్క ప్రతి ఒక్కరినీ చిరునవ్వుతో పలకరించారు. టీ స్టాల్ పరిసరాల్లో ఉన్న మహిళలను పలకరించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. చిరు వ్యాపారులు, కూరగాయల విక్రేతలతో మాట్లాడి ముదిగొండలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన వారు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా, ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రోడ్డుపక్కన చెప్పులు కుట్టుకుంటున్న పల్లె నాగభూషణంను కూడా భట్టి విక్రమార్క ప్రత్యేకంగా పలకరించారు. కుటుంబ పరిస్థితులు, కులవృత్తి గురించి తెలుసుకున్నారు. చిన్న డబ్బా ఏర్పాటు చేసుకునేం దుకు ఆర్థిక సహాయం కోరగా, ఆయన కుమారుడు పల్లె సురేష్ పేరిట 'రాజీవ్ యువ వికాసం' కింద రూ.లక్ష వరకు రుణ సహాయం అందేలా చర్యలు తీసుకుంటా మని హామీ ఇచ్చారు. వెంకటాపురానికి చెందిన నిరుపేద మహిళ ఎంట్రోటి యశోద తన ఇద్దరు ఆడపిల్లలతో అద్దె ఇంట్లో పడుతున్న ఇబ్బందులను వివరించగా.. స్పందించిన డిప్యూటీ సీఎం రాబోయే 'ఇందిరమ్మ ఇళ్ల' జాబితాలో ఆమెకు ఇంటి స్థలంతోపాటు ఇల్లు మంజూ రు చేయాలని అక్కడే ఉన్న సర్పంచ్‌ను ఆదేశించా రు. అనంతరం ముదిగొండలో నిర్మాణంలో ఉన్న 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం పనులను భట్టి విక్రమార్క ఆకస్మికంగా తనిఖీ చేశారు. పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు విస్తరణ, సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించి నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు.

తాళ్ల రాంపూర్ బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలి...

జిల్లా డివిజన్ గీత కార్మిక సంఘ నాయకులు ఆర్మూర్ తాసిల్దార్‌కు ఫిర్యాదు



ఆర్మూర్ , (సింగిడి): ఏర్గట్ల మండలం లోని తాళ్ళరాంపూర్ గ్రామానికి చెందిన 39 గీత కార్మిక కుటుంబాలను, పదిమంది గీతా వృత్తి చేసుకుంటూ ఉపాధి పొందుతున్న 10 కుటుంబాలను ఈనెల 22వ తేదీన మళ్లీ రెండోసారి అదే గ్రామానికి చెందిన గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మళ్లీ సాంఘిక బహిష్కరణకు గురిచేశారని ఆర్మూర్ మండల తహసీ ల్దార్ సత్యనారా యణకు జిల్లా, డివిజన్ పరిధి గీత కార్మిక సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. అనంతరం జిల్లా గీత కార్మిక సంఘం అధ్యక్షులు దేగాం యాద గౌడ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత రెండు సంవత్సరాల క్రితం గ్రామంలో ఇదేవిధంగా గ్రామ బహి ష్కరణకు గురిచేశారని, గ్రామంలో ఎవరు మాట్లాడకుం డా, ఎవరు సరుకులు ఇవ్వకుండా, తాళారంపూర్ గ్రామంలో జరిగే రామాలయంలో పూజలు నిర్వహించ కుండా మహిళలను అడ్డుకున్న గ్రామ అభివృద్ధి కమిటీ ఆగడాలు జిల్లా అధికారులకు తెలిసిన విషయమేనని వారు పేర్కొన్నారు. గ్రామంలో సాంఘిక బహిష్కరణ విధించినప్పటికీ గీత కార్మిక కుటుంబాలు, దళిత కుటుంబాలు ఎంతో ఓపికగా వ్యవహరించడం జరిగిందని, మళ్లీ రెండు సంవత్సరాల క్రితం అదే గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు మళ్లీ సాంఘిక బహిష్కరణకు చేయడం వారి ఆగడాలకు నిదర్శనంగా నిలిచిందని వారు పేర్కొన్నారు. న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, జిల్లా, డివిజన్ పోలీస్ శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించి గ్రామ బుద్ధి కమిటీల ఆగడాలను కళ్లెం వేసేందుకు ప్రత్యేక చొరవ తీసుకొని వారికి అవగాహన కల్పించినప్పటికీ, అవేమీ పట్టనట్టుగా మళ్లీ ఇలాంటి సంఘటనలు ప్రభుత్వం కావడం వల్ల ఆర్మూర్ డివిజన్ గీత కార్మిక సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. సాంఘిక బహిష్కరణకు గురైన బాధిత కుటుంబాలకు న్యాయం చేసేందుకు సుమోటగా కేసు స్వీకరించి కొందరు గ్రామ అభివృద్ధి కమిటీలో వారి ఆగడాలు పెత్తందారి వ్యవస్థ కొనసాగుతుందని, జిల్లా డివిజన్ సంబంధిత అధికారులు, జిల్లా,డివిజన్ సేవాధికార సంస్థ ప్రత్యేక చొరవ తీసుకొని సాంఘిక బహిష్కరణ ఎత్తివేసి బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని, శాశ్వత పరిష్కారం కనుగొని పూర్తిగా గ్రామ కమిటీలో పెత్తందారీ వ్యవస్థ నియంత్రించి మళ్లీ ఇలాంటి సంఘటనలు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా ఉన్నత అధికారులపై ఉందని జిల్లా, ఆర్మూర్ డివిజన్ గీత కార్మిక సంఘం నాయకులు అధికారులను ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ కోరారు.

ఎస్వీ ప్రజా వైద్యశాల ప్రారంభించిన సర్పంచ్ యాదమ్మ వెంకటయ్యగౌడ్



కల్వకుర్తి (సింగిడి): వెల్దండ మండల కేంద్రంలో గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం గా ఎస్వీ ప్రజా వైద్యశాల ఆదివారం ప్రారంభమైంది. బ్యాంకు భవనంలో ఎన్నమ్స్ అధినేత డాక్టర్ హరికాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రిని వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు ఎన్నం భూపతిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఆసుపత్రి ప్రారం భోత్సవం సందర్భంగా నిర్వాహకులు అతిథులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువాలతో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేద ప్రజలకు కూడా పట్టణ ప్రాంతాల్లో లభించే స్థాయిలో అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా మెరుగైన వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లలేని పేదలకు స్థానికంగానే నాణ్యమైన వైద్యం అందించడం అభినందనీయమన్నారు. ఎస్వీ ప్రజా వైద్యశాల యాజ మాన్యం మాట్లాడుతూ గ్రామీణ పేదలకు సకాలంలో అత్యవసర వైద్య సేవలు అందించడంతో పాటు మెరుగైన చికిత్స అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువ చేయడంలో భాగంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రతి నెల రెండో, నాలుగో శనివారాల్లో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవస రమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని ఆసుపత్రి యాజమాన్యం ప్రకటించింది. గ్రామీణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసుపత్రిలో సాధారణ శస్త్రచికిత్సలు, చిన్న రంధ్రాల ద్వారా నిర్వహించే శస్త్రచికిత్సల నిపుణుడు డాక్టర్ శ్రీనివాసులు, సాధారణ వైద్య నిపుణుడు డాక్టర్ దినేష్ గౌడ్‌తో పాటు స్త్రీల వైద్యం, నరాల వైద్యం, గుండె వైద్యం, చర్మ వైద్యం, సాధారణ వైద్యం తదితర విభాగాలకు చెందిన వైద్య నిపుణుల సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యవసర సమయంలో వేగంగా వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రి ఏర్పాటు చేయడం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పలువురు పేర్కొన్నారు. స్థానిక ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో మరిన్ని వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని ఆసుపత్రి యాజమాన్యం సంకల్పిం చింది. ఈ కార్యక్రమంలో, వార్డు సభ్యులు పురుషోత్తం చారి, మసిగుండ్ల వెంకటేష్, నాయకులు తిరుపతి రెడ్డి, మదన్ గౌడ్, కొయ్యల పుల్లయ్య, జంగిలి కొండలు తదితరులు పాల్గొన్నారు.

టాలెంట్ ఐకాన్ అవార్డు అందుకున్న పల్లవి రెడ్డి

కూచిపూడి నృత్య రంగంలో విశేష సేవలు



జమ్మికుంట, (సింగిడి): ఉన్నత విద్యను అభ్యసించి కూచిపూడి నృత్య రంగంలో విశేష ప్రతిభ కనబరిచిన గుజ్జు పల్లవి రెడ్డి టాలెంట్ ఐకాన్ అవార్డు అందుకున్నారు. హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామానికి చెందిన గుజ్జు పల్లవి రెడ్డి కూచిపూడి నృత్య రంగంలో గత పది సంవత్సరాలుగా విశేష ప్రతిభను కనబరుస్తూ కళాకారిణి గా నృత్య ఉపాధ్యాయురాలిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. పల్లవి రెడ్డి ఇప్పటికే రెండుసార్లు గిన్నిస్ బుక్ లో స్థానం సంపాదించడం తోపాటు కూచిపూడి నృత్యంలో నంది అవార్డును కూడా అందుకున్నారు. అంతేకాకుండా ఆల్ ఇండియా స్థాయి కూచిపూడి పోటీల్లో మూడవ స్థానం సాధించి నాట్య మయూరి అవార్డును కూడా ఆమె కైవసం చేసుకున్నారు. విద్యాపరంగా బీటెక్ పూర్తి చేసిన పల్లవి రెడ్డి కూచిపూడి నరసింహులు కూడా అకాడమీకు విద్యను పూర్తి చేసి స్వయంగా హయగ్రీవ నాటి అకాడమీ స్థాపించి నృత్యం పై ఆసక్తి ఉన్న విద్యార్థులకు శిక్షణ అందిస్తున్నారు. నృత్యం పై మక్కువ ఉన్న 30 మంది అనాథ పిల్లలకు ఉచితంగా కూచిపూడి నృత్యాన్ని బోధిస్తూ కలతో పాటు సేవాభావాన్ని కూడా చాటుకుంటున్న గొప్ప మానవతావాది పల్లవి రెడ్డి. పల్లవి రెడ్డి అందిస్తున్న సేవలను గుర్తిస్తూ బెస్ట్ క్లాసికల్ డాన్సర్ టాలెంట్ ఐకాన్ అవార్డు కు ఎంపిక కావడం పట్ల కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు కళాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో పల్లవి రెడ్డి మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించి కూచిపూడి కళకు మరింత గుర్తింపు తీసుకురావాలని పలువురు కళా అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

ఉర్దూ పాఠశాల హెచ్ఎంను ప్రశంసించిన డీఈవో



నిజామాబాద్ (సింగిడి): ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ అథర్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి పార్థీ అశోక్‌ను ప్రశంసించారు. రెంజల్ మండలం కందకుర్తి ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ అథర్‌ను నిజామాబాద్ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా విద్యా శాఖ అధికారి పార్థీ అశోక్ శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కౌమి ఉర్దూ శిక్షక్ కర్మచారి సాంగ్ ఢిల్లీ వారి ఆధ్వర్యంలో గాలిబ్ ఇన్స్టిట్యూట్ లో జాతీయ అవార్డును అలీగేర్ యూనివర్సిటీ హెచ్ఓడి డాక్టర్ సుల్తాన్ అహ్మద్ చేతుల మీదుగా జిల్లా వాసి జాతీయ అవార్డు నందుకోవడం అభినందనీ యమని అన్నారు. ఈ కార్యక్రమంలో టి యు టి ఎఫ్ డిస్టిక్ ప్రెసిడెంట్ సోహెల్ పర్వేజ్ తదితరులు పాల్గొన్నవారు.

నిరక్షరాసులను అక్షరాస్యులుగా తీర్చి దిద్దుతున్న ఇందిర క్రాంతి పతం అధికారులు



ఆర్మూర్ , (సింగిడి): గ్రామాలలో చదువురాని మహిళలను, వృద్ధులను గుర్తించి వారికి విద్యా బోధన చేస్తూ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దుతున్న ఐకెపి అధికా రులు. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని 18 సంవత్సరాల నుంచి 75 సంవత్సరాల లోపు మహిళలను,వృద్ధులను, చదువురాని నిరక్ష రాసులను గుర్తించి వారికి సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు విద్యాబోధన చేస్తూ అక్షరాసులుగా తీర్చి దిద్దుతున్నారు. మోర్తాడ్ మండలం లో ఆదివారం మండల ఐకెపి ఎపిఎం పుప్పల గంగాధర్, ఇన్విజిలేటర్ తడకల శ్రీనివాస్, సీ.సీ.లు సంతోష్, మహేందర్, రాజేశ్వర్ లు విద్యా బోధన నేర్చుకుంటున్న మహిళలకు, వృద్ధ లకు ఉల్లాస్ పరీక్ష నిర్వహించారు. ప్రతి ఒక్కరు చదువుకొని కనీసం సంతకాలు చేసేలా ఉండాలన్న సదుద్దేశంతో, ప్రభుత్వ ఆదేశాల మేరకు తాము ఈ కార్యక్రమాన్ని మోర్తాడ్ మండలంలో అమలు చేస్తున్న మన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సీ.ఏ.లు, రుచిత,లావణ్య, వసుధ,వసంత, సుజాత, మహిళలు, వృద్ధులు, తదితరులు, పాల్గొన్నారు.

పైపులైను మరమ్మత్తులతో నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం



మధిర మండలం/ మునగాల, (సింగిడి): మునగాల (కృష్ణా పురం) గ్రామంలో జప హర్ ఎత్తిపోతల పథకం ద్వారా పంగవీడు నుండి ఎర్రుపాలెం వరకు నిర్మి స్తున్న పైపులైన్ మరమ్మ త్తులో భాగంగా గ్రామం లో నష్టపోయిన పత్తి రైతులకు ఎకరానికి రూ. 50,000 ఇస్తున్నట్లు పైపులైన్ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఆదివారం మాజీ గ్రామ సర్పంచ్ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతి నిధి కర్నాటి రామారావు, గ్రామ సర్పంచ్ భూక్యనాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కొత్తపల్లి నరసింహారావు, గ్రామశాఖ అధ్యక్షుడు పోచేపల్లి శంకర్రావు, కర్నాటి రామ్మోహన్ రావు, జేఈఈ ఈ మహేష్, ఈ జె ఈ శివసాగర్, పివిఆర్ ఎజిఎం విజయభాస్కర్, పివిఆర్ కంపెనీ నిర్వాహకులు భాష, గ్రామస్తులు ,రైతులు కలసి నష్టపోయిన పంటలను పరిశీలించారు. అదే విధంగా గ్రామంలో నష్టపోయిన మిగిలిన రైతులకు కూడా నష్టపరిహా రం అందేలా యాజమాన్యం సహకరించాలని, నష్టపరిహారం ఇవ్వాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు కోరారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి భారత రత్న అవార్డును ఇవ్వాలి

బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్



నిజామాబాద్ ప్రతినిధి (సింగిడి): కొండా లక్ష్మణ్ బాపూజీ 111 వ జయంతి సంద ర్భంగా హనుమాన్ జంక్షన్ లోని విగ్రహాల పార్కులో గల ఆయన విగ్రహానికి ఆదివారం బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా మాడవేడి వినోద్ కుమార్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్రోద్యమంలో గానీ, తెలంగాణ ఉద్యమం లోగాని కీలక పాత్ర పోషించారు. ఆయన తెలంగాణ జాతిపిత అని, ఆయనకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డు ను ఇవ్వాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ట్యాంక్ బాండ్‌పై ఆయన విగ్రహం ఏర్పాటు చేయాల న్నారు. కొండాలక్ష్మణ్ బాపూజీ తెలంగాణ మలి దశ ఉద్యమం లో తెలంగాణ వ్యాప్తంగా నిర్వహిం చిన రథ యాత్ర లో మేము భాగస్వామ్యం అయి నందుకు గర్విస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు కంచరి రవికుమార్, కొట్టాల రామ కృష్ణ, అసోసియేటెడ్ అధ్యక్షులు ఎ మోహన్, గౌరవ సలహాదారులు రమణ స్వామి, కొట్టూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పిఆర్సీ, డిఏలకు సంబంధించిన జీవోలను తక్షణమే విడుదల చేయాలి

పిఆర్‌టీయూ తెలంగాణా జిల్లా గౌరవ అధ్యక్షులు కృపాల్ సింగ్ సోడి డిమాండ్

నిజామాబాద్ ప్రతినిధి (సింగిడి): రాష్ట్రంలో త్వరలో జడ్పిటిసి, ఎంపీ టీసీ ఎన్నికలకు సంబంధించిన ప్రకటన వెలువడే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ముందుగానే చర్యలు చేపట్టి, ఎన్నికల నోటిఫికేషన్ వెలువడక ముందే పిఆర్సీ, డిఏ లకు సంబంధించిన జీవోలను విడుదల చేసి ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఎన్నికల కారణంగా పిఆర్సి, డిఏలకు సంబంధించిన ప్రతి పాదనలు వెనక్కి వెళ్ళిన సంద ర్భాలు ఉన్నాయని కావున సమ స్యల పరిష్కా రంలో ప్రభుత్వం జాప్యం చేసే ధోరణి అవలంబిం చడం సరికాద న్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఉద్యోగ, ఉపాధ్యా య, పెన్షనర్లు తదుపరి కార్యాచరణకు సిద్ధమవుతారని పిఆర్టీ యూ తెలంగాణ పక్షాన జిల్లా గౌరవ అధ్యక్షులు కృపాల్ సింగ్ సోడి డిమాండ్ చేశారు.



మొబైల్ స్మార్ట్‌ఫోన్‌తోనే యువతలో సృజనాత్మకతకు కొత్త అవకాశాలు





కల్వకుర్తి (సింగిడి): విద్యార్థుల్లో ఆధు నిక సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడంతో పా టు, వారి సృజనాత్మకతను ప్రోత్సహించే లక్ష్యంతో హైద రాబాద్‌లోని టాస్క్ కార్యాలయంలో మొబైల్ ఫిల్మ్‌మే కింగ్ అండ్ సినిమాటోగ్రఫీ పేరుతో ఒకరోజు వర్క్‌షా ప్‌ను నిర్వహించారు. వివిధ కళాశాలలకు చెందిన 56 మంది విద్యార్థులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వర్క్‌షాప్‌లో మొబైల్ ఫిల్మ్‌మేకింగ్, ఫోటోగ్రఫీ ప్రాథమిక అంశాలు, కెమెరా సాంకేతికతలు, ఫ్రేమింగ్, లైటింగ్, విజువల్ స్టోరీటెల్లింగ్, ప్రాథమిక సినిమాటోగ్రఫీ తదితర అంశాలపై విద్యార్థులకు ప్రా యోగిక శిక్షణ అందించారు. స్మార్ట్‌ఫోన్‌తోనే నాణ్యమైన విజువల్స్‌ను ఎలా రూపొందించాలి, ఒక కథను ప్రేక్షకు లను ఆకట్టుకునే విధంగా ఎలా చిత్రీకరించాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి వర్క్‌షాప్‌కు హాజరైన విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి, వారి ఆసక్తులు, నేర్చుకున్న అంశాలు, భవిష్యత్ లక్ష్యాల గురించి తెలుసుకున్నారు. టెక్నాలజీతో ఎన్నో అవకా శాలు.. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో సాంకేతికత యువతకు ఎన్నో కొత్త అవకాశాలను అందిస్తోంద న్నారు. గతంలో ఫిల్మ్‌మేకింగ్, ఫోటోగ్రఫీ కోసం ఖరీదైన కెమెరాలు, ప్రత్యేక పరికరాలు అవసరమయ్యే వని, ప్రస్తుతం మన చేతిలో ఉన్న స్మార్ట్‌ఫోన్‌తోనే మంచి ఆలోచనను, కథను, విజువల్‌ను ప్రపంచానికి పరిచయం చేసే అవకాశం ఉందన్నారు. విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా తమకు ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రాయోగిక నైపు ణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఫోటోగ్రఫీ, ఫిల్మ్‌మేకింగ్, కంటెంట్ క్రియేషన్ వంటి రంగాల్లో ప్రతిభను పెంపొందించుకుంటే భవిష్యత్‌లో ఉపాధితో పాటు స్వయం ఉపాధి అవకాశాలను కూడా సృష్టించుకోవచ్చన్నారు. ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. వర్క్‌షాప్‌లో నేర్చుకున్నవిషయాలను కేవలం కార్యక్రమానికే పరిమితం చేయకుండా, వాటిని ఆచరణలో పెట్టాలని విద్యార్థులకు సూచించారు. కొత్త విషయాలు నేర్చుకో వాలనే ఆసక్తి, సృజనాత్మక ఆలోచన, నిరంతర సాధన ఉంటే ఏ రంగంలోనైనా మంచి అవకాశాలను అందిపు చ్చుకోవచ్చని అన్నారు. అనంతరం వర్క్‌షాప్‌ను విజయ వంతంగా పూర్తి చేసిన 56 మంది విద్యార్థులకు సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్లను అందజేశారు. విద్యార్థులతో కలిసి కార్యక్రమం గురించి చర్చించి, వారి భవిష్యత్ లక్ష్యాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫిల్మ్‌మేక

ప్రభాతనవ సింగిడి తెలుగు దినపత్రిక ప్రతి రంగూ ఓ నిజం

సింగిడి

బాపూజీ ఆశయాలు నేటితరానికి స్ఫూర్తిదాయకం

బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మేయర్ కోలగాని శ్రీనివాస్



కరీంనగర్, (సింగిడి): బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలు, త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ అన్నారు.కరీంనగర్‌లో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చౌరస్తాలో నిర్వహిం చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన దేశం, తెలంగాణ కోసం చేసిన సేవలను స్మరించుకున్నారు.భారత స్వాతంత్ర్య సంగ్రామంతో పాటు నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా సాగిన పోరాటాల్లో బాపూజీ పాత్ర చిరస్మరణీయమని మేయర్ పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1969 ఉద్యమంలో మంత్రి పదవిని సైతం త్యాగం చేసిన నిబద్ధత కలిగిన గొప్ప నాయకుడని కొనియాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు వాసాల రమేష్, మాసం గణేష్, చొప్పరి జయశ్రీ వేణు, వేముల కవిత చంద్రశేఖర్, పద్మశాలి సంఘం నాయకులు మెతుకు సత్యం, అడిచర్ల రాజు, దేవసాని సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటనతో కార్యకర్తలు, ప్రజల్లో నూతనోత్సాహం

రూ.60 కోట్లతో నిర్మించిన నూతన కలెక్టరేట్ ప్రారంభం. బీజేపీ, బీఆర్ఎస్‌పై సూడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి విమర్శలు



కరీంనగర్, (సింగిడి): ఈ నెల 30న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల్లో పర్యటించనున్న నేపథ్యంలో కార్యకర్తలు, ప్రజల్లో నూతనోత్సాహం నెలకొంటుందని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు.సిటీ కాంగ్రెస్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ, రూ. 60 కోట్లతో నిర్మించిన నూతన కలెక్టరేట్ భవనాన్ని సీఎం ప్రారంభించడంతో పాటు తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు.కలెక్టరేట్ పరిసరాల్లో సుడా నిధులతో సుమారు రూ. 3 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు నరేందర్‌రెడ్డి వివరించారు. ప్రధాన రహదారి నిర్మాణానికి రూ.కోటి, హెలిప్యాడ్‌కు రూ. 65 లక్షలు, ఉద్యానవనాలు, కృత్రిమ నడక మార్గానికి రూ.కోటి, పాత భవనం రూపురేఖల మెరుగుదలకు రూ. 30 లక్షలు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు.
బీజేపీ నాయకులు నీటి విడుదల అంశంలో నాటకాలు ఆడుతున్నారని, చాకలి ఐలమ్మ జయంతి వేడుకల్లో దాడికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. దాడుల సంస్కృతిని ప్రోత్సహించడం సరికాదని, తమ సహనాన్ని పరీక్షించవద్దని హెచ్చరించారు.కేబుల్ వంతెనపై విద్యుత్ దీపాలు వెలగకపోవడానికి గతంలో లోపభూయిష్టంగా చేపట్టిన టెండర్ ప్రక్రియే కారణమని, రహదారి పైవంతెన నిర్మాణం ఆలస్యానికి ప్రధాన స్తంభాల రూపకల్పన అందించడంలో మూడేళ్ల జాప్యమే కారణమని తెలిపారు.బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఉన్న చీకటి ఒప్పందం కారణంగానే ఇరు పార్టీలు పరస్పరం విమర్శించుకోవడం లేదని నరేందర్‌రెడ్డి ఆరోపించారు. శాసనసభలో సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ నేతల భూవ్యవహారాలను బయట పెట్టిన నేపథ్యంలోనే సిరిసిల్లలో సీఎం పర్యటనపై ఆ పార్టీ నేతలు ఉలిక్కిపడుతున్నారని అన్నారు. “ఇన్నిరోజులు ఒక లెక్క, ఇక నుంచి మరో లెక్క.కేటీఆర్ ఇక కాస్కో” అంటూ వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు వరాల నర్సింగం, పర్వతం మల్లేశం, జగన్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయం

మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్



జమ్మికుంట,(సింగిడి): స్వాతంత్ర్య సమరయోధుడిగా, తెలంగాణ ఉద్యమకారుడిగా ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహనీయుడు తెలంగాణ సాధన కోసం పదవులను సైతం త్యాగం చేసిన గొప్ప నాయకుడు కొండ లక్ష్మణ్ బాపూజీ అని మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ అన్నారు. ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, మలిదశ తెలంగాణ ఉద్యమానికి మార్గదర్శిగా నిలిచిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయన సేవలు, పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ దివ్య స్మృతికి ఘన నివాళులు తెలపడం జరిగిందని పేర్కొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని త్వరలోనే కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని పద్మశాలి కుల బంధువులు ఐకమత్యంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చుంచు రమాదేవి, దిడ్డి రాము,మాజీ జడ్పీటీసీ అరుకాల వీరేశలింగం, బొద్దుల రవీందర్,ఉడుత రమేష్ పద్మశాలి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ప్రారంభోత్సవ ఏర్పాట్లపై అధికారుల కసరత్తు

సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో ప్రాంగణాన్ని పరిశీలించిన, నగర పాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

కరీంనగర్, (సింగిడి): ఈ నెల 30న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా కరీంనగర్‌లో నిర్మించిన నూతన సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదా యం ప్రారంభం కానున్న నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. ఆదివారం నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ జిల్లా యంత్రాంగంతో కలిసి కలెక్టరేట్ ప్రాంగణా న్నిక్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాల్లో పర్యటించిన కమిషనర్ పారిశుధ్యం, విద్యుత్ దీపాలు, వాహనాల నిలిపే ప్రదేశాలను తనిఖీ చేశారు. ప్రారంభోత్సవ సమయానికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని పారిశుధ్య విభాగం అధికారులను ఆదేశించారు. సీఎం పర్యటన నేపథ్యంలో నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేసిన ఆయన, నగర పరిసరాల పరిశుభ్రతతో పాటు కలెక్టరేట్‌లో ప్రజలకు, సందర్శకులకు అవస రమైన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లా యంత్రాంగంతో సమస్వ యం చేసుకుని అన్ని ఏర్పాట్లను సకాలంలో పూర్తి



చేసి ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఈలు వెంకటేశ్వర్లు, దేవేందర్‌రెడ్డి, ఏఈలు, పారిశుధ్య విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ నేల కన్న మహోన్నత త్యాగధనుడు బాపూజీ

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర డిప్యూటీ మేయర్, యాదగిరి సునీల్‌రావు యువమోర్చా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

కరీంనగర్, (సింగిడి): ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడు కలు, మహిళా సాధికారత కార్యక్రమం, రక్తదాన శిబిరం కరీంనగర్‌లో ఘనంగా నిర్వహించారు. వివిధ కార్యక్రమాల్లో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్‌రావు పాల్గొన్నారు.పద్మశాలి సంఘం ఆధ్వ ర్యంలో ఎన్టీఆర్ చౌరస్తాలో నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో సునీల్‌రావు పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. బాపూజీ తెలంగాణ నేల కన్న మహోన్నత త్యాగధనుడని, ఆయన జీవితం ఆత్మ గౌరవ పోరాటానికి, నిస్వార్థ సేవకు ప్రతీక అని అన్నారు. స్వాతంత్ర్య సమరంతో పాటు 1952 గైర్‌ముల్కీ ఉద్యమం, 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని గుర్తుచేశారు.

మహిళలు స్వయం ఉపాధి సాధించాలి...
సక్సెస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యూటీ సొల్యూషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధ్రువపత్రాల ప్రదానో త్సవంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సునీల్‌రావు ధ్రువపత్రాలు అందజేశారు. గత



పదేళ్లలో సుమారు 2,500 మంది మహిళలకు అందం, అలంకరణ రంగంలో శిక్షణ ఇచ్చి స్వ యం ఉపాధి వైపు నడిపిస్తున్న సంస్థ నిర్వాహ కురాలు స్వప్నను అభినందించారు.మహిళలు ఆత్మవిశ్వాసం, స్వయంకృషితో ఆర్థిక స్వావలం బన సాధించాలని, ఏ రంగంలోనైనా విజయానికి నిరంతర శ్రమ, ఓర్పు, నూతన సాంకేతిక పరి జ్ఞానంపై అవగాహన అవసరమని సునీల్‌రావు అన్నారు. గ్రామీణ ప్రాంతాల మహిళలకు సైతం శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించేలా కార్యక్రమా లను విస్తరించాలని సూచించారు. మహిళా సాధి కారత కుటుంబ, సమాజ అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు.

యువమోర్చా ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం....
ప్రధాని నరేంద్ర మోదీ ప్రజాజీవితంలో 25 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా ‘సేవా సంకల్ప్ అభి యాన్’లో భాగంగా భారతీయ జనతా యువమో ర్చా కరీంనగర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. నగరమేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు శిబిరాన్ని ప్రారంభించారు. సునీల్‌రావు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడే రక్తదానం అత్యంత పవిత్రమైన సేవ అని అన్నారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనా లని పిలుపునిచ్చారు. శిబిరంలో పలువురు యువ కులు, యువమోర్చా నాయకులు, కార్యకర్తలు రక్తదానం చేశారు.కార్యక్రమాల్లో కార్పొరేటర్లు వాసాల రమేష్, వేముల చంద్రశేఖర్, చొప్పరి జయశ్రీ, మాసం గణేష్ తదితరులు, బీజేపీ నాయ కులు, పద్మశాలి సంఘం ప్రతినిధులు, మెతుకు సత్యం, దేవసాని సత్యనారాయణ, అడిచర్ల రాజు, ప్రజా సంఘాల నాయకులు, మహిళలు, యువమోర్చా కార్యకర్తలు పాల్గొన్నారు.

నిస్వార్థ సేవకుడికి దక్కిన అరుదైన గౌరవం

డాక్టరేట్ పొందిన ఇమ్మడి సతీష్
ఊపిరి ఉన్నంతవరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తా ..
తెలంగాణ యువత రాష్ట్ర అధ్యక్షులు ఇమ్మడి సతీష్



జమ్మికుంట, (సింగిడి): జమ్మి కుంట మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ కాలనీకి చెందిన తెలంగాణ యువత రాష్ట్ర అధ్యక్షులు ఇమ్మడి సతీష్‌కు అరుదైన గౌరవం దక్కింది. నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తూ కష్టాలలో ఉన్న వారికి అండగా నిలిచిన యువ నాయకుడికి ఆదివారం బెంగళూర్‌లో సతీష్ చేసిన సేవలను గుర్తించి డాక్టరేట్ ప్రధానం చేశారు. ఆసియా ఇంటర్నేషనల్ రీసెర్చ్ కల్చరల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఇమ్మడి సతీష్ కు డాక్టరేట్ ప్రధానం చేశారు. ఆదివారం బెంగళూరులో జరిగిన ఒక కార్యక్రమంలో సతీష్ అందించిన సేవలను దృష్టిలో పెట్టుకొని ఆయనకు డాక్టరేట్ అందించి సత్కరించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లా డుతూ, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలబడుతూ వారికి బాసటగా నిలబడి వారికి అందించిన సేవలను గుర్తించి తనకు డాక్టరేట్ ప్రధానం చేయడం తనపై మరింత బాధ్యత పెరిగిందని భవిష్యత్తులో ఇదే ఉత్సాహంతో మరిన్ని సేవా కార్యక్రమాలు



నిర్వహిస్తానని సతీష్ పేర్కొన్నారు. సాధారణ కుటుంబంలో పుట్టిన నాకు కష్టాల విలువ తెలుసునని కరోనా లాంటి కష్ట కాలంలో కూడా ఎంతోమందికి చేయూతను అందించి ఎన్నో కుటుంబాలకు అండగా నిలిచానని పేర్కొన్నారు. గతంలో జమ్మికుంట మున్సిపాలిటీలో కురిసిన భారీ వర్షాల సమయంలో లోతట్టు ప్రాంతాలలో పర్యటించి వరద నీటిలో నష్టపోయిన కుటుంబా లకు నిత్యవసర సరుకులను అందించడం జరిగిందని తెలిపారు. ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని చేసిన సహాయం చెప్పడం తనకు అలవాటు లేదని తాను చేసిన సేవలను గుర్తించి ఆసియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ వారు అందించిన ఈ డాక్టరేట్ తో నా బాధ్యత మరింత పెరిగిందని తనకు ఈ అవకాశం కల్పించిన యూనివర్సిటీ వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని సతీష్ తెలిపారు.

సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలి

‘సేవా సంకల్ప అభియాన్’లో భాగంగా బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం
నగర మేయర్ కొలగాని శ్రీనివాస్



కరీంనగర్, (సింగిడి): యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ప్రజలకు అండగా నిలవాలని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవను పురస్కరించుకుని చేపట్టిన ‘సేవా సంకల్ప అభియాన్’లో భాగంగా ఆదివారం నగరంలోని ఎస్‌బీఎస్ ఫంక్షన్ హాల్‌లో బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావుతో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, రక్తదానం ద్వారా మరొకరి ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. మోదీ 25 ఏళ్లుగా దేశ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నారని పేర్కొ న్నారు. ఆయన సేవా స్ఫూర్తితో యువత రక్తదానంతో పాటు ఇతర సామాజిక కార్యక్రమాల్లోనూ భాగస్వాములు కావాలని సూచించారు.ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం వివిధ రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని మేయర్ తెలిపారు. భవిష్యత్తులోనూ దేశ సేవకు యువత మరింతగా ముందుకు రావా లని ఆకాంక్షించారు. రక్తదాన శిబిరం నిర్వహించిన బీజేవైఎం నాయకులు, కార్యకర్తలను అభినందించారు.కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు చొప్పరి జయశ్రీ, పొన్నం లక్ష్మీ మొండయ్య, మాసం గణేష్, గాజె రమా శివరాం, ఎన్నం లక్ష్మీ ప్రకాష్‌తో పాటు బీజేపీ నాయకులు గుజ్జు శ్రీనివాస్, అవదుర్తి శ్రీనివాస్, చంద్రమౌళి,ఆనంద్,శివరాజ్, గాయత్రి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులుగా నరేందర్, మాధురి



మల్లాపూర్, (సింగిడి): జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మల్లాపూర్ మండలం కొత్త దాంరాజ్ పల్లి కి చెందిన సింగు నరేందర్, మాధురి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకున్నారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఘనంగా సన్మానించి పురస్కారాలు అందజేశారు. విద్యార్థుల విద్యా ప్రగతి, అభివృద్ధికి చేసిన కృషికి గుర్తింపుగా ఈ పురస్కారాలు లభించాయి. ఈ కార్యక్రమంలో డీఈఓ రాము, ట్రస్మా మండల అధ్యక్షుడు సీబీ అనిల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

సేవా సంకల్ప్ అభియాన్‌లో రక్తదాన శిబిరం.. భారీగా తరలివచ్చిన బిజెపి శ్రేణులు..



జమ్మికుంట,(సింగిడి): భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా జమ్మికుంట పట్టణ, జమ్మికుంట రూరల్, ఇల్లంద కుంట, వీణవంక ప్రాంతాల బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో ఆదివారం రక్తదాన శిబిరాన్ని ఘనం గా నిర్వ హించారు. ప్రజాసేవలో భాగంగా నిర్వ హించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, యువకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని రక్త దానం చేశా రు. నాయకులు మాట్లాడుతూ.. రక్త దానం అత్యంత గొప్ప సామాజిక సేవ అని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఎంతోమంది ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో రక్తదాన శిబిరాలను నిర్వహించడం ద్వారా రక్త నిల్వలను పెంచేందుకు, అవసరమైన వారికి సకా లంలో రక్తం అందించేం దుకు సహకారం అందిం చినట్లవుతుందని తెలిపారు. ఒక వ్యక్తి చేసే రక్తదా నం మరొకరి ప్రాణాలను కాపాడే అవకాశం కల్పి స్తుందని పేర్కొన్నారు. సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా ప్రజలకు ఉపయోగపడే అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు బీజేపీ, బీజేవై ఎం నాయకులు, కార్యకర్తలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. యువత పెద్ద సంఖ్యలో రక్తదాన కార్యక్రమంలో పాల్గొని సామా జిక బాధ్యతను చాటుకోవా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు సంగ నరేష్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ పుప్పాల రఘు, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కొల్కని రాజు పాల్గొన్నా రు.అలాగే సీనియర్ నాయకులు శీలం శ్రీనివాస్, టంగుటూరి రాజ్‌కుమార్, బచ్చు శివకుమార్, సీ హెచ్. నరసింహారాజు, రాచపల్లి ప్రశాంత్, కైలాకోటి గణేష్, మహేష్, సురేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.ఇల్లందకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి వెంకటరమణ రెడ్డి, గుత్తికొండ రాంబాబు, ప్రభాకర్, పవన్, జమ్మికుంట రూరల్ మండల అధ్యక్షుడు దొంతరవేన రమేష్, సంపెల్లి సంపత్ రావు, ఆకుషాపూర్ గ్రామ సర్పంచ్ కవిడే కుమార్, ఈశ్వర్, బాలచందర్, హరీష్, కొమ్ము అశోక్, శ్రీధర్, పల్లపు రవి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.బీజేవైఎం నాయకులు పంజాల అనిల్, ఆవుల తిరుపతి, తూర్పాటి శంకర్, గండు హరి కృష్ణ, సురేందర్ రెడ్డి, గోపి, సాయి, మణి, ఆదిత్య తదితరులతో పాటు ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రక్త దాన శిబిరాన్ని విజయవంతం చేశారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరినీ నిర్వాహ కులు అభి నందించారు. భవిష్యత్‌లోనూ ప్రజలకు ప్రత్య క్షంగా ఉపయోగపడే సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని నాయకులు తెలిపారు.

కొండగట్టు అంజన్నను దర్శించుకున్న హైకోర్టు జడ్జి ఈవి వేణుగోపాల్

మల్యాల, (సింగిడి): జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కొండగట్టులో ఆదివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ఈవి వేణుగోపాల్ స్వామి వారిని దర్శిం చుకున్నారు. ముందుగా పోలీసులు గౌరవం వందనం స్వీకరిం చిన అనంతరం దేవస్థానంలో ఈవో అంజన రెడ్డి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వచనం అందించి స్వామి శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ సునీల్, అర్చకులు చిరంజీవి, కపిందర్, మారుతి, మల్యాల ఎస్ఐ సందీప్ తదితరులు ఉన్నారు.



ఏకగ్రీవ ఆమోదం పొందిన

అర్బన్ బ్యాంక్ ఎజెండా

ముగిసిన సహకార అర్బన్ బ్యాంక్ సర్వసభ్య సమావేశం సభ్యుల ఏకగ్రీవ ఆమోదంతో బ్యాంకు నిర్వహణకు సంబంధించిన ఎజెండా ఆమోదం.

పీఏసీ చైర్మన్ గడ్డం విలాస్‌రెడ్డి



కరీంనగర్, (సింగిడి): కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ సర్వసభ్య సమావేశం ఆదివారం రెవెన్యూ గార్డెన్స్‌లో పీఏసీ చైర్మన్ గడ్డం విలాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహిం చారు. బ్యాంకు నిర్వహణకు సంబంధించిన ఎజెండాపై చర్చించి, సభ్యుల ఏకగ్రీవ ఆమోదం పొందారు. ఈ నెల 13న నిర్వహించాల్సిన సమావేశానికి అవసరమైన కోరం లేకపోవ డంతో సమావేశం వాయిదా పడింది. ముందుగా ప్రకటించిన ప్రకారం తాజాగా నిర్వహించిన సమావేశంలో బ్యాంకు కార్యకలాపాలకు సంబంధించిన అంశాలను ఆమోదించారు. సమావేశంలో మడుపు మోహన్, ముక్క భాస్కర్, ముద్దసాని క్రాంతి, మూల లక్ష్మి, ఈ.లక్ష్మణరాజు, ఏ.విద్యాసాగర్, రేగొండ సందీప్, ఎం.డి. షాముద్దీన్, మంగి రవీందర్, నాగుల సతీష్, మార్కా రాజుతో పాటు బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణ అధికారి సునుగొండ శ్రీనివాస్, పలువురు బ్యాంకు సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అపూర్వ ఎన్‌క్లేవ్‌లో డ్రైనేజీ సమస్యల పరిశీలన

సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం అధికారులతో సమన్వయం, కార్పొరేటర్ ఆకుల నర్మద నర్సన్న



కరీంనగర్, (సింగిడి): నగరంలోని 11వ డివిజన్ పరిధి అపూర్వ ఎన్‌క్లేవ్ కాలనీలో డ్రైనేజీ సమస్యలను కార్పొరేటర్ ఆకుల నర్మద నర్సన్న క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. కాలనీవాసుల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు డ్రైనేజీ వ్యవస్థ, మురుగునీటి ప్రవాహాన్ని పరిశీలించి, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించేలా సంబంధిత అధికా రుల దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తామని కార్పొరేటర్ తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం తన ప్రధాన బాధ్యత అన్నారు.11వ డివిజన్‌లో డ్రైనేజీ, రహదారులు, తాగునీరు, వీధి దీపాలకు సంబంధించిన సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులతో సమన్వయం చేసి పరిష్కారానికి కృషి చేస్తామని నర్మద నర్సన్న పేర్కొన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులు



వెల్గటూర్, (సింగిడి): వెల్గటూర్ మండల కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ కూడలి వద్ద మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు బండారి నరేష్,సభ్యులు బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సభ్యులు మాట్లాడుతూ.. తెలంగాణ సమాజానికి బాపూజీ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. తొలి,మలి దశ తెలంగాణ ఉద్యమం లో కీలక పాత్ర పోషించారని కొనియాడారు.తనజీవితకాల మంతా అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పరితపించిన గొప్ప నాయకుడు బాపూజీ అన్నారు.కార్యక్రమంలో పద్మశాలి సంఘం యూత్ అధ్యక్షులు గాడిపెల్లి మహేష్,పెద్దూరి భరత్ కుమార్,వేముల శేఖర్,నక్క సురేష్,వెలగందుల సంతోష్, కర్నాల నాగరాజు, గాదాసు రాజేందర్, గాడిపెల్లి రమేష్,గాలి పెల్లి సాయిరాం,సిరిపురం తిరుపతి,దావనపల్లి రాజయ్య,నక్క మహేష్,గాడి పెల్లి లక్ష్మీనారాయణ, పెద్దూరి నారాయణ, కటకం సాయి,గాడిపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వివాదాస్పదంగా మారిన

ఐలమ్మ జయంతి వేడుకలు

కాంగ్రెస్, బీజేపీ రాజకీయ వివాదంగా మారిందని రజక సంఘం నేతల ఆరోపణలు
ఇరు వర్గాలు పోలీసులకు ఫిర్యాదు,రజకులపై కేసులు
జిల్లా రజక సంఘం అధ్యక్షుడు రాచకొండ నరేష్



కరీంనగర్(సింగిడి):నగరంలోని చిట్టెల్ల ఐలమ్మ చౌరస్తాలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలు ఉద్రిక్తతకు దారితీశాయి. కార్యక్రమంలో చోటుచేసుకున్నవివాదం కుల వివాదంగా మొదలై కాంగ్రెస్, బీజేపీ మధ్య రాజకీయ వివాదంగా మారిందని జిల్లా రజక సంఘం నేతలు ఆరో పించారు. ఘటనపై ఇరు వర్గాల నుంచి ఫిర్యాదులు అందినట్లు తెలిపారు.జయంతి వేడుకలకు మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మె ల్యేలు, అధికారులు ఆలస్యంగా హాజరుకావడం, తగిన ఏర్పాట్లు లేకపోవడం, మంత్రి ఐలమ్మగురించి మాట్లాడకపోవడం రజకుల్లో అసంతృప్తికి కారణమైందని సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నిరసన వ్యక్తం చేస్తున్న సమయంలో ఓ వ్యక్తి జోక్యం చేసుకోవడంతో వివాదం ముదిరిందని తెలిపారు.రజక యువనేత మహేష్‌పై కొందరు వ్యక్తులు దాడి చేయడంతో పాటు చాకలి ఐల మ్మను, రజక సమాజాన్ని దూషించారని ఆరోపిస్తూ జిల్లా రజక సం ఘం అధ్యక్షుడు రాచకొండ నరేష్ పోలీ

ప్రభాతనవ సింగిడి తెలుగు దినపత్రిక ప్రతి రంగూ ఓ నిజం

సింగిడి

మృత్యువును జయించి ఇంటికి చేరిన

స్పందనకు పెరుక సంఘం భరోసా..!!

చికాగో ప్రమాదం నుంచి కోలుకున్న యువతికి ఆత్మీయ పరామర్శ
కష్టకాలంలో అండగా నిలిచిన సంఘం
కుటుంబానికి రూ.1.51 లక్షల ఆర్థిక సహాయం





గోదావరిఖని (సింగిడి): చికాగోలో జరిగిన తీవ్ర ప్రమా దంలో గాయపడి, కొంతకాలం చికిత్స అనంతరం కోలుకుని స్వస్థలానికి చేరుకున్నమంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్‌కు చెందిన లగిశెట్టి స్పందన ను పెద్దపల్లి జిల్లా పెరుక సంఘం నాయకులు పరామర్శించారు. ప్రమాద సమయంలో కుటుంబం ఎదుర్కొన్న క్లిష్ట పరిస్థితులను గుర్తుచేసుకుంటూ స్పందన కుటుంబానికి ధైర్యం చెప్పారు. మే 31న చికాగో నగరంలో జరిగిన ప్రమాదంలో స్పందన తీవ్రంగా గాయపడింది. మెట్రో స్టేషన్ పైభాగం నుంచి కిందపడటంతో ఆమెకు తీవ్ర గాయాలు కాగా, పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ కోమాలోకి వెళ్లింది. దీంతో తల్లిదండ్రులు లగిశెట్టి శ్రీనివాస్, సునీత దంపతులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

కష్టకాలంలో కుటుంబానికి అండగా..

స్పందన కుటుంబం ఆపదలో ఉన్న సమయంలో పెద్దపల్లి జిల్లా పెరుక సంఘం మానవతా దృక్పథంతో ముందుకొచ్చింది. రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కందుల సంధ్యారాణి, పెద్దపల్లి జిల్లా పెరుక సంఘం అధ్యక్షులు దుండె మల్లేశం, రామగుండం కార్పొరేషన్ పెరుక సంఘం అధ్యక్షులు పోతరాజుల అంజయ్య ఆధ్వర్యంలో సంఘ నాయకులు కుటుంబాన్ని పరామర్శించి అండగా నిలిచారు. కుటుంబానికి తక్షణ సహాయంగా రూ. 1,51,200 ఆర్థిక సాయం అందజేశారు. ఆపద సమయంలో కుటుంబాన్ని ఒంటరిగా వదిలిపెట్టకుండా తమ వంతు సహకారం అందించిన పెరుక సంఘం నాయకుల సేవాభావాన్ని పలువురు అభినందించారు.

కోలుకుని ఇంటికి చేరడంతో మరోసారి పరామర్శ

తీవ్ర అనారోగ్య పరిస్థితులను అధిగమించి స్పందన చికిత్స అనంతరం స్వస్థలానికి చేరుకోవడంతో పెరుక సంఘం సభ్యులు మరోసారి ఆమెను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆమె పూర్తిగా కోలుకుని సాధారణ జీవితం కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కందుల సంధ్యారాణి మాట్లాడుతూ.. స్పందన ప్రమాదానికి గురైన సమయంలో కుటుంబం పడిన బాధ ఎంతో కలచివేసిందన్నారు. ఆ సమయంలో పెరుక సంఘం తరపున కుటుంబానికి అండగా నిలిచామని తెలిపారు. ప్రస్తుతం స్పందన కోలుకుని ఇంటికి చేరుకోవడం ఆనందంగా ఉందని, ఆమె సంపూర్ణ ఆరోగ్యంతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మీస రఘు, లెగిశెట్టి చంద్రమౌళి, కందుల సత్యనారాయణ, మీస వికాస్, తిప్పని రాయలింగు, కందుల శంకరయ్య, కందుల పోచం తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లకు ముందస్తు ఏర్పాట్లు

అక్టోబరు 1 నాటికి కేంద్రాలు సిద్ధం చేయాలి
కలెక్టర్ కె.హరిత



కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి,(సింగిడి): వానాకాలం 2026-27 సీజన్‌లో వరి ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశిం చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరే ట్‌లో పౌరసరఫరాల శాఖ అధికారులు, కొనుగోలు ఏజెన్సీ ల ప్రతినిధులతో ఆమె సమీక్ష నిర్వహించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ధాన్యం నిల్వకు అవసరమైన గోదాములను వెంటనే గుర్తించి సిద్ధం చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలను లోతట్టు ప్రాంతాల్లో కాకుండా ఎత్తైన, చదునైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. సంబంధిత ఏజెన్సీల తో ముందస్తు సమావేశాలు నిర్వహించి సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు.

అక్టోబరు 1 నాటికి ప్రారంభం

జిల్లాలోని అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించి అక్టోబరు ఒకటి నాటికి కొనుగోళ్లు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్రాలు ప్రారంభించిన అనంతరం వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతోపాటు నిర్దేశించిన 16 ప్రశ్నలకు సంబంధించిన నిజసమయ ఫొటోలను తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలన్నారు. గత సీజన్‌కు సంబంధించిన ధాన్యం, గన్నీ సంచుల లెక్కలను కొనుగోలు ఏజెన్సీలు త్వరితగతిన సరిచేయాలని సూచించారు. పాత సీజన్ లెక్కలు పూర్తిగా తేల్చిన తర్వాతే కొత్త సీజన్‌కు సంబంధించిన ఏర్పాట్లు చేపట్టాలని స్పష్టం చేశారు.

రవాణాపై ప్రత్యేక దృష్టి

ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం రవాణా వాహనాల వివరాలు, గన్నీ సంచుల నిల్వ, లారీల రవాణాకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. నిబంధనలను కచ్చితంగా అమలు చేస్తూ రైతులకు సకాలంలో పారదర్శకమైన సేవలు అందేలా అన్నిశాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ యువరాజ్ మర్మట్, ఎం. డేవిడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ యాదవ్, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సోడల్ అధికారి భాస్కర్, మార్కెట్ చైర్మన్ మంగ, జడ్పీ సీఈవో, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి హైమద్, రవాణా శాఖ, బాలల సంరక్షణ శాఖ అధికారులు, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పై వ్యాఖ్యలకు

భగ్గుమన్న బీఆర్ఎస్.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దిష్టిబొమ్మ దహనం
ముందస్తు అరెస్టులతో ఉద్రిక్తత



సుల్తానాబాద్, (సింగిడి): మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీ ఆ ర్‌పై షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన అ నుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ సుల్తానా బాద్ మం డల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు ఆందోళనకు దిగారు. స్థానిక శాస్త్రినగర్ వద్ద ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దిష్టిబొమ్మను దహనం చేసి తీవ్రనిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకు లు మాట్లాడుతూ.. ప్రజా జీవితంలో ఉన్న ఒక ప్ర జాప్రతి నిధి ఒక మాజీ ముఖ్యమంత్రి పట్ల ఇలాంటి వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహి త్యమని మండిపడ్డారు. కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలను వెం టనే వెనక్కితీసుకుని, ప్రజలకు క్షమాపణ చెప్పా లని డిమాండ్ చేశారు.

శవయాత్రకు ముందే అరెస్టులు.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కువ్యతిరేకంగా శవయాత్ర నిర్వహించనున్నారనే సమాచారంతో పోలీసులు ముందస్తుచర్యలుచేపట్టారు. మాజీ ఎంపీటీసీ సూ ర శ్యామ్, మాజీ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సం దీప్‌రావు, కొయ్యడ అరుణ్, గుర్రం శ్రీనివాసులను శ్రీరాంపూర్ రోడ్డు వద్ద పోలీసులు అరెస్టు చేసి పో లీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం శాస్త్రినగర్ లో నిర్వహించిన దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు తిప్పారపు దయాకర్, మైలారం నారాయణ, క్యాదాసి చంద్రమౌళి, ఆను మల బాబురావు, సంపత్, గుర్రం శ్రీనివాస్,రాజా రామ్, గరిగంటి కుమార్‌బాబు, కోడం అజయ్, న రేష్, ఆరేపల్లి రాకేష్, అక్బర్, ఆరేపల్లి సర్వేష్, తి ప్పారపు లక్ష్మణ్, రాకేష్‌తోపాటు పలువురు కార్య కర్తలు పాల్గొన్నారు.

ఆటల్లో అదరగొట్టిన సెంట్ మేరీస్

లాంగ్‌జంప్‌లో ప్రథమం
డిస్కస్‌త్రోలో ద్వితీయం
కబడ్డీ, ఖో ఖో లోనూ ప్రతిభ
అభినందించిన కరస్పాండెంట్ కాసు సౌరెడ్డి



సుల్తానాబాద్, (సింగిడి): సుల్తానాబాదలో నిర్వహిస్తున్న 70వ ఎస్‌జీఎఫ్‌ఐ మండల స్థాయి క్రీడాపోటీల్లో సెయింట్ మేరీస్ పా ఠశా ల విద్యార్థులు సత్తా చాటి విజేతలుగా నిలి చారు. అండర్-14 బాలుర లాంగ్‌జంప్‌లో జి.మ ణిదీప్ ప్రథమ స్థానం సాధించగా, డిస్కస్‌త్రోలో ఎం.మణికరణ్ ద్వితీయస్థానంలో నిలిచాడు. అం డర్-14 బాలికల కబడ్డీ, అండర్-17 బాలికల కో-కోలోనూ జట్లు ద్వితీయ స్థానాలు సాధించాయి. విజేతలను పాఠశాల కరస్పాండెంట్-ప్రిన్సిపాల్ కాసు శౌరెడ్డి అభినందించి సత్కరించారు. వి ద్యార్థులను క్రీడల్లో తీర్చిదిద్దేందుకు వ్యాయామ ఉపాధ్యాయుడు రాకేష్ చేస్తున్న కృషిని పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, స్థానికులు అభినందించారు.

ఎమ్మెల్యే హామీలపై బీజేపీ ఛార్జ్‌షీట్

1000 రోజులు..హామీలు గాలికి!
బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి



మంచిర్యాల, (సింగిడి): ఎన్నికల సమ యంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మంచి ర్యాల ప్రజలను ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు మోసం చేశారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి ఆరోపించారు. ఎమ్మెల్యే 1000 రోజుల పాలనపై బుధ వారం బీజేపీ జిల్లా కార్యాలయంలో 'ఛార్జ్‌షీట్' విడుదల చేసి మాట్లాడారు. ఎన్నికల్లో విజయం సాధించిన 30 రోజుల్లో అండాలమ్మ కాలనీ డంపింగ్ యార్డును తరలి స్తామని, మూడు నెలల్లో ఎల్లంపల్లి ప్రాజెక్టు బాధితులకు పెండింగ్ పరిహారం అందిస్తామని, ఆరు నెలల్లో రాజీవ్‌నగర్ ఫ్లైఓవర్ పనులు ప్రారంభిస్తామని హామీలు ఇచ్చారని రఘునాథ్ పేర్కొన్నారు. వడ్ల కొనుగోళ్లలో కోతలు ఉండవని చెప్పినా.. ఇప్పటి వరకు హామీల్లో ఒక్కటీ పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. మంచిర్యాల-అంతర్గాం మధ్య రూ. 165 కోట్లతో ప్రారం భమైన వంతెన నిర్మాణాన్ని రద్దు చేయించి నిధులను దారి మళ్లించారని ఆయన ఆరోపించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. మంచిర్యాల నియోజకవర్గంలో 22ఏ జాబితాలో వేలాది నివాస భూములు, లక్షల ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నాయని రఘునాథ్ అన్నారు. ఒక్కగజం భూమి ఉన్నా రాజీనామా చేస్తానన్న ఎమ్మెల్యే ప్రకటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే 22ఏ సమస్యను పరిష్కరించాలని.. లేకపోతే ఇచ్చిన మాట ప్రకారం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వేంపల్లిలో పారిశ్రామిక పార్కు పేరుతో పేదల భూములు తీసుకున్నారన్న ఆరోపణలు చేస్తూ.. ఇప్పటి వరకు అక్కడ ఒక్క పరిశ్రమైనా వచ్చిందా అని ప్రశ్నించారు. నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చి పనులు చేపట్టడంలో విఫలమయ్యారని విమర్శించారు. 1000 రోజుల పాలనలో ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడే అభివృద్ధి పనుల కంటే గంజాయి, రౌడీయిజం, బెదిరింపులు, భూ వివాదాలే ఎక్కువగా కనిపిస్తున్నాయని ఆరోపించారు. గంజాయి విషయంలో ఎమ్మెల్యే ప్రస్తుతం ఆందోళన వ్యక్తం చేయడం మొసలి కన్నీరేనని విమర్శించారు. రూ. 470 కోట్ల అప్పులు, కాంట్రాక్టర్ల నుంచి కమీషన్లు, భూ కబ్జాలు, సెటిల్‌మెంట్లపై వచ్చిన ఆరోపణలకు ఎమ్మెల్యే సమాధా నం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు పెద్దపల్లి పురుషోత్తం, తుల ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

నీటి పొదుపు.. పంటకు లాభం

ఎల్‌నినో వేళ డ్రిప్, స్ప్రింక్లర్ తప్పనిసరి
రైతులకు భారీ సబ్సిడీ
సద్వినియోగం చేసుకోవాలని
ఉద్యాన శాఖ అధికారి సూచన





సుల్తానాబాద్, (సింగిడి): ఎల్‌నినో ప్రభావంతో నీటి వన రులపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉన్నందున రైతులు నీటిని పొదుపుగా వినియోగించాలని జిల్లా ఉద్యానశాఖ అధికారి గద్దం శ్యామ్ ప్రసాద్ సూచించారు. ఉద్యాన పంట లకు డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సాగునీటి విధానాలను విస్తృతంగా వినియోగించుకోవాలని కో రారు. సుల్తానాబాద్ మండలంలోని డ్రిప్ సాగు వ్య వస్థలను పరిశీలించిన అయన పరికరాల నాణ్యత, ఏర్పాటు తీరు, రైతులకు అందుతున్న సబ్సిడీ వివరాలను పరిశీలించారు. డ్రిప్ ద్వారా నీటిని నేరుగా మొక్కల వేర్లకు అందించి వృథాను తగ్గించవచ్చని తెలిపారు.

సబ్సిడీ ఇలా..

ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం, బీసీ చిన్న, సన్న కారు రైతులకు 80 శాతం, సాధారణ వర్గం పెద్ద రైతులకు 70 శాతం సబ్సిడీ అందిస్తున్నట్లు వెల్లడించారు. అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని స ద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కూర గాయలసాగు పొలాలను పరిశీలించిన అధికారి పంటల సాగు, నీటి యాజమాన్యం, పురుగు--తె గుళ్ల నివారణపై రైతులకు సూచనలు అందించా రు. కార్యక్రమం లో కేవీకే రామగిరి ఖిల్లా శాస్త్రవేత్త లు, ఉద్యానశాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

మత్తు రహిత కమిషనరేట్ దిశగా అడుగులు

సీపీ అంబర్ కిషోర్ ఝా



మంచిర్యాల, (సింగిడి) మందమర్రి సర్కి ల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేరాల నియంత్రణ, మహిళల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై పోలీసు శాఖ మరింత దృష్టి సారించనుంది. విస్తృత పట్టణ ప్రాంతంతో పాటు మారుమూల, గిరిజన ప్రాంతాలు, సింగరేణి గనులు ఉండటంతో మందమర్రి సర్కిల్ పోలీసు లకు ప్రత్యేక సవాళ్లు ఉన్నాయని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. బుధవారం మందమర్రి సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సీపీ.. కేసుల దర్యాప్తు, పెండింగ్ కేసుల పరిష్కారం, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్‌లో వివరాల నమోదు తదితర అంశాలను పరిశీలించారు. డీసీపీ భాస్కర్, ఏసీపీ కిరణ్‌కుమార్, సీఐ పి.రమేష్ సీపీకి స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన సీపీ.. పోలీసు అధికారులతో కలిసి స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. సర్కిల్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, దర్యాప్తులో ఉన్న కేసుల నీడీ ఫైళ్లు, పెండింగ్ ట్రయల్ కేసుల ఫైళ్లను సీపీ పరిశీలించారు. కేసుల దర్యాప్తు పురోగతి, నిందితుల అరెస్టులు, పెండింగ్‌కు కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రాపర్టీ నేరాలను సమర్థవంతంగా ఛేదిస్తున్న సీఐతో పాటు సిబ్బందిని అభినందించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు సీజ్ చేసిన వాహనాలను క్రమబద్ధంగా భద్రపరచాలని సూచించా రు. 5 ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసి రికా ర్డులను క్రమబద్ధీకరించాలని ఆదేశించారు. సీసీటీఎన్ ఎస్ రైటర్లతో మాట్లాడిన సీపీ.. ఆన్‌లైన్ వివరాల నమోదు, రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియను పరిశీలించారు. ఆధునిక దర్యాప్తు పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానంపై సిబ్బంది ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాదగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సీపీ సూచించారు. ప్రజల సమస్యలను ముందుగానే గుర్తించి పరిష్కరించే విధంగా పోలీసింగ్ ఉండాలని, తద్వారా పోలీసులపై ప్రజల్లో నమ్మకం, భరోసా పెరగాలని అన్నారు. మంద మర్రి మీదుగా రహదారి, రైల్వే మార్గాల్లో రాకపోకలు అధికంగా ఉన్నందున ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, షీ టీమ్స్, మహిళా పోలీసుల కార్యకలాపాలను మరింత విస్తృతం చేయాలని సూచించారు. సింగరేణి గనులు ఉన్న ప్రాంతాల్లో భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని సీపీ స్పష్టం చేశారు. సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ కార్మికులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవా ణా, విక్రయాలపై పోలీసు శాఖ కఠినంగా వ్యవహరిస్తుం దని సీపీ స్పష్టం చేశారు. మత్తు పదార్థాల నియంత్రణ కోసం రాష్ట్రవ్యాప్తంగా ఈగల్ టీమ్స్ పనిచేస్తున్నాయని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఇప్పటివరకు డ్రగ్స్, గంజాయి కేసులు రెండింతలు ఎక్కువగా నమోద య్యాయని వెల్లడించారు. మత్తు పదార్థాలకు బానిసైన వారిని సాధారణ జీవితంలోకి తీసుకురావడానికి డీ-అడిక్షన్ సెంటర్ ద్వారా 15 రోజులపాటు చికిత్స, అవసర మైన సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై కఠిన చర్యలు తప్పవు. ప్రజల సహకారంతో రామగుండం కమిషనరేట్‌ను మత్తు పదార్థాల రహిత ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నాం. అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగానికి పాల్పడే ఎవరినీ ఉపేక్షించేది లేదు. గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతాం" అని సీపీ స్పష్టం చేశారు.

కాళోజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

కలెక్టర్ కె. హరిత



కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, (సింగిడి):: తెలుగు భాషాభివృద్ధికి, సామాజిక చైతన్యానికి కృషి చేసిన ప్రజాకవి కాళోజీ నారా యణరావు ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ అడుగుజాడల్లో నడవాలని జిల్లా కలెక్టర్ కె. హరిత పిలుపునిచ్చారు. తెలుగు భాషా దినోత్సవం, కాళోజీ నారాయణరావు 112వ జయంతి సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి, కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు సమాజం పట్ల బాధ్యతతో పనిచేసి ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని పెంపొందించారని గుర్తుచేశారు. ఆయన చూపిన మార్గంలో పయనిస్తూ సమాజాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మట్, ఎం. డెవిడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ యాదవ్, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సోడల్ అధికారి భాస్కర్, మార్కెట్ చైర్మన్ మంగ, జడ్పీ సీఈవో, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి హైమద్, రవాణా శాఖ, బాలల సంరక్షణ శాఖ అధికారులు, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను టార్గెట్ చేస్తే ఊరుకోం..కోరుకంటి చందర్ ఫైర్..!!

మాజీసీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఫిర్యాదు
సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే శంకరయ్యలపై కేసు నమోదు చేయాలని కోరుకంటి చందర్ డిమాండ్
రాజకీయ విమర్శలకు హద్దులు ఉండాలి
వ్యక్తిగత దూషణలు, ప్రేరేపిత వ్యాఖ్యలు సరికాదని ఆగ్రహం



రామగుండం, (సింగిడి):: మాజీ ముఖ్యమంత్రి, తెలంగా ణ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) అధినేత కేసీఆర్‌పై కాంగ్రెస్ నేతలు చేసినట్లు పేర్కొంటున్న వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షు డు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్.. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బీఆర్ఎస్ నాయకులతో కలిసి రామగుండం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లిన కోరుకంటి చందర్, ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే కె. శంకరయ్యలపై ఫిర్యాదు చేశారు. కేసీఆర్‌పై చేసినట్లు పేర్కొ ంటున్న వ్యాఖ్యలు ప్రజల్లో ఉద్రిక్తతలకు దారితీసేలా ఉన్నాయని, వాటిని పోలీసులు పరిశీలించి బీఎన్ఎస్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకో వాలని కోరారు. రాజకీయ విమర్శలు చేయండి.. కానీ హద్దులు దాటొద్దు' పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు అనంతరం మీడియాతో మాట్లాడిన కోరుకంటి చందర్.. రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలు చేయడం ప్రజాస్వామ్యంలో సహజమే అయినప్పటికీ, వ్యక్తిగతంగా దూషించడం, మరణాన్ని కోరుకునే విధంగా వ్యాఖ్యలు చేయడం సమర్థనీయం కాదని అన్నారు. షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకరయ్య కేసీఆర్‌పై చేసినట్లు పేర్కొంటున్న వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ఒక మాజీ ముఖ్యమంత్రిపై ఈ తరహా వ్యాఖ్యలు చేయడం రాజకీయ సంస్కృతికి విరుద్ధమని పేర్కొన్నారు.

కేసీఆర్‌పై 'కక్ష సాధింపు' ఎందుకంటూ ప్రశ్న

తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ కీలక పాత్ర పోషించారని కోరుకంటి చందర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం అమలు చేసిన రైతు సంక్షేమం, ఉచిత విద్యుత్, రైతుబీమా, పింఛన్లు, దళితబంధు, వైద్య విద్య విస్తరణ, గురుకులాల ఏర్పాటు వంటి పథకాలను ప్రస్తావిస్తూ.. గత పాలనపై రాజకీయంగా విమర్శలు చేయవచ్చుగానీ, వ్యక్తిగత స్థాయిలో అవమానకర వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ప్రజలు పాలిం చేందుకు అవకాశం ఇచ్చిన ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టాలని, రాజకీ య ప్రత్యర్థులపై కక్ష సాధింపు ధోరణితో వ్యవహరించడం మానుకో వాలని సూచించారు. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి' కేసీఆర్ ను లక్ష్యంగా చేసుకుని రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన వారిపై పోలీసులు సమగ్రంగా విచారణ జరిపి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుకంటి చందర్ డిమాండ్ చేశారు. ఫిర్యాదుపై పోలీసులు నిష్పక్షపాతంగా స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మురళీధర్ రావు, మేకల సమ్మయ్య, తాళ్ల రాజన్న, మారుతి, అచ్చ వేణు, నూతి తిరుపతి, మేడి సదానందం, సాయి (చింటు), ఈదునూరి శ్రీకాంత్, కిరణ్ జీ, ప్రవీణ్, సకినాల ప్రతాప్, పోగుల వకుళ సురేష్, రామరాజు, కనకరాజు, బుర్రి వెంకన్న, సట్టు శ్రీనివాస్, రాములు, అవునూరి వెంకటేష్, మహేష్, కుమార్ నాయక్, మొగిలి, ప్రేమ్, జనగామ శంకర్, వొళ్లాల మల్లేష్, వీరా లాల్, దండ రవి, నరేష్, ప్రదీప్ గౌడ్, రణధీర్, గడ్డం పద్మ, సుజాత, రవిశంకర్, శ్రీనివాస్, కొమురయ్య, హరికృష్ణ, లక్కీలు పాల్గొన్నారు.

స్వామిపై భక్తిసొంత ఖర్చులతో శోభ

అంజన్న విగ్రహానికి రంగులు వేయించిన ఫిజియోథెరపీ డాక్టర్ సతీష్‌బాబు



సుల్తానాబాద్, (సింగిడి) భక్తి అంటే కేవలం మొక్కులు కాదు.. స్వామివారి కి సేవ చేయడ మే నిజమైన భక్తి అని ఫిజియో థె రపీ డాక్టర్ ఆర్.ఏ.సతీష్-బాబు చాటిచెప్పారు.సు ల్తానాబాద్ మండలం గట్టేపల్లి గ్రామ లోని శ్రీ అభ యాంజనేయ స్వామివారి విగ్ర హానికి తన సొంత ఖర్చులతో రంగులు వేయించి, స్వామివారిని సుం దరంగా అలంకరించి మరోసారి భక్తి భావాన్నిచా టుకున్నారు. సుమారు నాలుగేళ్ల క్రితంశ్రీ అభయాం జనేయ స్వామివారి విగ్రహాన్ని అంగరంగ వైభ వం గా ప్రతిష్ఠించిన సతీష్‌బాబు, అప్పటి నుంచి స్వా మివారి సేవలో తనవంతు బాధ్యతను కొనసాగి స్తున్నారు. ప్రతి ఏటా వార్షికోత్సవాన్ని ఘనంగా ని ర్వహిస్తూ, బ్రాహ్మణుల ఆధ్వర్యంలో వేదమంత్రో చ్ఛారణల మధ్య ప్రత్యేక పూజలు, అభి షేకాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నారు. ఆంజనేయ స్వామిపై ఉన్న అపారమైన భక్తి, విశ్వాసంతో ఈ ఏడాది కూడా విగ్రహానికి స్వయం గా ఖర్చు భరించి రంగులు వేయించారు. కొత్త రంగులతో స్వామివారి విగ్రహం మరింత తేజోవంతంగా దర్శనమివ్వడంతో శ్రావణమాసం భక్తి పా రవశ్యంతో నిండిపోయింది. స్వామివారి దర్శనా నికి వచ్చే భక్తులు సరికొత

ప్రభాతనవ సింగిడి SINGIDI తెలుగు దినపత్రిక ప్రతి రంగూ ఓ నిజం

సింగిడి

పాతబజార్ నంబర్ వన్ వినాయకుడి శోభాయాత్ర ప్రారంభం

జెండా ఊపి నిమజ్జన ఊరేగింపును ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్





కరీంనగర్, (సింగిడి): కరీంనగర్ పాతబజార్‌లోని నంబర్ వన్ వినాయకుడి నిమజ్జన శోభాయాత్రను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం జెండా ఊపి ప్రారంభించారు. ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, గంగుల కమలాకర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, పాతబజార్‌లో దాదాపు 80 ఏళ్లుగా గణేశ్ నవరాత్రి ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినంద నీయమన్నారు. గణనాథుడికి ఆగమన, నిమజ్జన పూజలను ఘనంగా నిర్వహిస్తూ భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పిస్తున్న నిర్వాహకులను అభినందించారు. కరీంనగర్ ప్రజల తరఫున గణనాథుడిని ప్రత్యేకంగా ప్రార్థిస్తున్నామని, రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పాడి, పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి కుటుంబం పిల్లాపాపలతో సంతోషంగా వర్ధిల్లాలని గణనాథుడిని ప్రార్థిస్తున్నట్లు మంత్రి తెలిపారు. తొమ్మిది రోజులు ఘనంగా పూజలు అందుకొని నిమజ్జనం కు బయలు దేరుతున్న గణనతులాను ఎలాంటి అవంచనీయా సంఘటనలు జరగకుండా భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ చిత్ర మిశ్రా, సీపీ గౌస్ ఆలం, మేయర్ కోలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, చల్ల హరిశంకర్, వంగల పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

13 ఏళ్ల నిరీక్షణకు తెర..

భూములు కోల్పోయిన పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ
జగ్గారెడ్డి కృషితో తొగర్‌పల్లిలో
93 మంది లబ్ధిదారులకు 125 గజాల చొప్పున పట్టాలు
తొగర్‌పల్లి సర్వే నం. 418లో పట్టాల
పంపిణీ చేసిన నిర్మలా జగ్గారెడ్డి





సంగారెడ్డి ప్రతినిధి, (సింగిడి): ఏళ్ల తరబడి సొంతింటి స్థలం కోసం ఎదురుచూస్తున్న భూములు కోల్పోయిన పేదల నిరీక్షణకు ఎట్టకేలకు తెరపడింది. తొగర్‌పల్లి, అలియాబాద్ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. తొగర్‌పల్లి సర్వే నంబర్ 418లో మొత్తం 93 మంది లబ్ధిదారులకు 125 గజాల చొప్పున ఇంటి స్థలాలను కేటాయిస్తూ పట్టాలు అందజేశారు. నిర్మలా జగ్గారెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. ఇందులో తొగర్‌పల్లి గ్రామానికి చెందిన 72 మంది, అలియాబాద్ గ్రామానికి చెందిన 21 మంది లబ్ధిదారులు ఉన్నారు.

2011లో కేటాయింపులు.. ఆ తర్వాత నిలిచిన ప్రక్రియ

తొగర్‌పల్లి, అలియాబాద్ ప్రాంతాల్లో భూములు కోల్పోయిన కుటుంబాలకు 2011లో ఇళ్ల స్థలాల కేటాయింపు ప్రక్రియ చేపట్టినప్పటికీ, అనంతరం ప్రభుత్వం మారడంతో ఆ ప్రక్రియ ముందుకు సాగలేదు. లబ్ధిదారులకు స్థలాల కేటాయింపు జరిగినా, వాటి పొజిషన్ అందకపోవడంతో సమస్య సంవత్సరాల తరబడి కొనసాగింది. తమకు కేటాయించిన స్థలాలను చూపించి, ఇళ్ల నిర్మాణానికి అవకాశం కల్పించా లని లబ్ధిదారులు పలుమార్లు అధికారులను, ప్రజాప్రతినిధులను కోరుతూ వచ్చారు.

అసెంబ్లీలో సమస్యను ప్రస్తావించిన జగ్గారెడ్డి

తొగర్‌పల్లి, అలియాబాద్ గ్రామాల లబ్ధిదారుల సమస్యను మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పలుమార్లు అసెంబ్లీ దృష్టికి తీసుకెళ్లారు. ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించి, భూములు కోల్పోయిన కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

మంత్రి పొంగులేటిని కలిసిన జగ్గారెడ్డి

ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి గత ఏడాది రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి సమస్యను వివరించారు. లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం మంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడి, లబ్ధిదారులకు స్థలాల పొజిషన్ చూపించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు.

జగ్గారెడ్డి విజ్ఞప్తితో ప్రభుత్వ ఉత్తర్వులు

తొగర్‌పల్లి లబ్ధిదారుల ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి జగ్గారెడ్డి చేసిన విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం నుంచి అవసరమైన ఉత్తర్వులు జారీ కావడంతో పట్టాల పంపిణీకి మార్గం సుగమమైంది. దీంతో 13 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం లభించింది. ఇళ్ల స్థలాల కేటాయింపుపై గతంలో ఉన్న నిషేధం నేపథ్యంలో, తొగర్‌పల్లి లబ్ధిదారులకు స్థలాల కేటాయింపునకు ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా ఉత్తర్వులు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది.

నిర్మలా జగ్గారెడ్డి చేతుల మీదుగా పట్టాల పంపిణీ

తొగర్‌పల్లి సర్వే నంబర్ 418లో 93 మంది లబ్ధిదారులకు 125 గజాల చొప్పున ఇంటి స్థలాల పట్టాలను నిర్మలా జగ్గారెడ్డి పంపిణీ చేశారు. 13 ఏళ్లుగా కొనసాగుతున్నసమస్యకు పరిష్కారం లభించడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. భూములు కోల్పోయిన పేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలు అందించడం సంతోషంగా ఉందన్నారు. లబ్ధిదారుల సమస్యను పరిష్కరించేందుకు జగ్గారెడ్డి చేసిన కృషితో ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు రావడం, ప్రస్తుతం పట్టాల పంపిణీ జరగడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సీడీసీ చైర్మన్ రామ్‌రెడ్డి, నాయకులు నర్సింహారెడ్డి, తొగర్‌పల్లి, అలియాబాద్ గ్రామాల సర్పంచులు, కొండాపూర్ తహసీల్దార్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్ పత్తి కుంట వద్ద కోలాహలంగా వినాయక నిమజ్జనం

వినూత్న వేషధారణలతో అలరించిన నిర్వాహకులు



రాజేంద్రనగర్, (సింగిడి):: రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని పత్తి కుంట చెరువు వద్ద వినాయక నిమజ్జన మహోత్సవం అత్యంత వైభవంగా, కోలాహలంగా నిర్వహించబడింది. గురువారం ఉత్సవాల్లో భాగంగా పలు గణేష్ మండపాల నిర్వాహకులు, యువకులు వేసిన వివిధ పౌరాణిక, సామాజిక వినూత్న వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్, గణేష్ ఉత్సవ కమిటీ ప్రతినిధులతో కలిసి నిమజ్జన కార్యక్రమాలను పరిశీలించారు. సంప్రదాయాన్ని, సృజనాత్మకతను ఉట్టిపడేలా వినూత్న వేషధారణలతో వచ్చి ఉత్సవ శోభను పెంచిన మండప నిర్వాహకులను, కళాకారులను ఏసీపీ తుల శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం అభినందనీయమన్నారు. భక్తులకు, మండప నిర్వాహకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పోలీసు శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీసులు సమన్వయంతో వ్యవహరించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, పోలీస్ సిబ్బంది, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

నడిగడ్డ మట్టిలో మాణిక్యం..

ఎంబీబీఎస్ సీటు సాధించిన చిట్టెం వెన్నెల

గద్వాల ప్రతినిధి,(సింగిడి): పట్టుదలతో చదివి ప్రతి భను చాటుకున్న తూము కుంట గ్రామానికి చెందిన చిట్టెం వెన్నెల ప్రతిష్ఠాత్మకమైన ఎంబీబీఎస్ సీటును సాధించింది. ఇటీవల నిర్వహించిన నీట్ వైద్య విద్య ప్రవేశ పరీక్షలో 4459 స్టేట్ ర్యాంక్ సాధించి, మొదటి విడత కౌన్సెలింగ్‌లో ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు పొందింది.జోగులాంబ గద్వాల జిల్లా, అయిజ మండలం తూము కుంట గ్రామానికి చెందిన బీసీ-ఎ వర్గానికి చెందిన చిట్టెం వెన్నెల.. నిరుపేద కుటుంబానికి చెందిన నెరవాటి లలిత, చిట్టెం కిష్టన్న దంపతుల కుమార్తె. కుటుంబ ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోయినా చదువుపై ఉన్న ఆసక్తి, పట్టుదలతో ముందుకు సాగింది. చిన్నతనం నుంచే విద్యపై ప్రత్యేక శ్రద్ధకనబరిచిన వెన్నెల.. కుటుంబ పరిస్థితులు, ఆర్థిక ఇబ్బం దులను చదువుకు అడ్డంకిగా మారని వ్వకుండా కష్టపడి చది వింది. ఆడపిల్లల చదువుపై వివిధ రకాల అభిప్రాయాలు ఉన్నప్పటికీ వాటిని అధిగమించి తన లక్ష్యాన్ని సాధించింది.నీట్‌లో మంచి ర్యాం క్ సాధించి ప్రభుత్వ వైద్య కళా శాలలో ఎంబీబీఎస్ సీటు పొంద డం పట్ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఎంబీ బీఎస్ విద్యను విజయవంతంగా పూర్తి చేసి, గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందిం చాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.



హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

వికారాబాద్ ప్రతినిధి, (సింగిడి): వికారాబాద్ జిల్లా పరిగి పోలీస్‌స్టేషన్ పరిధిలో 2016లో నమోదైన హత్య కేసులో నిందితుడు రావులగల్ల దేవదాసుకు జీవిత ఖైదుతో పాటు రూ. ఒక లక్ష జరిమానా విధిస్తూ వికారాబాద్ ఒకటవ అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి ప్రదీప్ నాయక్ బుధవారం తీర్పు వెలువరించారు. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్ తెలిపారు. పరిగి మండలం చిట్యాల్ గ్రామానికి చెందిన ఆశా వర్కర్ బ్యాగరి కమల (35) భర్త మృతిచెందడంతో కుమార్తెతో కలిసి నివసించేది. అదే గ్రామానికి చెందిన దేవదాసుతో ఆమెకు పరిచయం ఉన్నప్పటికీ, కొంత కాలంగా తన ఇంటికి రావద్దని హెచ్చరించింది. అయినప్పటికీ నిందితుడు మద్యం సేవించి తరచూ ఆమె ఇంటికి వచ్చి గొడవపడేవాడు. ఈ క్రమంలో 2016 సెప్టెంబర్ 12న రాత్రి కమల ఇంటికి వెళ్లిన దేవదాసు ఆమెపై కిరోసిన్ పోసి నిప్పంటించాడు. తీవ్రంగా గాయపడిన కమలను చికిత్స కోసం ఉస్మానియా ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ సెప్టెంబర్ 14న మృతిచెందింది. ఈ ఘటనపై పరిగి పోలీస్‌స్టేషన్‌లో క్రైమ్ నెం. 216/2016, సెక్షన్ 302 ఐపీసీ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాక్షుల వాంగ్మూలాలు, వైద్యపరమైన ఆధారాలు, ఇతర సాక్ష్యాలను న్యాయస్థానంలో సమర్పించగా, నేరం రుజువైనట్లు నిర్ధారించిన కోర్టు నిందితుడికి జీవిత విధించింది.



ఉపాధ్యాయులు లేకుండానే
గురుకులాల నిర్వహణ!

ప్రధాన సబ్జెక్టుల బోధనకు దిక్కెవరు?
మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ వంటి కీలక సబ్జెక్టుల్లో ఖాళీలే
నోటిఫికేషన్ జారీ చేసి, డెమోలు నిర్వహించినా భర్తీ కాని వైనం
ఆగస్టు 10లోగా నియామకాలు
పూర్తి చేయాలన్న ఆదేశాలు బేఖాతరు
నిజామాబాద్, కామారెడ్డిలో భర్తీ పూర్తి.. మెదక్‌లోనే ఇంకా పెండింగ్
వెంటనే నియామకాలు చేపట్టాలని నిరుద్యోగ అభ్యర్థుల డిమాండ్



మెదక్ / కొల్చారం, (సింగిడి): మెదక్ జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో ఉపాధ్యాయుల కొరత విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతోంది. గత రెండు, మూడు సంవత్సరాలుగా పలు సబ్జెక్టులకు పూర్తిస్థాయి ఉపాధ్యాయులు లేకుండానే విద్యాసంస్థలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కీలకమైన మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ వంటి సబ్జెక్టుల్లో సైతం బోధనా సిబ్బంది కొరత ఉండటంతో విద్యార్థులు నష్టపోతున్నారని తల్లిదండ్రులు, విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

25 నుంచి 30 సబ్జెక్టుల్లో ఖాళీలు

మెదక్ జిల్లా పరిధిలో చేగుంట, మెదక్, కౌడిపల్లి, నర్సాపూర్ ప్రాంతాల్లో తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకులాల ఆధ్వర్యంలో ఒక మహిళా డిగ్రీ కళాశాల, రెండు యూఆర్‌జేసీ బాలికల పాఠశాలలు, ఒక యూఆర్‌జేసీ బాలికల స్పోర్ట్స్ పాఠశాల, ఒక సీఓఈ బాలుర కళాశాల, రెండు యూఆర్‌జేసీ బాలుర పాఠశాలలు కొనసాగుతున్నాయి. ఈ విద్యాసంస్థల్లో తెలుగు, ఇంగ్లీష్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్, బయోసైన్స్, బోటనీ, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, పీడీ తదితర సుమారు 25 నుంచి 30 సబ్జెక్టులకు ఉపాధ్యాయుల కొరత ఉన్నట్లు సమాచారం. దీంతో విద్యార్థులకు నాణ్యమైన బోధన అందడం లేదని, గురుకులాల విద్యా ప్రమాణాలు క్రమంగా పడిపోతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఆదేశాలు ఉన్నా.. నియామకాలు ఎక్కడ?

గురుకులాల్లో సిబ్బంది కొరతను గుర్తించిన గిరిజన గురుకులాల సంస్థ కార్యదర్శి సీతాలక్ష్మి గత జూలైలో అవసరమున్న చోట పార్ట్‌టైం సిబ్బందిని నియమించాలని సంబంధిత రీజినల్ కోఆర్డినేటింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. ఆగస్టు 10లోగా నియామక ప్రక్రియను పూర్తి చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసినట్లు సమాచారం. ఈ మేరకు మెదక్ ఆర్‌సీఓ గంగారాం నాయక్ జూలై 20న ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని గిరిజన గురుకుల విద్యాసంస్థల్లో సుమారు 25 పార్ట్‌టైం పోస్టుల భర్తీకి జూలై 21 నుంచి 25 వరకు దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం జూలై 28న చేగుంట బాలికల స్పోర్ట్స్ పాఠశాలలో అభ్యర్థుల నుంచి డెమోలు నిర్వహించారు.

నెల రోజులు గడిచినా.. ముందుకు సాగని ప్రక్రియ

దరఖాస్తుల స్వీకరణ, డెమోల నిర్వహణ పూర్తయి నెల రోజులు దాటుతున్నప్పటికీ, ఇప్పటివరకు నియామక ప్రక్రియ పూర్తికాలేదని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నియామకాలపై ఆర్‌సీఓ కార్యాలయాన్ని సంప్రదిస్తే కలెక్టర్ అనుమతి, సంతకం రావాల్సి ఉందని సిబ్బంది చెబుతున్నట్లు పలువురు అభ్యర్థులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో పార్ట్‌టైం ఉపాధ్యాయుల నియామక ప్రక్రియ పూర్తయినట్లు సమాచారం. అయితే మెదక్ జిల్లాలోనే ప్రక్రియ ఇంకా పెండింగ్‌లో ఉండటంపై అభ్యర్థులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.

పారదర్శకతపై అనుమానాలు

పార్ట్‌టైం ఉపాధ్యాయుల నియామక ప్రక్రియలో జాప్యం జరుగుతుండటంతో అభ్యర్థుల్లో ఆందోళన పెరుగుతోంది. నియామకాల్లో అక్రమాలకు అవకాశం ఉందన్న ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి అధికారికంగా నిర్ధారణ కాలేదు. నియామక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి, అర్హత కలిగిన అభ్యర్థులకు న్యాయం చేయాలని నిరుద్యోగ అభ్యర్థులు కోరుతున్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టిసారించి, పెండింగ్‌లో ఉన్న నియామకాలను వెంటనే పూర్తి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమా?

గురుకుల విద్యాసంస్థల్లో ఉపాధ్యాయుల కొరతను పరిష్కరించాల్సిన సమయంలో నియామకాల ప్రక్రియే నిలిచిపోవడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల ఆదేశాలు ఉన్నప్పటికీ భర్తీలు పూర్తికాకపోవడం, కీలక సబ్జెక్టులకు బోధన అందకపోవడం విద్యార్థుల విద్యా ప్రగతిపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇకనైనా అధికారులు స్పందించి, నియామకాలను వేగవంతం చేసి గురుకులాల్లో బోధనా వ్యవస్థను గాడిలో పెట్టాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, నిరుద్యోగ అభ్యర్థులు కోరుతున్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి : కలెక్టర్ కె.హరిత

కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి,(సింగిడి): సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత వైద్య సిబ్బందిని ఆదేశించారు. బుధవారం తిర్యాణి మండలం గిన్నెదరిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు పట్టిక, ఆపరేషన్ థియేటర్, మందుల నిల్వ గదిని పరిశీ లించారు. ఆసుపత్రికి నిత్యం వస్తున్న రోగులకు అందు తున్న వైద్య సేవలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. జ్వరాలు, ఇతర అంటువ్యాధులతో వచ్చే వారికి సత్వర వైద్యం అందించాలని సూచించారు. పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాలను ఆరోగ్య కార్యకర్తలు ప్రతిరోజూ సందర్శించి ప్రజలకు వైద్య సేవలు అందించాలన్నారు. నెలలు నిండిన గర్భిణులను సుఖ ప్రసవం కోసం ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. వైద్యం కోసం వచ్చే ప్రజల పట్ల వైద్యులు, సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలని సూచించారు.



ఏకరూప దుస్తుల నాణ్యతపై ఆరా

విజయనగర్‌లోని జంగుబాయి మండల సమాఖ్య కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు తయారు చేస్తున్న ఏకరూప దుస్తులను పరిశీలించారు. దుస్తుల కుట్టు, నాణ్యతలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సూచించారు. విద్యార్థులకు మరో జత ఏకరూప దుస్తులను త్వరగా సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఏపీఎం శ్రీనివాస్, మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పిఆర్‌సి ప్రకటన చేయకపోతే పిఆర్‌టియు ఉద్యమ బాట

పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్

నారాయణపేట ప్రతినిధి, (సింగిడి): నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో బుధవారం నాడు జరిగిన పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా సర్వసభ్య కౌన్సిల్ సమావేశానికి జిల్లా అధ్యక్షులు వై జనార్దన్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షంగౌడ్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం జేఏసీతో జరిగిన చర్చల్లో ఉద్యోగ ఉపాధ్యాయులు అసంతృప్తి చెందే విధంగా వ్యవహరించడం దురదృష్టకరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి ప్రకటన చేయకపోతే జేఏసీ ఆధ్వర్యంలో చర్చలు తీసుకోవాలని సూచిస్తాం, లేని పక్షంలో పిఆర్టియు సంఘపక్షాన ఉద్యమ బాట పడతామని అన్నారు. ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఇచ్చిన మేనిఫెస్టోను అమలు చేయాలని అలా చేస్తే రాబోయే ఎన్నికల్లో కూడా మళ్లీ ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఉందని లేని పక్షంలో ఉపాధ్యాయులు ఇన్విజిలెటర్ల అవతారం ఎత్తుతారని హెచ్చరించారు. మా డబ్బులు తీసుకొని హెల్త్ కార్డులు సక్రమంగా అమలు చేయకపోవడం అత్యంత దుర్మార్గమని, అమలు చేయలేకపోతే ప్రభుత్వము ఉద్యోగులకు ఆరోగ్య పథకం కింద 1.5 శాతం అదనంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రిబ్యూటర్ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని, 317 జీవో ద్వారా ఇబ్బందులు పడుతున్న వారిని రక్షించడానికి త్వరలో ముఖ్యమంత్రిపై ఒత్తిడిని తీసుకుని వస్తామని అన్నారు. జిల్లాలో పిఆర్టియు సంఘ అభివృద్ధికి రాష్ట్ర సంఘం ఎల్లప్పుడూ సహకారం అందజేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎవరి మాట వింటుందో అర్థం చేసుకోవాలని మొన్న జరిగిన ఉత్తమ ఉపాధ్యాయుల కార్యక్రమం లో ముఖ్యమంత్రి సెప్టెంబర్ ఒకటి న జరిగిన ధర్నాపై మాట్లాడితే అది పీఆర్టీయు విజయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పి వెంకట్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు సరసింహారెడ్డి, గౌరవ అధ్యక్షులు తిరుపతి, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రఘువీర్ సత్యనారాయణ రెడ్డి, గోవర్ధన్, సూర్య ప్రకాష్, శ్రీకాంత్, గోపాల్ రెడ్డి, వెంకటేష్, దండు శేఖర్, నవీన్, వెంకటేష్, ప్రకాష్ గౌడ్, శ్రీనివాసరావు, వాణిశ్రీ, మండల విద్యాధికారులు ఆర్ ఆంజనేయులు, జనార్దన్ రెడ్డి, జిహెచ్ఎంలు సునీత, నాగరత్న, మహిళా నాయకురాలు పరలక్ష్మి, సభా సుల్తానా, రాష్ట్ర జిల్లా మండల కౌన్సిల్ సభ్యులు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



తీన్మార్ మల్లన్న బీసీ రాజ్యాధికార యాత్ర

వికారాబాద్‌లో ఘన స్వాగతం
2028లో బీసీ సీఎం యే లక్ష్యం





వికారాబాద్ ప్రతినిధి, (సింగిడి): తెలంగా ణలో మెజారిటీ జనాభా ఉన్న బీసీలకు జనాభా నిష్పత్తిప్రకారం రాజకీయ అధికారం, భూమి, నాణ్యమైన విద్య, ఉచిత వైద్యం అందాలనే లక్ష్యంతో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న చేపట్టిన 'బీసీ రాజ్యాధికార యాత్ర' 7వ రోజుకు చేరింది. పరిగి నుంచి ప్రారంభమైన ఈ పాదయాత్ర నస్కల్, గోవిందపూర్ మీదుగా వికారాబాద్ చేరుకునే సరికి 122 కిలోమీటర్ల మైలురాయిని అధిగమించింది. కార్నర్ మీటింగ్‌లో తీన్మార్ మల్లన్న తీవ్ర విమర్శించారు. రాజకీ య వాటా భూ పంపిణీ గత 80 ఏళ్లుగా తెలంగాణలో భూమి, సంపద, రాజకీయ అధికారం రెడ్డి, వెలమ వర్గాల వద్దే కేంద్రీకృతమై ఉందని మల్లన్న ఆరోపించారు. రాష్ట్రంలోని భూమి లేని పేదలకు రేపటి బీసీ రాజ్యంలో భూములు పంచుతామని హామీ ఇచ్చారు. 1954-55 కాస్ర పహానీ కాలం నుంచి నిజాం పేదలకు ఇచ్చిన భూములను బీసీలకు దక్కకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కుల గణనలో లోపాలను నిరసిస్తూ పత్రాలను తగబెట్టినం దుకు రేవంత్ రెడ్డి తనను కాంగ్రెస్ నుండి సస్పెండ్ చేశారని తెలిపారు. బీసీల పేరుతో తెచ్చిన రూ. 9,000 కోట్ల రైతు రుణమాఫీ అప్పుల్లో ఎంపీ రంజిత్ రెడ్డికి రూ. 5,000 కోట్లు మాఫీ చేశారని సంచలన ఆరోపణ చేశారు. కొండ సురేఖపై చర్యలు తీసుకున్న ప్రభుత్వం, స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను దూషించిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. 42% రిజర్వేషన్లు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కకుండా కోర్టు కేసులతో అడ్డుకున్నారని, బీసీలు కేవలం ఓటర్లుగా కాకుండా నిర్ణయాధికార స్థానాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. 2028లో బీసీని ముఖ్యమంత్రిని చేయడమే తమ పార్టీ లక్ష్యమని స్పష్టం చేస్తూ, వచ్చే ఎన్నికల్లో 'కత్తెర' గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బడి పిల్లలతో మమేకం మౌలిక వసతుల పరిశీలన చేశారు. యాత్ర మాం ద్యమధ్యంలో నస్కల్‌లోని ప్రాథమిక పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలను మల్లన్న సందర్శించారు. విద్యార్థులతో కలిసి బెంచ్‌పై కూర్చుని మాట్లాడారు. వారికి అందుతున్న భోజనం నాణ్యత, ప్రభుత్వం ఇచ్చిన యూనిఫామ్ క్లాత్ సౌకర్యవంతంగా ఉందో లేదో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడి పాఠశాలలోని సమస్యలను నోట్ చేసుకున్నారు. నస్కల్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ పాదయాత్రలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ బంధారపు నర్సయ్య గౌడ్, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ గౌస్, పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు, ప్రజలు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గద్వాల కలెక్టర్‌కు కేంద్ర జలశక్తి
మంత్రిత్వ శాఖ ప్రత్యేక ఆహ్వానం

ఉత్తమ నీటి నిర్వహణ విధానాలపై 24న ప్రజెంటేషన్ ఇవ్వనున్న కలెక్టర్

గద్వాల బ్యూరో (సింగిడి): జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్‌ను ఈనెల 24న ఢి

singidinews@gmail.com



వాళ్ల కోసం నేనెందుకు పెళ్లి చేసుకోవాలి: అంజలి

నటి అంజలి కి తన వ్యక్తిగత జీవితం, ముఖ్యంగా పెళ్లికి సంబంధించిన ప్రశ్నలు తరచూ ఎదురవుతుంటాయి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆమె ఈ విషయంపై సరదాగా స్పందించారు. పెళ్లి చేసుకోవాలని తనపై ఎలాంటి ఒత్తిడి లేదని, ఇప్పట్లో తాను ఆ దిశగా ఆలోచించడం లేదని స్పష్టం చేశారు.

పెళ్లెప్పుడు? అని ఎవరైనా అడిగితే ఎలా అనిపిస్తుందన్న ప్రశ్నకు అంజలి తనదైన శైలిలో బదులిచ్చారు. "అది నా పెళ్లి. నాకిష్టమైనప్పుడు చేసుకుంటా. ఇందులో తొందరపడాల్సిన అవసరం ఏముందో నాకర్థం కావడం లేదు" అని అన్నారు. పెళ్లి అనే అంశాన్ని ఆమె భిన్నమైన కోణంలో వివరించారు. పెళ్లి కూతురి కంటే స్నేహితులకే ఈ వేడుకలంటే చాలా ఇష్టమని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "పెళ్లయ్యాక అందరూ వెళ్లిపోతారు. నేను మాత్రమే మిగులుతాను. చక్కగా ముస్తాబవ్వడం, ఫొటోషూట్లు చేయడం, సందడి చేయడం.. నా స్నేహితులకు చాలా ఇష్టం. వాళ్లు సరదాగా ఎంజాయ్ చేయడానికి నేనెందుకు పెళ్లి చేసుకోవాలి?" అని నవ్వుతూ ప్రశ్నించారు.

సోషల్ మీడియా వివాదాలకు దూరంగా ఉండండి.. ఫ్యాన్స్‌కి సూర్య సూచన
తన స్నేహితులకు సరదాగా ఓ ఆఫర్ కూడా ఇచ్చానని అంజలి చెప్పారు. "మీరే పెళ్లి చేసుకోండి, నేను వచ్చి చక్కగా రెడీ అయి ఫొటోషూట్లలో పాల్గొంటానని నా ఫ్రెండ్స్‌కు చెబుతుంటా. వాళ్ల ఫొటోషూట్ల కోసం నేను ఇంకెవరినో పెళ్లి చేసుకోవడం ఏంటి? సారీ.. ఆ విషయంలో నేను వాళ్ల మాట వినలేను" అని చమత్కరించారు. ఇక, అంజలి కెరీర్ విషయానికొస్తే.. ఇటీవల విశాల్ 'మకుటం సినిమాలో ఆమె కనిపించారు. ప్రస్తుతం రామ్ దర్శకత్వంలో 'ఏళు కడల్ ఏళు మలై' చిత్రంలో నటించారు. సూరి, నివిన్ పౌలీ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ మూవీ తెలుగులో 'సంచారి' పేరుతో అక్టోబర్ 1న విడుదలకు సిద్ధమవుతోంది.

సిన్మా సింగిడి
Cinma Singidi
సోమవారం
28-9-2026

మరోసారి అలరించనున్న

'కొత్తబంగారులోకం' జోడీ

'కొత్త బంగారు లోకం'తో యువతను విశేషంగా ఆకట్టుకున్న జోడీ వరుణ్ సందేశ్, శ్వేతా బసు ప్రసాద్. ఆ తర్వాత ఎవరికి వారు తమ కెరీర్‌లో సినిమాలు చేసుకుంటూ వెళ్లారు. వరుణ్ సందేశ్ అప్పుడప్పుడు సినిమాల్లో కనిపించినా, శ్వేత బసు మాత్రం కెరీర్‌లో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంది. ఇప్పుడు వీరిద్దరూ కలిసి ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమయ్యారు. 'నా వైఫ్ మిస్సింగ్' (అనే వెబ్‌సిరీస్ ద్వారా ఓటీటీ ప్రేక్షకులను అలరించనున్నారు. తెలుగు ఓటీటీ వేదిక ఆహాలో ఇది త్వరలోనే స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా ఆదివారం గ్లింప్స్ విడుదలచేశారు. బ్యాంకులో పనిచేసే బాలు (వరుణ్ సందేశ్) అనే వ్యక్తి.. తన భార్య కనిపించట్లేదని పోలీస్ స్టేషన్‌కి వెళ్లి కంప్లైంట్ ఇస్తాడు. ఇంతకీ ఆమె ఏమైంది? బాలునే హత్య చేశాడా? లేదంటే ఆమె ఎవరితోనైనా వెళ్లిపోయిందా? అన్న కథాంశంతో ఈ సిరీస్‌ను తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. ఈ సిరీస్ త్వరలోనే స్ట్రీమింగ్ కానుంది.

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala mohan, PRGI.REGN.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737